# భారత్ శక్తి®

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి - 20 సంచిక - 188 హైదరాబాద్ గురువారం 15-01-2026 పేజీలు : 12 వెల : 1.00




11లో

డెన్మార్క్‌లోనే ఉంటామన్న గ్రీన్‌లాండ్ ప్రధాని..

## హెచ్చరించిన ట్రంప్



11లో

కూకట్‌పల్లి నల్లచెరువులో గాలిపటం ఎగరేసిన

## హైడ్రా కమిషనర్ రంగనాథ్

- కూకట్‌పల్లి నల్లచెరువులో ఘనంగా కైట్ ఫెస్టివల్
- పతంగి ఎగరేసే వేడుకలు ప్రారంభించిన హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్
- కబ్జాల నుంచి చెరువును విడిపించి 30 ఎకరాలకు విస్తరించామని వెల్లడి
- నగరంలో మరో 14 చెరువులను అభివృద్ధి చేస్తామని ప్రకటన
- హైడ్రా, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన స్థానిక ప్రజలు


హైదరాబాద్‌లోని

## కార్ల షోరూంలో భారీ అగ్ని ప్రమాదం

- అల్వాల్‌లోని ట్రూ వ్యాల్యూ కార్ల షోరూంలో చెలరేగిన మంటలు
- అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించిన సిబ్బంది, స్థానికులు
- మంటలను అదుపులోకి తెచ్చేందుకు రెండు ఫైరింజన్లతో ప్రయత్నం



11లో



11లో

ములుగు జిల్లాను తొలగిస్తున్నారని ప్రచారం..

## నిస్పందించిన మంత్రి సీతక్క

- ములుగు జిల్లాను తొలగిస్తారనే ప్రచారాన్ని విశ్వసించవద్దన్న మంత్రి
- పలు యూట్యూబ్ ఛానళ్ల ద్వారా జిల్లాపై తప్పుడు ప్రచారాలు జరుగుతున్నాయని విమర్శ
- జిల్లా ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టీకరణ

మహిళా ఐఏఎస్‌పై

## మీడియాలో కథనం..


- తీవ్రంగా స్పందించిన సజ్జనార్
- హిళల ప్రతిష్ఠను దెబ్బతీయడాన్ని ఖండించాలన్న సజ్జనార్
- ఉద్దేశపూర్వకంగా దాడులు ఆందోళనకరమని వ్యాఖ్య
- వ్యక్తిత్వంపై దాడి అంటే పురోగతిపై దాడి చేసినట్లేనని వ్యాఖ్య



11లో


కేంద్రమంత్రి నివాసంలో

## అగ్నిప్రమాదం...



11లో

- ఢిల్లీలో మంత్రి రవిశంకర్ ప్రసాద్ అధికార నివాసంలో ఘటన
- ఉదయం 8 గంటల సమయంలో ప్రమాదం
- వెంటనే స్పందించి మంటలు ఆర్పిన అగ్నిమాపక శాఖ సిబ్బంది



శబరిమలలో కనులపండువగా

## మకరజ్యోతి దర్శనం...

- అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన శబరిగిరి కొండలు
- పొన్నాంబలమేడుపై మూడుసార్లు కనిపించిన దివ్యజ్యోతి
- తిరువాభరణాల అలంకరణ తర్వాత జరిగిన ప్రత్యేక పూజలు
- లక్షలాదిగా తరలివచ్చిన భక్తులతో నిండిపోయిన సన్నిధానం

11లో

భోగి వేళ... నారావారిపల్లెలో

## మంత్రి లోకేశ్ 81వ రోజు ప్రజాదర్బార్

- పెద్దఎత్తున తరలివచ్చి వినతులు సమర్పించిన ప్రజలు
- భూ వివాదాలు, ఉద్యోగ సమస్యలు, టీటీడీ విధానాలపై పలు విజ్ఞప్తులు
- అందిన వినతులను పరిశీలించి, పరిష్కారానికి కృషి చేస్తానని హామీ
- ప్రతి ఒక్కరినీ పలకరించి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన లోకేశ్



11లో

# రూపాయి బలహీనత వెనుక వ్యూహం

బుధవారానికిభారత రూపాయి విలువ రోజురోజుకూ పడిపోతోంది. ఆల్‌టైమ్ కనిష్టానికి చేరింది. ప్రస్తుతం ఒక డాలర్‌తో పోలిస్తే రూ.90 మార్కును దాటింది. దీంతో దేశంలో ద్రవ్యోల్బణం భయాలు పెరిగాయి. సామాన్యుడిపై ఆర్థిక ఒత్తిడి పెరుగుతుంది. కానీ ఈ పతనం వెనుక ఆర్బీఐ ఒక గొప్ప వ్యూహాత్మక ప్రణాళిక దాగి ఉంది. అమెరికా భారీ టారిఫ్‌లను ఎదుర్కోవడానికి దేశీయ ఆర్థిక వృద్ధిని కాపాడటానికి మానిటరీ పాలసీని రూపాయిని ఆయుధంగా మార్చారు.రూపాయి 90కి చేరడం కేవలం పతనం కాదు, ఆర్థిక పోరాటంలో భాగమే. అమెరికా ట్రంప్ పరిపాలన భారత దిగుమతులపై 25?60% టారిఫ్‌లు విధించడంతో దేశీయ పరిశ్రమలు ఒత్తిడిలో పడ్డాయి. దీంతో ఆర్బీఐ రేట్ కట్‌లు, ద్రవ్యోల్బణాన్ని అదుపులో ఉంచి రూపాయి విలువను కొంత బలహీనపరచడం ద్వారా ఎగుమతులకు పోటీశక్తి పెంచింది. దీంతో టెక్స్‌టైల్స్, ఫార్మా, ఐటీ రంగాలు ప్రయోజనం పొందాయి.అమెరికా భారత ఉత్పత్తులపై టారిఫ్‌లు పెంచడంతో దిగుమతుల ఖర్చు రూ.50 వేల కోట్లు పెరిగింది. రూపాయి 85 నుంచి 90కి చేరడంతో భారత ఎగుమతులు 8?10% పోటీశక్తి పొందాయి. ఎంఎస్‌ఎంఈలు, చిన్న పరిశ్రమలు అమెరికా మార్కెట్‌లో ధరల పోటీలో ముందుకు వచ్చాయి. ఆర్బీఐ ఫారిన్ ఎక్స్?ఛంజ్ రిజర్వులను 650 బిలియన్ డాలర్లకు చేర్చి మార్కెట్ స్థిరత్వం కాపాడిందిఆర్బీఐ రెపో రేట్‌ను 6.25%కి తగ్గించి రుణాల ఖర్చును తగ్గించింది. ద్రవ్యోల్బణం 4.5%లో ఉంచి ఆర్థిక వృద్ధిని 7%కి చేర్చారు. రూపాయి బలహీనత వల్ల ఇంపోర్టెడ్ ఇన్‌ఫ్లేషన్ పెరిగినా, దేశీయ ఉత్పత్తులపై ఆధారపడటం పెరిగింది. పీఎల్‌ఐ స్కీమ్‌లు, మేక్ ఇన్ ఇండియా కార్యక్రమాలు ఈ వ్యూహానికి మద్దతుగా నిలిచాయి.

రూపాయి వ్యూహం వల్ల భారత్ యూరోప్, ఆఫ్రికా మార్కెట్‌ల వైపు మళ్లింది. అమెరికా టారిఫ్‌ల ప్రభావం 40%కి తగ్గింది. పీఎల్‌ఐ స్కీమ్‌ల కింద మొబైల్స్, ఎలక్ట్రానిక్స్ ఎగుమతులు 25% పెరిగాయి. 2026 చివరిలో రూపాయి 88?89 పరిధిలో స్థిరపడి జీడీపీ 7.5% వృద్ధి సాధిస్తుందని అంచనా.భారత్ పెట్రోల్, ఫోన్లు, యంత్రాలు వంటి చాలా వస్తువులను విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటుంది. ఇవి ఎగుమతుల కంటే చాలా ఎక్కువగా ఉన్నాయి. డాలర్ ప్రపంచంలోనే పెద్ద కరెన్సీ. కాబట్టి అన్ని దిగుమతులకు డాలర్‌లోనే డీల్ ఉంటుంది. రూపాయి తగ్గితే, దిగుమతి ధర పెరుగుతుంది. దీన్ని 'ఇంపోర్టెడ్ ఇన్‌ఫ్లేషన్' అంటారు. దీని వల్ల ధరలు పెరిగి ఆర్థిక వ్యవస్థపై చెడు ప్రభావం పడుతుందిరూపాయి బలహీన పడితే ఎగుమతులు చేసే కంపెనీలకు ప్రయోజనం ఉంటుంది. ఒకవేళ బలపడితే దిగుమతులు చేసేవారికి ప్రయోజనం ఉంటుంది. ప్రస్తుతం రూపాయి భారీగా పడిపోతోంది కాబట్టి డాలర్ రెవెన్యూ పొందే కంపెనీలకు ప్రయోజనం ఉంటుంది. ముఖ్యంగా 5 పెద్ద కంపెనీలకు లాభం ఉంటుంది. వీటి వివరాలు ఇప్పుడు చూద్దాం.

ఐటీ కంపెనీలు రూపాయి తగ్గడం వల్ల మంచి లాభం పొందతాయి. ఎందుకంటే వాళ్ల ఆదాయం ఎక్కువగా డాలర్‌లోనే వస్తుంది. ఇన్ఫోసిస్‌కి అమెరికా నుంచి 22 బిలియన్ డాలర్ల ఆదాయం వస్తుంది. కంపెనీ మొత్తం ఆదాయంలో ఇదే 60 శాతం ఉంటుంది. అయితే క్లయింట్లకు కొంచెం డిస్కౌంట్ ఇవ్వాల్సి వస్తుంది. అయినా, మిగిలిన లాభం ఆపరేటింగ్ మార్జిన్‌లో కనిపిస్తుంది.2025 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ ఆదాయంలో 31 శాతం, సుమారు 2 బిలియన్ డాలర్లు జూ నుంచే వచ్చింది. అక్కడి మార్కెట్ ధరలు రెవెన్యూకి చాలా కీలకం. జెనరిక్ మెడిసిన్ లో ధరల ఒత్తిడి ఉంది. కానీ స్పెషాలిటీ డ్రగ్స్ (ప్రత్యేక మందులు) సెగ్మెంట్‌ను కంపెనీ పెంచుకుంటోంది. జూలో స్పెషాలిటీ మందులకు పెద్ద మార్కెట్. కాబట్టి రూపాయి తగ్గడం ఈ కంపెనీకి మంచిది.2025 ఆర్థిక సంవత్సరంలో జాగ్వార్ ల్యాండ్ రోవర్ ఆదాయంలో 23 శాతం అమెరికా నుంచే వచ్చింది. అమెరికా అదనపు టారిఫ్‌లు కంపెనీకి ఇబ్బంది కలిగించాయి. త్రైమాసిక ఫలితాల్లోనూ ఈ ప్రభావం కన్పించింది. అయితే భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం ఓకే అయితే టారిఫ్‌లు తగ్గి, ఏఒఖీకి మంచి రెవెన్యూ వస్తుంది. రూపాయి తగ్గడం వల్ల ఎగుమతుల ఖర్చు తగ్గుతుంది. అలాగే కంపెనీ మార్కెట్ పెరుగుతుంది.రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎగుమతులు కూడా చేస్తుంది. పెట్రోకెమికల్స్, రిఫైనింగ్ వ్యాపారంలో అమెరికా, యూరప్‌కు వస్తువులు అమ్ముతుంది. రూపాయి తగ్గడం వల్ల డాలర్ ఆదాయం ఎక్కువ అవుతుంది. అయితే ఈ కంపెనీ దిగుమతులు కూడా ఎక్కువే ఉన్నాయి. ముఖ్యంగా క్రూడ్ ఆయిల్ ను ఎక్కువగా దిగుమతి చేసుకుంటుంది. పూర్తిగా లాభం కాకపోయినా, ఎగుమతుల ద్వారా కొంత ప్రయోజనం పొందుతుంది.స్టీల్, మెటల్స్ ఎగుమతులకు రూపాయి తగ్గడం వల్ల ప్రయోజనం ఉంటుంది. విదేశాలకు స్టీల్ అమ్మేటప్పుడు డాలర్‌లో ఎక్కువ రూపాయిలు వస్తాయి. టాటా స్టీల్ అమెరికా, యూరప్ మార్కెట్లలో బలంగా ఉంది. గ్లోబల్ స్టీల్ డిమాండ్ బాగుంటే కంపెనీ ఎక్కువ ప్రయోజనం పొందుతుంది.మొత్తంగా ఆర్బీ రూపాయిని ఆయుధంగా మార్చి అమెరికా టారిఫ్ యుద్ధంలో భారత్ విజయం సాధించింది. సామాన్యుడికి తాత్కాలిక ఒత్తిడి ఉన్నా, దీర్ఘకాలంలో ఆర్థిక స్థిరత్వం, ఉపాధి అవకాశాలు పెరుగుతాయి.

# బొప్పాయి సాగులో సస్యరక్షణ చర్యలు... ఉద్యానవన అధికారి దసగిరి



రుద్ర వరం జనవరి 14 (భారత శక్తి):

బొప్పాయి సాగులో రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని నియోజకవర్గ ఉద్యానవన అధికారి దస్తగిరి తెలిపారు. ఆయన మాట్లాడుతూప్రస్తుతం బొప్పాయి5,6 నెలల వయసులో ఉంది. పూత మరియు పిందె దశలో ఉందన్నారు.భారీ వర్షలవలన అధిక తేమ, తడి నేల మరియు అనేక శిలీంధ్రాలు వేగంగా పెరగడం వల్ల వేరు కుళ్ళు వ్యాప్తి చెందే అవకాశం ఎక్కువగా ఉంటుంది. వర్షాకాలంలో వేరు కుళ్ళు తెగ్గులుకు ప్రధాన కారణాలు వీటి నివారణకుఫైటోఫ్తోరా, పైథియం మరియు ఫ్యూసేరియం వంటి నేల ద్వారా సంక్రమించే శిలీంధ్రాల వల్ల కలుగుతుంది.నేల నీటితో నిండి ఉంటుంది మరియు సరైన డ్రైనేజీ లేకపోవడం వల్ల వేర్లు కుళ్లిపోతాయి.సాధారణ లక్షణాలు :ఆకులు పసుపు రంగులోకి మారుతాయి,రాలిపోతాయి.నల్లగా, దుర్వాసనతో కుళ్ళిన వేర్లు.మొక్కల పెరుగుదల కుంగిపోతుంది, కొన్నిసార్లు చనిపోతాయి.వేర్లు తెగులును ఎలా నివారించాలి :నేల మరియు నీటి నిర్వహణ - నీరు నిలిచిపోకుండా డ్రైనేజీ మార్గాలను సృష్టించండి.వేర్లు ఉత్తేజపరిచేందుకు పోషకాలు లేదా సూక్ష్మజీవులను ఉపయోగించండి.పై పాటుగా అమైనో , సీవెడ్, కాల్షియమ్ పిచికారీ చేయండి.వేర్లు బలహీనపరిచే రసాయన ఎరువుల (నత్రజని) అధిక వాడకాన్ని నివారించండి.ఫంగస్‌ను నియంత్రణకు తగిన శిలీంద్రనాశకాలను ఉపయోగించండి.పొలం నుండి వ్యాధిగ్రస్తులైన మొక్కల అవశేషాలను తొలగించండి.అసాధారణ లక్షణాల కోసం మొక్కలను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని ఆయన తెలిపారు.

# మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్ కల్పించాల్సిందే

నిజామాబాద్ జనవరి 14

బీసీ మహిళలకు ప్రాతినిధ్యం లేని మహిళా బిల్లు ను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, కేంద్ర ప్రభుత్వానికి బీసీల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోట కల్పించాల్సిందేనని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, నిజామాబాద్ రూరల్ శాసనసభ్యులు ఆర్ భూపతిరెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్న గారికి విఠల్ రావు, జిల్లా విద్యాశాఖ అధికారి పార్శి అశోక్ తదితరులు పాల్గొన్నారు ముందుగా జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో పోరాడి సావిత్రిబాయి పూలే జయంతి రోజైన జనవరి మూడో తేదీని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం అధికారికంగా ప్రకటించిందని, అదేవిధంగా హైదరాబాదులో పూలే సావిత్రిబాయి పూలే విగ్రహాలను ప్రభుత్వ పరంగా ఏర్పాటు చేస్తున్నారని ఆయన తెలిపారు, ఇదే సమయంలో కేంద్ర ప్రభుత్వం కూడా సామాజిక సంఘసంస్కర్త అయినటువంటి మహాత్మ జ్యోతిబాపూలే సావిత్రిబాయి పూలే పుణ్య దంపతులకు భారతరత్న అవార్డులు ప్రకటించి గౌరవించాలని అలాగే వారి విగ్రహాలను భారత పార్లమెంటులో ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వం మహిళలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలనే ఉద్దేశంతో చట్టసభలలో మూడోవంతు రిజర్వేషన్లు కల్పిస్తూ పార్లమెంట్లో చట్టం చేసిందని, ఈ చట్టం వలన బీసీ మహిళకు ఎలాంటి ప్రయోజనం ఉండదని ఆయన తెలిపారు ప్రస్తుతం అసెంబ్లీలో కొనసాగుతున్న అగ్రకులాలే తరతరాలుగా తిష్ట వేశారని, మహిళా బిల్లు పేరుతో వారి భార్యలు వారి కుటుంబ సభ్యులు మాత్రమే చట్టసభలోకి రాగలుగుతారని అవమానాలను, వివక్షత ఎదుర్కొన్నటువంటి బీసీ మహిళలకు బీసీలకు సబ్ కోటా కూడా లేకపోవడంతో చట్టసభలోకి వచ్చే అవకాశం లేదన్నారు అందుకే మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోట కల్పించినప్పుడే మహిళా బిల్లుకు పరిపూర్ణత వస్తుందని ఆయన తెలిపారు బీసీల విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు సాధించి తీరుతామని, ఇప్పటికే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకువచ్చి బీసీ రిజర్వేషన్ల అంశాన్ని ఎజెండాగా చేసుకునేలా అన్ని పార్టీలపై ఒత్తిడి పెంచామని ఆయన వెల్లడించారు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతనే మున్సిపల్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, సహకార ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. పూలే సావిత్రిబాయి పూలే ఆశయాలను బీసీ సమాజం ముందుకు తీసుకుపోవాలని ఊరికి ఒక మహాత్మ పూలే, ఇంటికొక సావిత్రిబాయి పూలేలు కావాలని జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపు ఇచ్చారు. నిజామాబాద్ రూరల్ శాసనసభ్యులు ఆర్ భూపతి రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే తెలంగాణలో కులగనని నిర్వహించి బీసీల జనాభా 56% ఉందని అధికారికంగా వెల్లడించామని బీసీ జనాభా ఆధారంగా రిజర్వేషన్లు కల్పించాలని అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి చట్టం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించిన కేంద్రంలో కొద్దిగా కూడా చలనం లేదని, బీసీ రిజర్వేషన్లు పెంచే బాధ్యత బిజెపి నేతలపై ఉన్నప్పటికీ అది విస్మరించి, బీసీ రిజర్వేషన్లు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడంలో అర్థం లేదని ఆయన అన్నారు కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి కట్టుబడి ఉందని బీసీలకు అన్ని విధాలుగా న్యాయం చేయడానికి తమ ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన తెలిపారు రాజకీయాల కచ్చితంగా ఐక్యంగా ఉంటే సాధించలేనిదంటు ఏదీ లేదని ఐక్యమత్యం ద్వారానే బీసీలు అభివృద్ధి చెందుతారని భూపతి రెడ్డి తెలిపారు జయంతి ఉత్సవాల సందర్భంగా వివిధ రంగాలలో అత్యంత ప్రతిభ కనబరిచిన మహిళలకు, సామాజిక సేవ లో నిమగ్నమైన మహిళలకు సావిత్రిబాయి పూలే అవార్డులతో సత్కరించారు ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం చంద్రశేఖర్ గౌడ్,గోపాల కృష్ణ చారి, నరాల సుధాకర్, శ్రీలత, యన్ విజయలక్ష్మి, బుస్స ఆంజనేయులు, శ్రీనివాస్, రమణ, కరిపే రవీందర్ తదితరులు పాల్గొన్నారు

# దేశంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే

విశాఖపట్నర్ జనవరి 14(భారత శక్తి):

దేశంలో అన్ని రాష్ట్రాల సీఎంల కంటే అధిక ధనిక సీఎం జాబితాలో ఏపీ సీఎం చంద్రబాబు ఉన్నారని, ఆ ఆస్తులన్నీ ఆయనకు ఎక్కడి నుంచి వచ్చాయో ప్రకటించాలని కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్ డిమాండ్ చేశారు.విశాఖలో మీడియాతో మాట్లాడారు. మాజీ సీఎం వైఎస్ జగన్, ప్రస్తుత సీఎం చంద్ర బాబు ఈ రాష్ట్ర ప్రజలకు చేసిన అభివృద్ధి ఏమీ లేదని దుయ్య బట్టా రు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఉపాధి హామీ పథకం పేరు మార్చ డం సరి కాదన్నారు.గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వమే భరించాలని సూచించారు. అయితే ఆ పథకానికి 'జీరాంజీ కింద పేరు మార్చి 60శాతమే కేంద్రం భరిస్తుం దని, 40శాతం రాష్ట్రాలు భరించా లని రాష్ట్ర ప్రభుత్వాలపై భారం మోపడమంటే ఆ పథకాన్ని నిర్వీ ర్యం చేయడం కోసమేనని చింతా మోహన్ ఆరోపించారు. జగన్, చంద్రబాబు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ వ్యతిరేక విధానాల్ని ప్రశ్నించలేక పోయా రన్నారు. ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో దేశంలోని ప్రజలంతా కాంగ్రెస్ వైపే చూస్తున్నారని, రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు.

# సంక్రాంతి శోభను సంతరించుకున్న శ్రీ సర్వ లక్ష్మీ నరసింహస్వామి ఆలయం

శిరివెళ్ల జనవరి 14 (భారత శక్తి):

సిరివెళ్ల మండల పరిధిలోని నల్లమల అడవిలో గల శ్రీ సర్వ లక్ష్మి నరసింహ స్వామి ఆలయం సంక్రాంతి శోభను సంతరించుకున్నది.మకర సంక్రాంతికి ముందే పెయింటింగ్ పనులు పూర్తి చేయనున్నట్లు ఈఓ సాయి జయచంద్ర రెడ్డి,టిడిపి నేత వి. మహేష్ మరియు యువ నాయకుడు నాగేంద్ర



తెలిపారు. ధనుర్మాసంలో 4వ శనివారం సప్తమి సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ సర్వ లక్ష్మి నరసింహ స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. ఆలయాన్ని దర్శించిన భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.నీటి వసతి విద్యుత్ సౌకర్యం కల్పించామన్నారు.ఎంఎల్ఏ భూమ అఖిల ప్రియ గారి ఆదేశాల మేరకు మెట్ల మార్గాన్ని ఆధ్యాత్మిక వైభవంగా తీర్చిదిద్దామన్నారు.

# ఉద్యోగాల పేరిట భారీ మోసాలకు పాల్పడుతున్న ముఠా అరెస్టు

అదిలాబాద్ జనవరి 14(భారత శక్తి):

ఆదిలాబాద్ పోలీసులు ఉద్యోగాల పేరిట భారీ మోసాలకు పాల్పడుతున్న ముఠాను పట్టుకున్నారు. ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపిన వివరాల ప్రకారం, అనంత్ ఈ సొల్యూషన్, విద్యాదాన్ ఎన్జీవో పేర్లతో నిరుద్యోగులను మోసం చేస్తున్న మధు కిరణ్, సుధాకర్, సతీశ్లను శనివారం అరెస్టు చేశారు. కేంద్ర ప్రభుత్వ సిఎస్ఆర్ నిధులను కాజేయాలనే లక్ష్యంతో ఈ నకిలీ నియామకాలు జరిపినట్లు ఎస్పీ స్పష్టం చేశారు. మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారు.

# కూటమి ప్రభుత్వంలో దుర్గగుడిలో వరుసగా అపచారాలు - కామరాజ్ హరీష్

విజయవాడ జనవరి 14 దుర్గగుడిలో వరసగా జరుగుతున్న అపచారాలపై స్పందిస్తూ ఎన్టీఆర్ జిల్లా వైఎస్ఆర్సిపి అధికార ప్రతినిధి కామరాజ్ హరీష్ కుమార్ ఒక ప్రకటన విడుదల చేశారు ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూరాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక,విజయవాడలో పేరుగాంచినటువంటి రాష్ట్రంలోని ప్రధాన దేవాలయాల్లో ఒక దేవాలయమైనటువంటి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో వరుసగా అపచారాలు జరుగుతూ ఉన్నాయన్నారు.మొన్న అమ్మవారికి భవానీలు సమర్పించేటువంటి బంధాలల్లో ఈవో గారు,అదేవిధంగా పాలకమండలి చైర్మన్ గారు చేతులు పెట్టి దాంట్లో ఉన్న అమ్మవారికి సమర్పించేటువంటి పూజా సామాన్లు తీయడం బాధాకరం అన్నారు. వెనువెంటనే మరి వేలాది లడ్డూలు మిగిలిపోయి ఆ లడ్డూల్ని భక్తులకు పంచుతున్నాం అని చెప్పే మరి ఆ లడ్డూలు కూడా బూజు పట్టేసినటువంటి పరిస్థితిని చూసాం అన్నారు.మరి నిన్నటి రోజున హిందువులు ఎంతో పవిత్రంగా చేసుకునేటువంటి శ్రీ చక్ర నవార్చనకి వాడాల్సినటువంటి ఆవు పాలు టెట్రా ప్యాకెట్ తేవడమేంటని ప్రశ్నించారు.అమ్మవారి పవిత్రతను,అమ్మవారి యొక్క దేవస్థాన పవిత్రతను కాపాడాల్సినటువంటి ఈవో సీనా నాయక్ గారు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు.వైదిక కమిటీ ఏం చేస్తుందన్నారు.టెట్రా ప్యాకెట్ ఆవు పాలు తేవడం వల్ల మరి అమ్మవారి శ్రీ చక్ర నవార్చన కార్యక్రమం కూడా ఒక అరగంట లేటుగా పూజా కార్యక్రమం ప్రారంభమైనటువంటి పరిస్థితి కూడా చూసామాన్నారు. మరి దేవాలయానికి టెట్రా ప్యాకెట్లు సప్లై చేస్తున్నటువంటి కాంట్రాక్టర్ ఎవరు ఆయనకి దేవాలయ శాఖ కమిషనర్ కి ఉన్నటువంటి సంబంధం ఏమిటో తెలియపరచాలని డిమాండ్ చేశారు.వరుసగా అమ్మవారి దేవాలయంలో ఇటువంటి సంఘటనలు జరుగుతూనే ఉన్నాయన్నారు.దేవాలయంలో ప్రసాదం కౌంటర్ వద్ద షాక్ కొడుతుందంటే మరి ఈవో గారు గాని అధికారులు గాని ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో దేవస్థానంలో దీనిబట్టి అర్థమవుతా ఉందన్నారు.ప్రసాదం కొనుక్కునే దగ్గరికి వెళ్తుంటే షాక్ కొడుతున్నటువంటి వైనాన్ని కూడా మనం చూస్తా ఉన్నామన్నారు.అంటే అమ్మవారి గుడికి వచ్చేటువంటి భక్తుల పట్ల గాని,అమ్మవారికి చేసేటువంటి పూజల పట్ల గాని ఈఓ గారికి బాధ్యత లేదన్నారు.ఎందుకని నిన్న శ్రీ చక్ర నవార్చనలో ఆవు పాలతో జరగాల్సినటువంటి అభిషేకానికి పాలు తేకుండా టెట్రా ప్యాకెట్ పాలు ఎందుకు తెచ్చారో దీని మీద ఆలయ ఈవో గారు వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు.మొన్న చూసాం అమ్మవారికి నివేదన సమయంలో మరి కరెంటు బిల్లు కట్టలేదని మరి గంటలపాటు కరెంటుని నిలిపి వేసినటువంటి సందర్భం చూసామన్నారు.వరుసగా ఇప్పుడున్నటువంటి ఈవో గారు ఎప్పుడైతే వచ్చారో అప్పటి నుంచి ఈ వరుస కథనాలు జరుగుతూనే ఉన్నాయన్నారు.అంటే అమ్మవారి మీద, అమ్మవారి పవిత్రతను కాపాడేటువంటి విధానం ఈఓ గారికి విలువ లేదన్నది అర్థమవుతుందన్నారు.కేవలం కాంట్రాక్టర్లకి కొమ్ము కాయడం కోసమే పని చేస్తున్నారన్నారు. మీకు సపోర్టుగా పాలకమండలి చైర్మన్ గారు పని చేస్తున్నారా అని ప్రశ్నించారు.వృధాగా లక్ష నుంచి లక్షా ఎనభై వేల రూపాయల వరకు కరెంటు బిల్లు కడుతూ దుర్గా ఘాట్ లో జల్లు స్నానాలు పెట్టారు.ఎంతోమంది భక్తులు అమ్మవారి గుడికి వచ్చిన వారు నదీ స్నానం చేసి అమ్మవారి గుడికి వద్దామనుకుంటూ ఉంటారు.ఆ జల్లు స్నానాలు తీయండి మొర్రో అని చెప్పేసి ఎంతోమంది భక్తులు శ్రీదాని మీద మిమ్మల్ని విన్నవించుకున్నటువంటి పరిస్థితి కూడా ఉంది. కానీ ఆ జల్లు స్నానాలు అలా కొనసాగిస్తూనే ఉంటారు.

అంటే అమ్మవారికి గుడికి వచ్చేటువంటి భక్తులకి నదీ స్నానం కూడా కల్పించలేనటువంటి దౌర్భాగ్య పరిస్థితిలో మరి దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థాన అధికారులు పని చేస్తున్నారన్నారు.అంటే హిందువులంటే ఈ కూటమి ప్రభుత్వంలో మీకు చులకనగా కనబడుతున్నారా అని ప్రశ్నించారు.హిందూ దేవాలయాలపైన దాడులు విపరీతంగా పెరిగిపోయాయన్నారు.దుర్గామల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఇటువంటి ఇన్ని అపచారాలు జరిగినా ప్రభుత్వం ఎందుకు స్పందించట్లేదో ప్రభుత్వం పెద్దలు సమాధానం చెప్పాలన్నారు.దాని వెనక ఉన్నటువంటి దాగున్న రహస్యం ఏంటి తెలపాలన్నారు.

# జగన్ దుర్మార్గుడు...నయవంచకుడు.

## అమరావతిపై తన మనసులో ఉన్న విషాన్ని వెళ్లగక్కాడు.

### -మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు



విజయవాడ జనవరి 14 (భారత శక్తి):

మాజీసీఎం జగన్మోహన్ రెడ్డి దుర్మార్గుడు, నయవంచకుడు అని, నవ్యాంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిపై తన మనసులో ఉన్న విషాన్ని వెళ్లగక్కాడని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు గారు పేర్కొన్నారు.విజయవాడ రూరల్ మండలంలోని గొల్లపూడిలో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు గారు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి విషపు వ్యాఖ్యలు, ఆయన విషపు మనస్తత్వానికి వ్యతిరేకిస్తూ అప్పట్లోనే వైసీపీ నుంచి బయటకు వచ్చినట్లు స్పష్టం చేశారు. పేనుకు పెత్తనం ఇచ్చినట్లు ఒక్క అవకాశం అంటూ అడిగిన జగన్మోహన్రెడ్డికి అధికారం అప్పగించిన కారణంగా అసెంబ్లీలో అప్పట్లో బిల్లు పెట్టారని అన్నారు. అప్పట్లోనే ఆ బిల్లును తను వ్యతిరేకించినట్లు స్పష్టం చేశారు. జగన్మోహన్ రెడ్డికి మన ప్రాంతం పట్ల పూర్తిగా ద్వేషం ఉందన్నారు. ఏపీకి తలమానికమైన ప్రాజెక్టులు పోలవరం, భోగాపురం ఎయిర్పోర్ట్ పూర్తి కావడంతో విశాఖలో డేటా సెంటర్, రాయలసీమలో కంపెనీలు వస్తున్నాయని ప్రాంతాలకు అతీతంగా ప్రతి ఆంధ్రుడు సంతోషపడుతున్నారన్నారు. సీఎంగా పనిచేసి, ఒక రాజకీయ నేపథ్యం గల కుటుంబం నుంచి వచ్చిన జగన్మోహన్ రెడ్డి సిగ్గు శరం లేకుండా మన ప్రాంతంపై విమర్శలు చేస్తున్నాడని అన్నారు. ఇక్కడి వైసీపీ నాయకులు అతనితో ఏకీభవించి ఈ ప్రాంతానికి ద్రోహం చేస్తారా..? ఈ ప్రాంతానికి ద్రోహులుగా మిగిలిపోతారా? అని ప్రశ్నించారు. ఇటీవల జరిగిన ఓ ప్రెస్ మీట్ లో ఇక్కడి మాజీమంత్రి కూడా అమరావతికి అనుకూలంగా ప్రజలు తీర్పునిచ్చారు. దీనితో మా వైఖరి మార్చుకుంటున్నామని, అమరావతికి తాము అనుకూలం అని ప్రకటించారన్నారు. కానీ నిన్న మీడియా సమావేశంలో జగన్మోహన్ రెడ్డి తాము అమరావతికి పూర్తిగా వ్యతిరేకం అని, మళ్ళీ వైసీపీ అధికారంలోకి వస్తే గతంలో అమరావతికి ఏ గతి పట్టిందో మళ్ళీ అదే విధంగా వ్యవహరించడానికి సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం అయిందన్నారు. కాబట్టి ఈ ప్రాంతంలో ఉన్న వైసీపీ నాయకులను దీనిపై ప్రజలు బహిరంగంగా ప్రశ్నించాలన్నారు. వైసీపీ నాయకులను బయట తిరగనివ్వకూడదన్నారు. ఒకనాడు పోరాటాలకు ఆంధ్రులు సిద్ధంగా ఉండేవారు. పొట్టి శ్రీరాములు గారి నాయకత్వంలో పోరాడి ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సాధించామన్నారు. మళ్ళీ ఉమ్మడి ఏపీలో అక్కడ అభివృద్ధి చేసి, తెలంగాణ ఏర్పడి, భంగపడి మళ్ళీ నవ్యాంధ్రప్రదేశ్ ను మన ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకుంటుంటే, మనలో ఉన్న వ్యక్తులే మన కళ్ళు పొడిచి, ఈ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిస్తూ ఉన్నారని అన్నారు.ఇటువంటి వారందరికీ ఎదురు తిరగాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. వైసీపీ నాయకులు దీనిపై స్పష్టత నివ్వాలని, లేకుంటే వారిని ఇక్కడి నుంచి తరిమికొట్టాలని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు గారు పిలుపునిచ్చారు.

# అమరావతి పేరుతో చంద్రబాబు రాష్ట్ర ఖాజానాను కొల్లగొడుతున్నారు: సజ్జల

అమరావతి జనవరి 14(భారత శక్తి):



అమరావతిని మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నామని వైఎస్ఆర్ సిపి కీలక నేత సజ్జల రామకృష్ణారావు తెలిపారు. అమరావతిని జగన్ ఎప్పుడూ వ్యతిరేకించలేదని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అమరావతిలోనే జగన్ ఇల్లు కట్టుకున్నారని, ఎపి సిఎం చంద్రబాబు నాయుడు ఇప్పటికీ అక్రమంగా కట్టుకున్న నివాసంలోనే ఉంటున్నారని తెలియజేశారు. అమరావతి పేరుతో జగన్ ను దూషిస్తున్నారని, పెద్ద భవనాల పేరుతో బడ్జెట్ పెంచేస్తున్నారని మండిపడ్డారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం ఆపడానికి చంద్రబాబు నాయుడు క్లోజ్ డోర్ మీటింగ్ లో ఒప్పుకున్నారని, లోపాకారి ఒప్పందం వల్లనో, తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డితో సంబంధాల వల్లనో ఆపేశారని విమర్శించారు. జగన్ సంధించిన ప్రశ్నలకు చంద్రబాబు, ఆయన మీడియా సమాధానం చెప్పాలి? అని అన్నారు. అమరావతిలో మొదటి 50 వేల ఎకరాల్లోనే అభివృద్ధి లేదని.. మొదటి దశ అభివృద్ధి లేకుండానే రెండో దశ భూసేకరణ ఏంటి? అని ప్రశ్నించారు.

రైతుల ప్రాణాలు పోయే పరిస్థితి వచ్చిందని, రైతులను చంద్రబాబు భ్రమల్లో పెడుతున్నారు. అమరావతిలో ఇంటర్నెల్ స్కామ్ లు చాలా ఉన్నాయని, తనకు ఏం అక్కర్లేదు.. అమరావతికి నిధులు ఇస్తే చాలని బాబు అంటున్నారని చెప్పారు. అమరావతిలో నీళ్లు ఎత్తిపోయడానికే వేల కోట్లు పెడుతున్నారని, అమరావతి పేరుతో చంద్రబాబు రాష్ట్ర ఖాజానాను కొల్లగొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్మాణాలల పేరుతో భారీ దోపిడీ జరుగుతోందని, మొబలైజేషన్ అడ్వాన్సుతో దోచుకుంటున్నారని సజ్జల ధ్వజమెత్తారు.

# హెల్మెట్ ధరించడంతో ప్రాణరక్షణ

## -ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న డిఎస్పీ రవీందర్ రెడ్డి



మణుగూరు, జనవరి 14 (భారతశక్తి): రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాపాయం నుండి బయటపడాలంటే హెల్మెట్ ధరించడం ఒక్కటే మార్గమని మణుగూరు డిఎస్పీ వి.రవీందర్ రెడ్డి తెలిపారు. బుధవారం సురక్ష బస్టాండ్ ఆవరణలో రోడ్డు భద్రత ట్రాఫిక్ నియమాలపై మణుగూరు సబ్ డివిజనల్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లు, ఆర్టీసీ సిబ్బందితో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సంధర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలలో మరణిస్తున్న వారిలో తలకు హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడిపే వారే ఎక్కువగా ఉంటున్నారని తెలిపారు. తలకు గాయం కావడం వలన తీవ్ర రక్తస్రావం జరిగుతోందని, దాంతో వైద్యం అందించే సమయం కూడా లేకుండా పోతోందని చెప్పారు.

ద్విచక్ర వాహన చోదకులు తప్పనిసరిగా తలకు హెల్మెట్, కార్లు నడిపే వారు సీట్ బెల్ట్ ధరించి వాహనాలు నడపాలని సూచించారు. ఇది ద్విచక్రవాహనాలు నడిపేవారికి రక్షణ కవచంలా పనిచేస్తుందన్నారు. వాహనదారులు ప్రతిఒక్కరూ తప్పనిసరిగా లైసెన్స్ తీసుకోవాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మైనర్లు వాహనం నడపకూడదని హెచ్చరించారు. రోడ్డుమీద ఆటోలు అడ్డంగా పెట్టి ట్రాఫిక్ కు ఇబ్బందులు కలిగించవద్దని సూచించారు. అతివేగం, ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, ఎంతమాత్రం మంచిది కాదన్నారు. రోడ్డు భద్రతానియమాలపై అవగాహన కల్పించుకోవడమే కాకుండా ఆనియమాలను పాటించాలని చెప్పారు. కుటుంబ శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని డ్రైవింగ్ చేయాలని సూచించారు. అనంతరం రోడ్డు భద్రత మసోత్సవాలల్లో భాగంగా ఆటో డ్రైవర్లతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సిఐ పాటి నాగబాబు, పోలీస్ సిబ్బంది, ఆర్టిసి ఉద్యోగి రాంబాబు, ఆర్టీసీ డ్రైవర్లు, సిబ్బంది, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# మామూళ్ల మత్తులో ఫారెస్ట్ అధికారులు.!

- -భారీ వృక్షాలు నరికి రోడ్లు వేసినా అధికారులపై చర్యలు శూన్యం
- -సమస్య ఎదురయ్యే సరికి జలపాతాలకు దారి అంటూ గేట్లు ఏర్పాటు.
- -ఉన్నతాధికారులు మణుగూరు అటవీశాఖపై దృష్టి సారించాలి.
- -ఫారెస్ట్ శాఖ తీరుపై మండిపడ్డ రేణుక అక్షర మహిళా మండలి.



మణుగూరు, జనవరి 14 (భారతశక్తి): మణుగూరు ఫారెస్ట్ అధికారులు మామూళ్ల మత్తులో జోగుతున్నారని రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ ఆరోపించారు. అంబేద్కర్ సెంటర్ లోని రేణుకా చౌదరి క్యాంపు కార్యాలయంలో విలేకరులతో ఆమె మాట్లాడారు. ఎన్నో సంవత్సరాల వయస్సులో గల వృక్షాలను ఇసుక మాఫియా భారీ యంత్రాలతో తొలగించిన సంబంధించిన అధికారులు కళ్ళున్నా కాబోదుల్లా వ్యవహరిస్తున్నారని ఆమె మండిపడ్డారు. కళ్ళ ముందే ఇసుకాసురులు అడవి నంత నాశనం చేస్తుంటే పట్టించుకున్న పాపాన పోలేదని ఆమె ఆక్షేపించారు. అప్పుడేమో దగ్గరుండి వృక్షాలన్నిటిని నరికించి డబుల్ రోడ్డు వేయించిన అధికారులు అన్ని అనుమతులు ఉన్నాయంటూ దర్జాగా పనులకు సహకరించారన్నారు. కలెక్టర్ అనుమతులు ఇచ్చారని ఫారెస్ట్ డిపార్ట్మెంట్ కు నగదును సమకూర్చడం కోసం చెక్ పోస్టు కూడా ఏర్పాటు చేస్తున్నామని చెప్పడం జరిగిందన్నారు. ఈ రోడ్లకు పలువురు నాయకులు, ప్రజలు తిరగబడడంతో ఫారెస్ట్ అధికారులు ఇప్పుడు ప్లేట్ పిరాయించారన్నారు. మామూళ్ల మత్తులో ఫారెస్ట్ అధికారులు రోడ్లకు సహకరించారన్నారు. ఇప్పుడు ఎలాంటి అనుమతులు లేవంటూ ఆ రోడ్డు మార్గాన్ని జలపాతాలకు దారులంటూ గేట్లను ఏర్పాటు చేశారన్నారు. అప్పుడున్న కలెక్టర్ అనుమతులు ఇప్పుడు ఎక్కడికి పోయాయని ఆమె ప్రశ్నించారు. పేద ప్రజలకు సహకరించని అధికారులు భారీ మొత్తంలో నగదు తీసుకొని బడా బాబులకు సహకరించి సుమారు ఏడు కిలోమీటర్ల మేర అడవిని నరికి రోడ్లు నిర్మించడంలో ఇసుకసురులకు అండగా నిలిచారనే ఆరోపణలు ఉన్నాయన్నారు. ఇంత జరుగుతున్నా ఫారెస్ట్ ఉన్నతాధికారులు ఎందుకు స్పందించడం లేదో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని ఆమె తెలియజేశారు. ఇప్పటికైనా రోడ్డు నిర్మించడంలో భాగస్వామ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.

# వసంత పంచమి సందర్భంగా జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ను ఆహ్వానించిన బాసర ఆలయ వేద పండితులు




ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, జనవరి 14 (భారత శక్తి) : బాసరలో ఈ నెల 23వ తేదీ శుక్రవారం రోజున వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని బాసర శ్రీ జ్ఞాన సరస్వతి ఆలయ వేద పండితులు జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ను ఆహ్వానించారు.ఈ సందర్భంగా వసంత పంచమి రోజున పెద్ద సంఖ్యలో బాసర ఆలయానికి భక్తులు తరలివచ్చే అవకాశమున్నందున భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, శాంతి భద్రతలు సజావుగా ఉండేందుకు ఆలయ పరిసరాల్లో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీని కోరారు.

దీనికి స్పందించిన జిల్లా ఎస్పీ, భక్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని, ట్రాఫిక్ నియంత్రణ, క్యూలైన్ నిర్వహణ, సీసీటీవీ పర్యవేక్షణతో పాటు తగిన సంఖ్యలో పోలీసు బలగాలను మోహరించి పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేపడతామని హామీ ఇచ్చారు.

# చెడును దహించి మంచిని ఆహ్వానించిన భోగి పండుగ

## రంజినీ తాండాలో ఘనంగా సంక్రాంతి సంబరాలు



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, జనవరి 14 (భారత శక్తి): చెడును దహించి, మంచిని ఆహ్వానించే భోగి పండుగను కుబీర్ మండలంలోని రంజినీ తాండాలో గిరిజన వాసులు ఘనంగా జరుపుకున్నారు. భోగి మంటల సాక్షిగా గ్రామమంతా పండుగ వాతావరణంతో కళకళలాడింది.ఈ సందర్భంగా ఏపీఓ కుమార్తె అయిన ఆడే పూజ సాంప్రదాయ ముగ్గులతో అందరినీ ఆకట్టుకున్నారు. ఆమె వేసిన ఆకర్షణీయమైన ముగ్గులు గ్రామస్తులతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలను విశేషంగా ఆకర్షించాయి. ప్రత్యేకంగా రూపొందించిన ముగ్గుల వద్ద పలువురు సందర్శకులు సెల్ఫీలు తీసుకుంటూ సంబరాల్లో పాల్గొన్నారు.భోగి మంటలు చెడు శక్తులను దహించి, కొత్త ఆశలకు నాంది పలుకుతాయని గ్రామస్తులు విశ్వసిస్తున్నారు. ఈ పండుగ సందర్భంగా గ్రామంలో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి.ఈ సందర్భంగా కుబీర్ ఏపీఓ హరిలాల్ మాట్లాడుతూ,"ప్రతి ఒక్కరి జీవితంలో ఉన్న సమస్యలు, బాధలు భోగి మంటల్లో బూడిదైపోయి, సరికొత్త ఆశలు చిగురించాలని, భోగభాగ్యాలతో, ఆనందాలతో ప్రతి ఇంట్లో శుభం నిండాలని" మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.మండల ప్రజలకు మరియు మిత్రులందరికీ ఆయన సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

# సంక్రాంతి నూతన క్రాంతి కావాలి.

(సంక్రాంత్రి సందర్భంగా రాసిన కవిత)



సంక్రాంతి మన జీవితంలో
నూతన క్రాంతి తేవాలి
సంక్రాంతి సామాజిక సమరసత
ఐక్యతకు సంకేతమై విభేదాలు
మరచి అందరం ఒకటే అనే
భావన కలగాలి

సంకల్ప శక్తితో ఆశయాల
సాధనకై శక్తి యుక్తులను
సంతరించుకొని
అప్రమత్తతే ఆయుధంగా
అవినీతి అక్రమాల కట్టడికై
కదులుదాం
వికసిత్ భారత్ లక్ష్యసాధనకై
భారత్ ను విశ్వగురువు
స్థాయికి చేర్చుద్దాం

నేరమయ రాజకీయాలను
అడ్డుకొని కల్మశాలు లేని
హింసా రహిత కుటుంబ
వ్యవస్థ పునర్జీవనానికి
వాతావరణాన్ని సృష్టిద్దాం
నవ సమాజ నిర్మాణానికై
సాగుదాం మహిళా యువత
సాధికారితకై పాటుపడుదాం

పర్యావరణ రక్షణతో
కల్తీ కాలుష్యాన్ని కట్టడికై
కదులుదాం పచ్చదనం
పరిశుభ్రతే మంత్రంగా జీవిద్దాం
జీవావరణాన్ని రక్షిద్దాం

దాతృత్వానికి సహాయానికి
సంకేతం సంక్రాంతి
సంపన్నులు తమ సంపదలో
కొంత పేదలకు పంచి
సామాజిక సమానత్వానికి
పునాది వేసే పండుగ
మమత మానవీయత
సంతోషం మన తోడై
సంతృప్తి మన నీడ కావాలి
ఆనందం ఆరోగ్యం మన
హద్దు కావాలి

జానపద కళలు సంస్కృతి
పిండి వంటలు గొప్పతనాన్ని
ప్రపంచానికి చాటుదాం
భారతీయ సంస్కృతి రక్షణే
ధ్యేయంగా ముందుకు
సాగుదాం

నేదునూరి కనకయ్య
రాష్ట్ర అధ్యక్షులు
తెలంగాణ ఎకనమిక్ ఫోరమ్
ఫ్రీలాన్స్ రచయిత
కరీంనగర్
9440245771

# జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు: జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



వై ఎస్ ఆర్ కడప,జనవరి 14(భారత శక్తి) : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సుపరిపాలనలో ఆకాంక్షిత జిల్లాగా వైఎస్ఆర్ కడప జిల్లాలో.. అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రజలకు సంతృప్త స్థాయిలో అందుతున్నందుకు సంతోషంగా ఉందని.. ఈ సంక్రాంతి పండుగ జిల్లా ప్రజలకు మరిన్ని శుభాలు అందించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆకాంక్షించారు.

భోగి మంటల వెచ్చటి వెలుగులు పరిపూర్ణమైన ఆరోగ్యాన్ని ప్రసాదించాలని... మకర సంక్రాంతి కాంతులతో ప్రతీ ఇల్లు సంక్షేమ,. సౌభాగ్యాలతో శోభాయమానంగా వెలుగొందాలని.. కనుమ కాంతులతో పల్లెసీమలు.. పశు సంపద, వ్యవసాయ, ఉద్యాన పంటలతో సుభిక్షంగా కలకళలాడాలని ఆకాంక్షిస్తూ... జిల్లా కలెక్టర్ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

వ్యవసాయాధారిత జీవనం సాగించే తెలుగు రాష్ట్రాలలో సంక్రాంతి పండుగకు ప్రత్యేకత ఉందని,కొత్త పంటలు చేతికందిన రైతులు, ఇంటినిండా ధాన్య సిరుల సంపదల మధ్య ఆనందంగా జరుపుకునే పండుగే ఈ సంక్రాంతి అన్నారు. సనాతన సంప్రదాయాలను గుర్తుకు తెచ్చి,అల్లుళ్ళు, బంధుమిత్రులతో సరదాగా చేసుకునే పండుగే సంక్రాంతి అన్నారు.ఈ ఏడాది ప్రకృతి అన్నివిధాలా కరుణించి.. జిల్లాలో సమృద్ధిగా వర్షాలు కురిసి.. సిరుల పంటలు పండాలన్నారు. ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, అందరి భాగస్వామ్యంతో అభివృద్ధిలో జిల్లా ముందడుగు వేయాలని ఈ సందర్భంగా వారు అభిలషించారు.

# వరంగల్ జిల్లాలకు మహర్దశ




వరంగల్, జనవరి 13 (భారత శక్తి):

ఓరుగల్లు అభివృద్ధిలో మామునూర్ ఎయిర్పోర్ట్ పునరుద్ధరణ కీలక మైలురాయిగా మారనుంది. వరంగల్ వాసుల దశాబ్దాల కల నెరవేరుస్తూ.. విమానాశ్రయ విస్తరణకు అవసరమైన 253 ఎకరాల భూసేకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 295 కోట్లు విడుదల చేసింది. ఇది అందుబాటులోకి వస్తే ఉత్తర తెలంగాణ రవాణా , పారిశ్రామిక రంగాలు వేగంగా వృద్ధి చెందుతాయి. దీనితో పాటు కాజీపేట రైల్వే తయారీ కేంద్రం, మెగా టెక్స్టైల్ పార్క్ , 24 అంతస్తుల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి. నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఓఆర్ఆర్ వంటి భారీ ప్రాజెక్టులకు కూడా ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఫిబ్రవరి లేదా మార్చిలో ప్రధాని, ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఇవి ప్రారంభం కానున్నాయి.తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ తర్వాత అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరం ఓరుగల్లు. ముఖ్యంగా వరంగల్ వాసుల దశాబ్దాల కల అయిన మామునూర్ ఎయిర్పోర్ట్ పునరుద్ధరణ పనులు ఈ ఏడాది పట్టాలెక్కబోతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఈ విమానాశ్రయ నిర్మాణాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. విమానాశ్రయ విస్తరణకు అవసరమైన భూసేకరణ కోసం ఇప్పటికే నిధులను కేటాయించడమే కాకుండా.. పాత నిబంధనలను సడలించి పనులు మొదలుపెట్టేందుకు సిద్ధమైంది. ఈ ఎయిర్పోర్ట్ అందుబాటులోకి వస్తే ఉత్తర తెలంగాణ జిల్లాల ముఖచిత్రం పూర్తిగా మారిపోనుంది.మామునూర్ విమానాశ్రయం కోసం దాదాపు 253 ఎకరాల భూమిని సేకరించేందుకు ప్రభుత్వం రూ. 295 కోట్లను విడుదల చేసింది. గతంలో హైదరాబాద్ విమానాశ్రయ ఒప్పందం ప్రకారం 150 కిలోమీటర్ల పరిధిలో మరో ఎయిర్పోర్ట్ ఉండకూడదనే నిబంధన ఉండేది. అయితే ప్రభుత్వం చొరవ తీసుకుని ఆ అడ్డంకులను తొలగించింది. ఈ విమానాశ్రయంతో పాటు నగరం చుట్టూ ఔటర్ రింగ్ రోడ్డు పనులు కూడా వేగవంతం కానున్నాయి. ముఖ్యంగా ఎయిర్పోర్ట్, టెక్స్టైల్ పార్క్ను అనుసంధానం చేస్తూ నిర్మించే రహదారులు నగర రవాణా వ్యవస్థను అగ్రస్థానంలో నిలబెట్టనున్నాయి .కేవలం విమానాశ్రయమే కాకుండా, మరికొన్ని భారీ ప్రాజెక్టులు కూడా ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి. కాజీపేటలో నిర్మిస్తున్న రైల్వే తయారీ కేంద్రం పనులు దాదాపు 90 శాతం పూర్తయ్యాయి. సుమారు రూ. 521 కోట్ల వ్యయంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు ద్వారా వేలాది మందికి ఉపాధి లభించనుంది. అలాగే.. కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ కూడా పూర్తి స్థాయిలో కార్యకలాపాలు మొదలుపెట్టనుంది. దీనికి కేంద్ర ప్రభుత్వం 'పీఎం మిత్ర' పథకం కింద అదనపు నిధులు కేటాయించడంతో వస్త్ర పరిశ్రమలో వరంగల్ గ్లోబల్ హబ్గా మారే అవకాశం ఉంది.వరంగల్ సెంట్రల్ జైలు స్థలంలో నిర్మిస్తున్న 24 అంతస్తుల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి భవనం పనులు చివరి దశకు చేరుకున్నాయి. సుమారు రూ. 1,800 కోట్లకు పైగా వ్యయంతో నిర్మించిన ఈ ఆసుపత్రి ఉత్తర తెలంగాణ ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురానుంది. వీటితో పాటు నగరంలో దశాబ్దాల కాలంగా పెండింగ్లో ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థకు కూడా మోక్షం లభించనుంది. మొదటి దశలో రూ. 500 కోట్లతో ఈ పనులు ప్రారంభం కానున్నాయి. ప్రధాని, ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఫిబ్రవరి లేదా మార్చి నెలలో ఈ భారీ ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు జరగనున్నాయి.

# జనవరిలోనే మోడీకి కొత్త ఆఫీస్

న్యూఢిల్లీ, జనవరి12 (భారత శక్తి):

సెంట్రల్ విస్టా ప్రాజెక్ట్లో భాగంగా నూతన పార్లమెంట్ భవనం నిర్మాణం పూర్తయి.. అందులోనే కార్యకలాపాలు జరుగుతున్నాయి. తాజాగా, ప్రధాని నరేంద్ర మోదీ కొత్త కార్యాలయం 'సేవా తీర్థ్' సిద్ధమైంది. సెంట్రల్ విస్టా ప్రాజెక్ట్లో భాగంగా నిర్మించిన ఈ అత్యాధునిక కార్యాలయం ఈ నెలలోనే అందుబాటులోకి రానుంది. ఇందులో ప్రధాని ఆఫీసు, క్యాబినెట్ సెక్రటేరియట్, జాతీయ భద్రతా మండలి కార్యాలయాలు ఉంటాయి. సౌత్, నార్త్ బ్లాక్లను పురాతన భారతీయ నాగరికతను తెలిపే మ్యూజియంగా మార్చనున్నారు.ఢిల్లీలోని రైసినా హిల్లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కొత్త కార్యాలయం దాదాపు సిద్ధమయ్యింది. భవనానికి తుది మెరుగులు దిద్దుతుండగా.. కొత్త ఆఫీసులోకి ప్రధాని మోదీ ఈ నెలలోనే అడుగుపెట్టనున్నారు.



సెంట్రల్ విస్టా ప్రాజెక్ట్లో భాగంగా రైసినా హిల్లో ప్రధాన మంత్రి కార్యాలయం నిర్మాణం చేపట్టారు. దీనికి 'సేవా తీర్థ' అని నామకరణం చేశారు. ఇందులో మొత్తం మూడు భవనాలు ఉండగా.. ఒకటి ప్రధాని ఆఫీసు, రెండోది క్యాబినెట్ సెక్రటేరియట్, మూడోది జాతీయ భద్రతా మండలి కార్యాలయం ఏర్పాటుచేస్తున్నారు. సెంట్రల్ విస్టా ప్రాజెక్ట్లో ఇప్పటికే పార్లమెంట్ భవనం, ఉప-రాష్ట్రపతి నిలయం అందుబాటులోకి వచ్చిన సంగతి తెలిసిందే.ప్రధాని కార్యాలయం దాదాపు పూర్తి కాగా.. ఎనిమిది మంత్రిత్వ శాఖల భవనాల్లో మూడు ఇప్పటికే అందుబాటులోకి వచ్చి కార్యకలాపాలు మొదలయ్యాయి. కాగా, గతంలో ప్రధాని ఆఫీసుకు ఎగ్జిక్యూటివ్ ఎన్క్లేవ్ అనే పేరును సూచించారు. కానీ తర్వాత దానిని సేవా తీర్థ్ (సేవకు పవిత్ర స్థలం అని అర్థం) అని నామకరణం చేస్తారని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

కొత్త కార్యాలయానికి సమీపంలోనే ప్రధానమంత్రి నివాసం కూడా నిర్మిస్తున్నారు. అది సిద్ధమయ్యాక, ఆయన 7, లోక్ కళ్యాణ్ మార్గ్లోని నివాసం నుంచి అక్కడికి మారతారు.సేవా తీర్థ్లో ప్రముఖులను కలిసేందుకు అత్యాధునిక గదులు ఉన్నాయి. ఈ గదులు సాంకేతికంగా అన్ని సౌకర్యాలతో ఉండటమే కాకుండా, భారత సంస్కృతి, సంప్రదాయాలను కూడా ప్రతిబింబిస్తాయి. క్యాబినెట్ సమావేశాల కోసం ప్రత్యేకంగా ఓ హాలును రూపొందించారు. ప్రధానమంత్రి కార్యాలయం ఇప్పుడు ఓపెన్ ఫ్లోర్ నమూనాలో ఉంది. ఇది వర్క్ కల్చర్లో మార్పులను తీసుకురావడానికేనని అధికారులు చెబుతున్నారు.స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ప్రధాని కార్యాలయం సౌత్ బ్లాక్లోని రక్షణ, విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలతో కలిసి ఉంది. నార్త్ బ్లాక్లో హోమ్, ఆర్థిక మంత్రిత్వ శాఖలు ఉండేవి. వీటిని ప్రస్తుతం కర్తవ్య భవన్లోని మార్చారు. బ్రిటీష్ కాలం నాటి ఈ సౌత్, నార్త్ బ్లాక్లను 5 వేల ఏళ్ల నాటి పురాతన భారతీయ నాగరికతను తెలియజేసే మ్యూజియంగా మార్చుతున్నారు. దీనికి సంబంధించిన తొలి దశను వచ్చే ఏడాది ప్రథమార్థంలో ప్రారంభించనున్నారు.

# ట్రూ ఆప్ బాదుడు...

హైదరాబాద్, జనవరి 13, (భారత శక్తి):



రాబోయే సంవత్సరానికి (2026 27) సంబంధించి ఎలాంటి ఛార్జీల భారాన్ని మోపని డిస్కంలు పాతకాలం నాటి ట్రూ అప్ ఛార్జీల భారాన్ని వినియోగదారులపై మోపేందుకు రంగం సిద్ధంచేశాయి. 2022-23, 2023-2024 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన ట్రూ అప్ ఛార్జీలకు సంబంధించి ఉత్తర మండల విద్యుత్తు పంపి ణీ సంస్థ(ఎన్పీడీసీఎల్), దక్షిణ మండల విద్యుత్తు పంపిణీ సంస్థ (ఎస్పీడీసీఎల్)లు రాష్ట్ర విద్యుత్తు నియంత్రణ మండలి (ఈఆర్సీ) ముందు ఇందుకు సంబంధించిన పిటిషన్లన సమర్పించాయి. ఈ మూడేళ్లకు సంబంధించి మొత్తం రూ.8,532 కోట్లను వినియోగదారులపై భారం పడనుంది. విద్యుత్ కొనుగోలు అంచనాలకు, కొనుగోలు చేసినదానికి మధ్య తేడానే ట్రూఅప్ ఛార్జీలుగా చెప్పవచ్చు. 2022 ఎస్పీడీసీ ఎల్ రూ.4,104కోట్లు, ఎన్పీడీసీఎల్ రూ. 2,779 కోట్లను ట్రూఅప్ ఛార్జీలుగా ప్రతిపాదించాయి.అలాగే 2023 ఆర్థిక సంవత్సరంలో ఈ రెండు డిస్కంలు కలిసి రూ. 2,448 కోట్లుగా ట్రూఅప్ ఛార్జీలను ప్రతిపాదించాయి. అంటే ఈ రెండు సంవత్సరాల్లో ట్రూఅప్ చార్జీలుగా రూ.9,331 కోట్లకు డిస్కంలు ప్రతిపాదించాయి. అయితే 2024 కొనుగోలు అంచనాలకంటే కొనుగోలు చేసిన విద్యుత్తు ఖర్చు తక్కువగా ఉండటంతో రెండు డిస్కంల పరిధిలో రూ.799 కోట్లు తక్కువగా తేలింది. మొత్తం మూడు ఆర్థిక సంవత్సరాలకు కలిపి రూ.8,532 కోట్ల ట్రూఅప్ ఛార్జీల భారాన్ని ప్రజలపై మోపేందుకు అనుమతించాలని ప్రతిపాదిస్తూ డిస్కంలు చేసుకున్న విజ్ఞప్తిపై ఈఆర్సీ బహిరంగ విచారణ చేయనుంది. దీనిపై ఏమైనా అభ్యంతరాలుంటే ప్రజలు, సంస్థలు, ఎన్జీవోలు, నిపుణులు ఈనెల 31లోగా తెలపవచ్చు. ఈ రెండు డిస్కంల పిటిషన్లపై ఫిబ్రవరి 27న హైదరాబాద్లోని ఈఆర్సీ భవన్లో బహిరంగ విచారణ జరుపుతుంది.

# గల్ఫ్ "వలసలు" ఎలా ఆపగలం?

**బతుకు భారమై జీవనోపాధి కొరకు గల్ఫ్ దేశాలకు కార్మికులు వలస పోతున్నారు. అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలతో పోలిస్తే గల్ఫ్ దేశాలకు కార్మికుల వలస ఎక్కువ గావుందని వలస నిపుణుడు "ఇంటర్ నేషనల్ ఇన్స్టూటూట్ పాపులేషన్ సైన్సెస్ మైగ్రేషన్ అర్బన్ స్టడీస్ విభాగ అధిపతి ప్రొఫెసర్ ఆర్.బి భగతు తమ అధ్యయనంలో తెలిపారు.**

గల్ఫ్ దేశాల వలస కార్మికుల్లో ఎక్కువ మంది దక్షిణ భారత దేశంలోని 5 రాష్ట్రాలైన కర్ణాటక' కేరళ 'తమిళనాడు 'ఏపి తెలంగాణ రాష్ట్రాల నుండి వచ్చినట్లు ప్రొఫెసర్ ఆర్ణ బి' భగత్ పేర్కొన్నారు ..

ఉత్తర తెలంగాణ గల్ఫ్ వలసలు.

రాష్ట్రంలోఉత్తర తెలంగాణ లోని నిజామాబాద్ 'కరీంనగర్ణ జగిత్యాల రాజన్న సిరిసిల్ల 'కామారెడ్డి 'నిర్మల్ ఆదిలాబాద్.' హైదరాబాద్ జిల్లాలలో ఉన్న యువకులు ఉపాధి కొరకు గల్ఫ్ దేశాలకు వలస వెళ్ళారు. నాటి సమైక్య రాష్ట్రంలో (ఎ 'పి) ఏర్పడిన తీవ్ర కరువు కాటకాలు :వర్షాభావ పరిస్థితులు వాటికి తోడు నాటి ప్రభుత్వాలు అవలంభించిన ప్రాంతీయ వివక్ష సగటు తెలంగాణ యువకుడిని గల్ఫ్ వైపు చూసేలా చేశాయి.

తెలంగాణలోని పలు జిల్లాల్లోప్రతి ఊరిలో గల్ఫ్ కార్మికులున్నారు. భూమి లేని సామాజికంగా బలహీన వర్గాల కుటుంబాలనుండి గల్ఫ్ వలసలు ఎక్కువ వున్నాయి.

వ్యవసాయానికి భూమిలేక కూలీలు లభించక' పండిన పంటకు గిట్టుబాటు ధర లేక ' సాగునీరు లేక ఎలాంటి పని లేనిదొరకని స్థితిలో వున్న భూమిని అమ్ముకొని ఏజెంట్ల మాయా మాటల్లో పడి ఉచితంగా వచ్చే వీజా కొరకు లక్షలు ఖర్చు చేసి అప్పుల పాలై ఏజెంట్ల మోసాలకు భలై ఆర్థికంగా దివాలా తీసిన కుటుంభాలుఎక్కువ సంఖ్యలో ఉన్నాయి. (కొంతమంది ఆత్మహత్యలకు పాల్పడ్డ సంఘటనలు ఉన్నాయి)తల్లి 'పెళ్ళాం 'పిల్లలను వదిలి గల్ఫ్ దేశాలకు వలస వచ్చిన యువత దుర్భర జీవితాలను వెల్లదీస్తున్నారనిఅనేక సర్వేల్లో తేలింది.

కార్మిక చట్టాలు గల్ఫ్ కార్మికులు.

గల్ఫ్ దేశాల కార్మిక చట్టాల మీద అవగాహన లేక పోవడం వల్ల కార్మికుల చేత కంపెనీలు తక్కువ వేతనాలకు ఎక్కువ పని గంటలు పనిచేయించుకొని శ్రమదోపీడీకి పాల్పడుతున్నాయి. పోలీసుల రైడింగుల్లో పట్టుబడి చేయని నేరానికిజైళ్ళలో మగ్గుతున్న అనేకమంది కార్మికులు దుర్భర జీవితాలనుగడుపుతున్నారు.వారికి ఎలాంటి న్యాయ సహాయం అందడం లేదు.స్వరాష్ట్రం వచ్చిన తర్వాత ఉపాధిఅబశ్రీశ్రీ అవకాశాలు మెరుగుపడతాయనేకోటి ఆశలతో ఆకాంక్షలలతొ ఎదిరిచూసిన తెలంగాణ యువత కునిరాశే మిగిలింది. బతుకు తెరువుకోసం గల్ఫ్ దేశాలకు వలస వెళ్ళేకార్మికుల సంఖ్య తగ్గలేదు.వలసలుఆగలేదు. గల్ఫ్ బాధిత కుటుంబాల సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదు. గల్ఫ్ దేశాల్లో పనిచేయటానికి భారతదేశం నుండి వెళ్లిన కార్మికుల్లో తెలంగాణ రాష్ట్రానికి చెందిన వారే ఎక్కువ సంఖ్యలో ఉన్నారు.

ఉత్తర తెలంగాణ జిల్లాల నుండి ఎక్కువ ఉన్నారు.

ఉత్తరతెలంగాణజిల్లాలైన.కరీంనగర్ నిజామాబాద్ 'కామారెడ్డి రాజన్న సిరిసిల్ల 'జగిత్యాల 'ఆదిలాబాద్ నిర్మల్ణ జిల్లాలో దాదాపు ప్రతి ఇంటికి ఒకరు గల్ఫ్ దేశాలకు వలస వెళ్లిన కుటుంబాలు వున్నాయి. హైదరాబాద్ జిల్లా నుండి కూడా తప్పనిసరి పరిస్థితుల్లో గల్ఫ్ కు వలస వెళ్లే యువతఎక్కువమంది వున్నారు.

విదేశీ మంత్రిత్వశాఖ.గణాంకాలు.

బతుకు పోరాటంలో గల్ఫ్ దేశాలకు వలస వెళ్లిన వారి వివరాలు విదేశీ మంత్రిత్వ శాఖ ఇటీవల విడుదల చేసింది. 2021 జనవరి నుండి ఆక్టో బర్ వరకు 2022 జనవరి నుండి అక్టోబర్ వరకు గల్ఫ్ దేశాలకు వలస వెళ్లిన వారి వివరాలు తెలియచేసింది . 2022 జనవరి నుండి అక్టోబర్ నాటికి 9576 మంది కార్మికులు 9 గల్ఫ్ దేశాలకు వలస వెళ్లారు. వీరిసంఖ్య గత సంవత్సరం 2021 జనవరి నుంచి అక్టోబర్ నాటికి 4375 మంది మాత్రమేవలస వెళ్లగా 2022 నాటికి వీరి సంఖ్య రెట్టింపు కావడంగమనార్హం. తెలంగాణ వచ్చిన తర్వాత బతుకులు బాగు పడతాయను కొన్న గల్ఫ్ వలస కార్మికులకు నిరాశే మిగిలింది.గల్ఫ్ దేశాలకు జరిగే వలసలు కొనసాగుతూనేవున్నాయి .కొత్తగా మలేషియాకు కూడా వలసలు పెరిగాయి 104 మంది కొత్తగా ఉపాధికి వెళ్లినట్లు విదేశాంగ మంత్రిత్వ శాఖవెల్లడించింది. ఇంతే గాకుండా "టూరిస్ట్ వీజా" మీద ఉపాధి కొరకు అధిక సంఖ్యలో వెళ్లినట్లు స్వచ్చంధ సంస్థల సర్వేల్లో వెల్లడైంది. ఉద్యమ సమయంలో కేసీ'ఆర్ గల్ఫ్ బాధితులకు ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోలేదు.

ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పన ఆశించిన మేరకు లేక పోవడం వల్లగల్ఫ్ వలసలు ఆగలేదు.ఉపాధిఅవకాశాలుపెరిగాయని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ రాష్ట్రంలోపేదరికంనిరుద్యోగం'బాలకార్మికులుఆర్థిక అసమానతలు 'ప్రకృతివైపరీత్యాలు 'కరువులు 'అతివృష్టిఅనావృష్టి ' పంటలకు గిట్టుబాటుధరలు లేక పోవడం గ్రామీణచేతివృత్తుల క్షీణత 'ఆర్థిక



అవసరాల పెరగడం వల్ల గల్ఫ్ దేశాలకు వలస వెళ్ళక తప్పని పరిస్థితులు నెలకొన్నాయి.

కరోనా గల్ఫ్ కార్మికులు.

కరోనా మహమ్మారి దెబ్బకు ప్రపంచ ఆర్థిక.వ్యవస్థ ఆరోగ్య వ్యవస్థ కుదేలైంది. కరోనా ప్రభావం వల్ల

గల్ఫ్ దేశాల్లో పనిచేస్తున్నతెలంగాణ రాష్ట్ర కార్మికులు బిక్కు బిక్కు బిక్కుమంటూ జీవితాలను వెలిబుచ్చుతున్నారు. పలు కంపెనీలు "లాక్ డౌను ప్రకటించడం వల్ల చాలా మంది కార్మికులు ఉపాధి కొల్పయ్యారు.రావాణా సౌకర్యాలు మందగించడం వల్ల సొంత ప్రాంతాలకు రాలేక కార్మికులు దుర్భర పరిస్థితుల్లో జీవితాలు వెల్లదిన్నున్నారు.ఇటీవల విమాన రవాణాసౌకర్యాలు మెరుగుపడడంవల్లగల్ఫ్ దేశాలకు వలస వెళ్ళే కార్మికులకుల సంఖ్య పెరిగింది. వలస కార్మికుల సంక్షేమం పట్ల ఆయాదేశాల ప్రభుత్వాలు శ్రద్ధ వహించక పోవడం శోచనీయం బెహ్రాన్ 'ఓమెన్ దేశాల్లో పనిచేస్తున్న వలస కార్మికులను పట్టించుకునే నాథుడే లేడు. ఆదేశాల్లో అనేక కేసుల్లో మన దేశ కార్మికులు ఇరుక్కొని జైలు జీవితంగడుపుతున్న వారిలో తెలంగాణరాష్ట్రానికి చెందిన కార్మికులేఎక్కువవున్నారు.

తెలంగాణ ఉద్యమ సమయంలో గల్ఫ్ దేశాల్లో పనిచేస్తున్న కార్మికులు గల్ఫ్ జే 'ఏ 'సి "గాఏర్పడితెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను ప్రపంచానికి చాటిచెప్పిఉద్యమానికి స్వచ్చందంగావిరాళాలు అందించి ఉద్యమానికి బాసటగా నిలిచారు.స్వరాష్ట్రంలోతమ సమస్యలకుశాశ్వతపరిష్కారం లభిస్తుందనుకొన్నవలసకార్మికుల ఆశలుఅబశ్రీశ్రీఅడియాస్సలైనాయి .

గల్ఫ్ దేశాల్లో పనిచేస్తున్న

కార్మికుల సంఖ్య విదేశీ మంత్రిత్వ శాఖ వివరాలు.

గల్ఫ్ దేశాల్లో పనిచేస్తున్న కార్మికుల సంఖ్య ను విదేశాంగ మంత్రిత్వశాఖ శాఖ . ఇటీవల విడుదల చేసింది

,2021 జనవరి నుండి అక్టోబర్ వరకు,ఉ 2022జనవరి నుండి అక్టోబర్ వరకు వివిధ జిల్లాల నుండిగల్ఫ్ దేశాలకువలసవెళ్లిన కార్మికులసంఖ్య ఈవిధంగా వుంది.

కరీంనగర్ 2021(640) 2022(1062) నిజామాబాద్ 2021( 1322) 2022. (2476) . .

అదిలాబాద్ 2021( 360) 2022(670) నిర్మల్ 2021(252) 2022(626)జగిత్యాల2021(303) 2022(710)హైదరాబాద్2021 (752) 2022.(2235)

గల్ఫ్ దేశాలకు వలసల వెళ్లే కార్మికుల్లో నిజామాబాద్ హైదరాబాద్ 'కరీంనగర్ 'ప్రథమ'ద్వితీయ 'తృతీయ స్థానములోవున్నాయి.

గల్ఫ్ దేశాలైన బెహారాన్ణ ఇ రాక్... జోర్డాన్ ' కువైట్ 'ఓమెన్ణమలేషియా (ఖాూజు) సౌదీ' ఖతార్ మొదలగు9 దేశాలకు వలస వెళ్లినకార్మికులు ఎక్కువ సంఖ్యలోఉన్నారు.

ప్రైవేట్ఏజెంట్ ల ద్వారా వెళుతున్న వారిసంఖ్య కచ్చితంగా తెలియడం లేదు.ఇమ్మిగ్రేషన్ క్లియరెన్స్ రిక్వెస్ట్ ద్వారా 10 వ తరగతి కంటే తక్కువ చదువుకున్న కార్మికుల వివరాలను ప్రభుత్వం సేకరిస్తుంది.ఇమ్మిగ్రేషన్ క్లియరెన్స్ నాట్ రిక్వెస్ట్ కింద వెళ్ళే వారి సంఖ్య వివరాలు ప్రభుత్వం వద్ద లేవు. 10 వ తరగతి కంటే ఎక్కువ విద్యార్హతలు వుండి గతములో 3 యేళ్ల పాటు పనిచేసిన వారి హిస్టరీ 'ఐటీ రిటర్న్స్ దాఖలు చేసిన వారికిఈ'సి 'ఆర్ కింద విజాలు జారీచేస్తారు. టూరిస్ట్ విజా కింద వెళ్ళే కార్మికుల వివరాలు ప్రభుత్వం వద్దలేవు.

తెలంగాణ ఆవిర్భావం నుండి ఎన్ ఆర్ణ ఐ :పాలసీ ని గల్ఫ్ దేశాల కార్మికులకు వర్తింప చేయమని గల్ఫ్ కార్మికులకులు కోరుతున్నారు.గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్ర బడ్జెట్లో రూ"500 కోట్లు కేటాయించి ఆదుకోవాలి అన్న వారి డిమాండ్ నేటివరకు నెరవేరలేదు .ఇటీవల ప్రజా సంగ్రామం యాత్రలో భాగంగా నాటి రాష్ట్ర బిజెపి అధ్యక్షులు కరీంనగర్ ఎం'పి 'బండి సంజయ్ కుమార్ (ప్రస్తుత కేంద్ర హోమ్ శాఖ మంత్రి )జగిత్యాల జిల్లాలో పర్యటిస్తున్న సమయంలో" గల్ఫ్ కార్మికుల సమస్యలను" కేంద్ర ప్రభుత్వ దృష్టికితీసుకవెల్లి సమస్యల పరిష్కారానికికృషి చేస్తానని గల్ఫ్ జె 'ఏ 'సిప్రతినిధుల బృందానికి హామీఇవ్వడం' గల్ఫ్ బాధితకుటుంబాలకు గొప్ప ఊరట ఇచ్చే అంశంగా పేర్కోవచ్చు.2016 సంవత్సరంలో రాష్ట్రప్రభుత్వంగల్ఫ్ దేశాలకు వలసలు అరికట్టడానికి సాధారణ పరిపాలన శాఖ ఎన్ 'ఆర్ 'ఐ 'సెల్ ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసింది. ప్రైవేట్ ఎజెంట్ల బారిన పడకుండా వారి మోసాలను అరికట్టడానికి ప్రభుత్వమే "మాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ (ఏజెన్సి)నునెలకొల్పింది.ఎన్ణ ఆర్ 'ఐ 'సెల్ గల్ఫ్ వలసలనుఆపలేక పోయింది . విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఎం'ఏ'డి'ఏ'డీ వెబ్ సైట్ ద్వారా గల్ఫ్ బాధితులకు సహాయం పొందటానికి కార్మికులు ధరకాస్తు చేసుకోవచ్చు. ఎన్ 'ఆర్ణ ఐ సెల్ అలంకార ప్రారంభమైందన్న విమర్శలున్నాయి.

సామాజిక ఆర్థిక వేత్తల ఆందోళన.

రాష్ట్ర రాజధానిలో ( హైదరాబాద్) కొన్ని ముఖ్య నగరాలలో ఉత్తరప్రదేశ్ణ మధ్య ప్రదేశ్ణ ఒరిస్సా ఛత్తీస్గఢ్ 'జార?ండ్ 'బీహార్ రాష్ట్రాల నుండి లక్షలాది కార్మికులు వచ్చి ఇక్కడ ఉపాధి అవకాశాలు పొందుతున్నారు. పొందుతున్న ఆదాయాలను తమ రాష్ట్రాలకు పంపుతున్నారు. ఇక్కడి కార్మికులు ఉపాధి కొరకు గల్ఫ్ దేశాలకు వెళ్ళే విచిత్రమైన పరిస్థితులు పట్ల సామాజిక 'ఆర్థిక 'పాలనా వేత్తలు తీవ్ర ఆందోన వ్యక్తం చేస్తున్నారు.

స్టీల్ డెవలప్మెంట్ కేంద్రాల స్థాపనలో లక్ష్యం.

రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రములో ఆయా ప్రాంతాల లో లభించే వనరులు అవసరాలు దృష్టిలో పెట్టుకొని యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి."స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ "నెలకొల్పి తగిన ఉద్యోగ అవకాశాలు కల్పించడం మీద ప్రభుత్వం దృష్టి పెట్టలేదన్న విమర్శలున్నాయి.

ప్రభుత్వం గల్ఫ్ సంక్షేమ నిధి.

ప్రభుత్వం 500 కోట్ల రూపాయల తో "గల్ఫ్ కార్మికుల సంక్షేమ నిధి" తోఎన్ " ఐ 'సెల్ ఏర్పాటుచేసి

గల్ఫ్ దేశాల్లో పనిచేస్తు చనిపోయిన కార్మికుని కుటుంభానికి 5 లక్షల రూపాయలు "ఎక్స్ గ్రేసియా" చెల్లించి ఆర్థికంగా ఆదుకోవాలి.

గల్ఫ్ వలసలు నివారణా చర్యలు.

1)గల్ఫ్ బాధితుల కుటుంబాలకు చెందిన బాల 'బాలికల కోసం రెసిడెన్షియల్ విద్యా సంస్థల్లో కొన్ని సీట్లు కేటాయిస్తు రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలి

2) గల్ఫ్ బాధిత కుటుంబాలకు ఉచిత విద్య 'ఉచిత వైద్యం ఉచిత న్యాయ సహాయం అందించాలి.

3)కేంద్ర' రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక సంక్షేమ అభివృధి వ్యూహాన్ని అమలు చేసి కార్మికుల ఆర్థిక సామాజిక 'ఆరోగ్య.స్థితి గతులను మెరుగు పరిచే చర్యలు చేపట్టాలి. కార్మికులకు జీవిత భీమా ఆరోగ్య భీమా సౌకర్యశీ కల్పించాలి.

4) గల్ఫ్ దేశాల వలసలకు దారి తీసిన పరిస్తుతులు స్థానిక.వనరుల లభ్యత ' ఉపాధి అవకాశాలు? ఏమి ఉత్పత్తి చెయ్యాలి? ఎలా ఉత్పత్తి చెయ్యాలి? ఎవరికోసం ఉత్పత్తి చెయ్యాలి? అనే అంశాల మీద ప్రభుత్వం "నిపుణుల కమిటీ" చేత అధ్యయనం చేయించాలి. 5).ప్రభుత్వం సూక్ష్మ స్థాయి' స్థూల స్థాయి ప్రణాళికలు రూపొందించి శ్రమ సాంద్రత ఉత్పత్తి పద్ధతులు ఉపయోగించేపరిశ్రమలు స్థాపించి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి.యువతకు నిరుద్యోగ బృతి ఇవ్వాలి.

6) ప్రభుత్వం నిరుద్యోగ యువతకు పా వల వడ్డీకి రుణాలు ఇచ్చి చిన్న వ్యాపారం 'చిన్న పరిశ్రమలు దుకాణాలు పెట్టుకోవటానికి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు చేపట్టాలి.

7)వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు 'గ్రామీణ చేతి వృత్తులు ఖాదీ గ్రామీణ పరిశ్రమలు 'కుటీర పరిశ్రమలు ఏర్పాటుకు సంస్థాగత రుణాలు ఇవ్వాలి. 8)చేతి వృత్తుల ఆధునికీకరణ 'నూతన సాంకేతిక విధానాల పట్ల యువతకు శిక్షణ నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను ఏర్పాటు చెయ్యాలి.

9)జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసులు

కేవలం నిరుద్యోగుల సంఖ్య నమోదు కేంద్రాలుగా కాకుండా యువతకు ఉపాధి 'ఉద్యోగ అవకాశాల పై "కౌన్సిలింగ్ ఇచ్చే కేంద్రాలుగా" తీర్చిదిద్దాలి.

10) ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ ఽ పారిశ్రామిక 'పాలటెక్నిక్స్ ఐ'టి'ఐ ఉపాధి ధోహక కోర్సులను విద్యా సంస్థల్లో ప్రవేశ పెట్టాలి.

11)రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశెట్టిన" దళిత బంధు పథకం" లో గల్ఫ్ బాధిత కుటుంబాలకు 3 శాతం రిజర్వేషన్ సౌకర్యం ప్రవేశ పెట్టి ఆర్థికంగా ఆదుకోవాలి.

12)గ్రామీణ పట్టణ ప్రాంతాలలో మహిళా స్వశక్తికరణ మహిళల కు ఎంబ్రాయిడరీ ' రెడీ మేడ్ డ్రెస్సింగ్ ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సులు 'కంప్యూటర్ కోర్సలు ప్రవేశ పెట్టి సాంకేతిక రంగంలో రాణించడానికి అవకాశాలు కల్పించాలి. .13)యువత సాధికారిత ' మహిళా సాధికారత 'హరిజన 'గిరిజన 'బిసి వర్గాల సంక్షేమం 'పేద వర్గాల ఆర్థిక సాధికారిత సాధనకు బడ్జెట్లో ఎక్కువ నిధులు కేటాయించాలి.

14) రాజకీయ పార్టీలు ఎన్నికల మేనిఫెస్టో లో గల్ఫ్ వలసల నివారణ కొరకు చేపట్టే కార్యాచరణ ప్రకటించాలి.

15)ప్రభుత్వం గల్ఫ్ కార్మికులు ఉన్న నియోజక వర్గాలలో నర్వే చేసి వారి నమన్యలు వరిష్కారం దిశగా కార్యాచరణచేపట్టాలి. .

16)యువతకు స్వయం ఉపాధి కల్పన ఔత్సాహిక యువతను వ్యాపార 'వాణిజ్య 'పరిశ్రమల స్థాపన వైపు ఆసక్తి కలిగించే పారిశ్రామిక పెట్టుబడులను ప్రోత్సహించి యువతలో ఉద్యమిత్వ నైపుణ్యాన్ని పెంపొందించి మెరుగైన ఉపాధి అవకాశాలను కలిపించాలి

17)యువతప్రభుత్వంపైఆధారపడకుండా "స్వశక్తి తో"ఎదిగి తోటియువతకు ఉపాధికల్పించే శక్తి సామర్థ్యాలుసంతరించుకొవాలి.ఆత్మనిర్భతతో " సుస్థిర ఆర్థికాభివృద్ధికి ""సారథులుగా" నిలువాలి. " ప్రభుత్వం "శ్రమయేవ జయతే" అన్నది నినాదం కాకుండా కార్మికలోక సమగ్ర సంక్షేమానికి పాటు పడే విధానాలకుపెద్దపీట వెయ్యాలి. గల్ఫ్ దేశాలకు వలసలు అరికట్టి గల్ఫ్ బాధితఅబశ్రీశ్రీకుటుంభాలలో వెలుగులు తెచ్చే విధానాలకు ప్రభుత్వం పూనుకోవాలి.

(ప్రవాస భారతీయుల వారోత్సవాల సందర్భంగా)

నేదునూరి కనకయ్యఅద్యక్షులుతెలంగాణ ఎకనామిక్ ఫోరంతెలంగాణ వికాస వేదిక

సామాజిక ఆర్థిక అధ్యయన వేదిక కరీంనగర్ ల
9440245771

# కలెక్టర్ బంగ్లాలో భోగి మంటల వేడుక..!



వై ఎస్ ఆర్ కడప,జనవరి 14(భారత శక్తి): మూడు రోజుల సంక్రాంతి వేడుకల్లో భాగంగా.. మంగళవారం మకర సంక్రాంతి సందర్భంగా.. బుధవారం వేకువ జామున వై ఎస్ ఆర్ కడప కలెక్టర్ బంగ్లాలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి కుటుంబ సభ్యులతో కలిసి భోగి మంటలు వేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....ఈ భోగి మంటలు ప్రతి కుటుంబంలో కొత్తదనాన్ని.. శుభశకునాలను ఉద్భవిస్తాయని.. ఆ మంటల వెచ్చటి కాంతులు ప్రతి ఒక్కరికీ నిండైన ఆరోగ్యాన్ని, ఇమ్యూనిటీ పవర్ ను అందిస్తాయని తెలిపారు. జిల్లాలో సంక్రాంతి పండుగ సంబరాలు ఊరూరా.. ఇంటింటా..వెల్లివిరుస్తున్నాయని తొలిరోజు భోగితో మొదలైన సంబరాలు.. మకర సంక్రాంతి, కనుమతో మూడు రోజుల పాటు కొనసాగనున్నాయన్నారు.

# కరీంనగర్ జిల్లాలో మార్పులు

కరీంనగర్, జనవరి 14,(భారత శక్తి):

హుస్నాబాద్‌ను తిరిగి కరీంనగర్ జిల్లాలో కలపడం ఖాయమని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. గత ప్రభుత్వం ప్రజల అభీష్టానికి విరుద్ధంగా హుస్నాబాద్‌ను సిద్దిపేటలో కలిపిందని.. శాస్త్రీయంగా సరిహద్దులు మార్చినప్పుడు దీనిని పాత జిల్లాలోనే చేరుస్తామని భరోసా ఇచ్చారు. మరోవైపు.. అసెంబ్లీలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లాల సరిహద్దుల సవరణపై ప్రకటన చేయడంతో రాష్ట్రవ్యాప్తంగా చర్చ మొదలైంది. ఇదే క్రమంలో వంగర కేంద్రంగా 'పి.వి. నరసింహారావు జిల్లా' ఏర్పాటు చేయాలని ప్రజలు ధర్నాలు చేస్తున్నారు. పరిపాలనను సులభతరం చేసేలా జిల్లాల పునర్విభజన ఉంటుందని ప్రభుత్వం పేర్కొంటోంది.తెలంగాణలో జిల్లాల పునర్వ్యవస్థీకరణ అంశం మళ్లీ తెరపైకి వచ్చింది. గత ప్రభుత్వ హయాంలో అశాస్త్రీయంగా జరిగిన జిల్లాల విభజన వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించేందుకు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా హుస్నాబాద్ ప్రాంతాన్ని తిరిగి కరీంనగర్ జిల్లాలో కలపాలన్న డిమాండ్‌పై మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయిహుస్నాబాద్ నియోజకవర్గంలోని జిల్లెలగడ్డలో అర్బన్ పార్కుకు శంకుస్థాపన చేసిన సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ప్రకటన చేశారు. గత ప్రభుత్వం ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా హుస్నాబాద్‌ను సిద్దిపేట జిల్లాలో కలిపిందని ఆయన విమర్శించారు. భౌగోళికంగా, పరిపాలనా పరంగా హుస్నాబాద్ ప్రజలకు కరీంనగర్‌తోనే విడదీయలేని అనుబంధం ఉందని గుర్తు చేశారు. శాస్త్రీయ పద్ధతిలో జిల్లాల సరిహద్దుల మార్పులు చేపట్టినప్పుడు హుస్నాబాద్‌ను కరీంనగర్‌లో కలపడం ఖాయమని ఆయన భరోసా ఇచ్చారు. గతంలో రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ఇచ్చిన హామీని ఇప్పుడు ముఖ్యమంత్రిగా అమలు చేసే దిశగా అడుగులు పడుతున్నాయని మంత్రి పేర్కొన్నారు.ఇటీవల అసెంబ్లీ వేదికగా రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లాల పునర్వ్యవస్థీకరణపై చేసిన ప్రకటన ఈ చర్చకు మరింత బలాన్ని చేకూర్చింది. గతంలో రాజకీయ లబ్ధి కోసమే చిన్న జిల్లాలను ఏర్పాటు చేశారని.. దీనివల్ల పాలనలో అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయని ప్రభుత్వం భావిస్తోంది. జనాభా, విస్తీర్ణం, ప్రజల సౌకర్యాన్ని బట్టి జిల్లాల సరిహద్దులను సవరించేందుకు ఒక నిపుణుల కమిటీని వేసే ఆలోచనలో ప్రభుత్వం ఉందిహుస్నాబాద్‌ను కరీంనగర్‌లో కలపడంతో పాటు.. రాష్ట్రవ్యాప్తంగా అశాస్త్రీయంగా విడిపోయిన మరికొన్ని మండలాలను పాత జిల్లాల్లో చేర్చాలని విజ్ఞప్తులు అందుతున్నాయి. ప్రభుత్వం వీటిని క్షుణ్ణంగా పరిశీలించి మున్సిపల్ ఎన్నికల లోపే ఒక స్పష్టత




ఇచ్చే అవకాశం ఉంది. సర్వాయి పాపన్న పార్క్: జిల్లెలగడ్డ అర్బన్ పార్కుకు చారిత్రక నేపథ్యం ఉన్నందున దానికి 'సర్వాయి పాపన్న అర్బన్ పార్క్' అని పేరు పెట్టాలని మంత్రి పొన్నం అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనులతో పాటు ప్రజల మనోభావాలకు అనుగుణంగా పాలన సాగించడమే తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.ఇదిలా ఉండగా.. జిల్లాల పునర్వ్యవస్థీకరణ వార్తల నేపథ్యంలో మాజీ ప్రధాని పి.వి. నరసింహారావు జన్మస్థలమైన వంగరను కేంద్రంగా చేసుకుని 'పి.వి. నరసింహారావు జిల్లా'ను ఏర్పాటు చేయాలన్న డిమాండ్ కూడా బలంగా వినిపిస్తోంది. హుజూరాబాద్ లేదా ఇతర సమీప ప్రాంతాలను కలిపి ఆయన పేరుతో జిల్లాను ప్రకటించాలని ఇప్పటికే పలు ప్రాంతాల్లో ధర్నాలు, ఆందోళనలు జరుగుతున్నాయి.జిల్లాల పునర్వ్యవస్థీకరణ ప్రక్రియ మొదలైతే హుస్నాబాద్ మార్పు అనేది ఒక ఆరంభం మాత్రమే అవుతుందని.. మరిన్ని జిల్లాలు, మండలాల సరిహద్దుల్లో భారీ మార్పులు వచ్చే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# ఫ్యూచర్ సిటీ కోసం వెబ్ సైట్...




హైదరాబాద్, జనవరి 14 (భారత శక్తి):

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న హైదరాబాద్ ఫోర్త్ సిటీ పనులు వేగవంతమయ్యాయి. ప్రపంచస్థాయి ప్రమాణాలతో రూపుదిద్దుకుంటున్న ఈ ప్రాజెక్టుకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని ప్రజలకు, పెట్టుబడిదారులకు అందించేందుకు ప్రత్యేక వెబ్‌సైట్‌ను అధికారులు రూపొందిస్తున్నారు. పరిశ్రమలు, విద్యా సంస్థలు, వినోద కేంద్రాలతో కూడిన ఈ భావి నగరం భారీ విస్తీర్ణంలో అభివృద్ధి చెందుతోంది.తెలంగాణ ప్రభుత్వం నిర్మిస్తున్న హైదరాబాద్ ఫోర్త్ సిటీ (భారత్ ఫ్యూచర్ సిటీ) ప్రాజెక్టు పనులు శరవేగంగా పుంజుకుంటున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఈ ప్రాజెక్టును ప్రపంచస్థాయి ప్రమాణాలతో నిర్మించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ క్రమంలోనే ప్రాజెక్టుకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని ప్రజలకు, పెట్టుబడిదారులకు చేరువ చేసేందుకు ఒక ప్రత్యేక వెబ్‌సైట్‌ను అధికారులు రూపొందిస్తున్నారు.ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఐటీ శాఖలోని ఒక ప్రత్యేక విభాగం 'ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ' పేరుతో అత్యాధునిక వెబ్‌సైట్‌ను సిద్ధం చేస్తోంది. జీహెచ్‌ఎంసీ, హెచ్ఎండీఏ పోర్టల్‌ల తరహాలోనే ఇది ఉండనుంది. ప్రస్తుతం ఫ్యూచర్ సిటీ తెలంగాణ పేరుతో ఉన్న వెబ్‌సైట్‌లో ప్రాథమిక సమాచారం ఉండగా.. కొత్త పోర్టల్‌లో పరిశ్రమల ప్రతినిధులు, ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల కోసం పూర్తిస్థాయి డిజిటల్ సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఇందులో ఇళ్ల నిర్మాణాలు, ప్లాట్ల క్రయవిక్రయాలు, అనుమతుల కోసం ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకునే వీలుంటుంది.రంగారెడ్డి జిల్లా మీర్‌ఖాన్‌పేట్, బేగరికంచ గ్రామాల పరిధిలో ఈ భావి నగరం రూపుదిద్దుకుంటోంది. తొలి దశలో 32 గ్రామాల పరిధిలో 432 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో దీనిని ప్రారంభించాలని అనుకున్నప్పటికీ.. భవిష్యత్ అవసరాల దృష్ట్యా దీనిని 56 గ్రామాలు 765 చదరపు కిలోమీటర్ల భారీ విస్తీర్ణానికి పెంచారు. ఇక్కడ కేవలం ఐటీ, ఫార్మా సంస్థలే కాకుండా గేమింగ్ జోన్లు, వినోద కేంద్రాలు, అంతర్జాతీయ స్థాయి విద్యా సంస్థలు కొలువుదీరనున్నాయి. ఇటీవల నిర్వహించిన 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్-2047' విజయవంతం కావడంతో పెట్టుబడిదారుల నుంచి భారీగా ఆసక్తి వ్యక్తమవుతోంది.ఫ్యూచర్ సిటీ పరిసరాల్లో భూ సరిహద్దుల నిర్ణయం కోసం ప్రత్యేకంగా 20 మంది సర్వేయర్లను ప్రభుత్వం నియమించింది. వీరు ప్రైవేటు, పట్టా, ప్రభుత్వ భూములను గుర్తించి సరిహద్దులు నిర్ణయిస్తారు. మీర్‌ఖాన్‌పేటలో ఫ్యూచర్ సిటీ శాశ్వత కార్యాలయాన్ని ఫిబ్రవరి నెలాఖరులోపు ప్రారంభించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రాజెక్టుపై ప్రజల్లో ఉన్న సందేహాలను నివృత్తి చేసేందుకు వెబ్‌సైట్‌లో 'ప్రశ్నలు-సమాధానాలు' విభాగాన్ని కూడా ఏర్పాటు చేశారు.

# మేడారం జాతర ఫుల్ షెడ్యూల్

వరంగల్, జనవరి 14 (భారత శక్తి):

ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరుగాంచిన మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతరకు రంగం సిద్ధమైంది. జనవరి 29న సమ్మక్క దేవత గద్దెపై ప్రతిష్ఠించబడటంతో పాటు, భక్తుల మొక్కుల సమర్పణ, దేవతల వనప్రవేశంతో జాతర ముగుస్తుంది. తెలంగాణ ప్రభుత్వం రూ. 100 కోట్లకు పైగా నిధులతో విస్తృత ఏర్పాట్లు



చేస్తోంది.ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరుగాంచిన మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతరకు సమయం దగ్గర పడుతోంది. ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని మేడారం గ్రామం వనదేవతల రాక కోసం ముస్తాబవుతోంది. కోట్లాది మంది భక్తుల ఆరాధ్య దైవాలైన సమ్మక్క-సారలమ్మల మహా జాతర గడియలు సమీపిస్తుండటంతో అటవీ ప్రాంతమంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. నాలుగు రోజుల పాటు అశేష జనవాహిని మధ్య జరిగే ఈ మహా ఉత్సవానికి ఇప్పటికే పూజారులు ముహూర్తాలు ఖరారు చేశారు.

జాతర కీలక ఘట్టాలు.. పూర్తి షెడ్యూల్ ఇదే..

మహా జాతరకు రెండు వారాల ముందు నుంచే మేడారంలో ఆచార వ్యవహారాలు మొదలవుతాయి.

జనవరి 14 గుడిమెలిగే పండగ: దేవతలకు ధూపదీప నైవేద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

జనవరి 21న మండమెలిగే పండగ: జాతర విజయవంతం కావాలని కోరుతూ పూజారులు దేవతలను ప్రార్థిస్తారు. ఈ రెండు పండుగలు ముగియడంతోనే మేడారంలో జాతర వాతావరణం పీక్ స్టేజ్‌కు చేరుకుంటుంది.

వనదేవతలు గద్దెలకు చేరుకునే క్రమం అత్యంత భక్తిశ్రద్ధల మధ్య సాగుతుంది.

జనవరి 27: మహబూబాబాద్ జిల్లా నుంచి పగిడిద్దరాజు, కన్నెపల్లి నుంచి జంపన్న మేడారానికి పయనమవుతారు.

జనవరి 28: కన్నెపల్లి నుంచి సారలమ్మ, కొండాయి నుంచి గోవిందరాజులు, పూనుగొండ్ల నుంచి పగిడిద్దరాజు గద్దెలపై కొలువుదీరుతారు.

జనవరి 29 (కీలక ఘట్టం): చిలుకలగుట్ట నుంచి కుంకుమ భరిణె రూపంలో ఉన్న సమ్మక్క దేవతను పూజారులు తీసుకువచ్చి గద్దెపై ప్రతిష్ఠిస్తారు. ఈ సమయంలో భక్తుల పూనకాలు, శివసత్తుల విన్యాసాలతో అడవి దద్దరిల్లుతుంది.

జనవరి 30: భక్తులు సమర్పించే నిలువెత్తు బంగారం (బెల్లం) మొక్కులతో గద్దెలు నిండిపోతాయి.

జనవరి 31: దేవతల వనప్రవేశంతో జాతర ముగుస్తుంది.

ఫిబ్రవరి 4న నిర్వహించే తిరుగువారం పండుగతో ఉత్సవాలు అధికారికంగా సమాప్తమవుతాయి.

ప్రభుత్వ ఏర్పాట్లు - అభివృద్ధి పనులు

ఈసారి రికార్డు స్థాయిలో భక్తులు వస్తారనే అంచనాతో తెలంగాణ ప్రభుత్వం రూ. 100 కోట్లకు పైగా నిధులతో ఏర్పాట్లు చేస్తోంది. గద్దెల ప్రాంగణంలో భక్తుల రద్దీని తట్టుకునేలా క్యూలైన్లను వెడల్పు చేశారు. జంపన్న వాగు వద్ద స్నాన ఘట్టాలను ఆధునీకరించారు. ఆర్టీసీ వేల సంఖ్యలో ప్రత్యేక బస్సులను నడుపుతోంది. అడవిలో తాత్కాలిక వైద్య శిబిరాలు, నిరంతర విద్యుత్ సరఫరా కోసం ప్రత్యేక గ్రిడ్లను ఏర్పాటు చేశారు. లక్షలాది మంది భక్తులు వచ్చినా ఇబ్బంది కలగకుండా వేల మంది సిబ్బందితో పారిశుధ్య పనులను పర్యవేక్షిస్తున్నారు.

# కేంద్ర కేబినెట్, పార్టీలో మార్పులు

న్యూఢిల్లీ, జనవరి 14 (భారత శక్తి):

భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడిగా బీహార్‌కు చెందిన సీనియర్ నేత, ప్రస్తుతం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్న నితిన్ నబిన్ ఎన్నిక దాదాపు ఖరారైంది. మరో నెల రోజుల్లో అధికారికంగా బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉంది. 45 ఏళ్ల నితిన్ నబిన్ బిజెపి చరిత్రలోనే అత్యంత పిన్న వయస్కుడైన జాతీయ అధ్యక్షుడిగా రికార్డు సృష్టించబోతున్నారు. 2020 నుంచి అధ్యక్షుడిగా ఉన్న జేపీ నడ్డా స్థానంలో ఆయన బాధ్యతలు చేపట్టనున్నారు. ప్రధాని మోదీ, ఇతర అగ్రనేతలతో కూడిన పార్టీ జాతీయ కౌన్సిల్ త్వరలో ఈ నియామకానికి ఆమోదముద్ర వేయనుంది.నితిన్ నబిన్ సారథ్యంలో రాబోయే కొత్త టీమ్ పూర్తిగా సమ్మిళితం గా ఉండబోతోంది.

ముఖ్యంగా బిజెపికి మార్గదర్శక సంస్థ అయిన ఆర్ఎస్ఎస్ తో సమన్వయాన్ని పెంచేలా ఈ కమిటీ ఉంటుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. గత మూడు నాలుగు దశాబ్దాలుగా సంఘ్ పరివార్ కోసం అంకితభావంతో పనిచేసి, ఇప్పటివరకు పదవులు పొందని సీనియర్ నేతలకు ఈసారి కొత్త టీమ్‌లో లేదా ప్రభుత్వ సంస్థల్లో కీలక బాధ్యతలు దక్కనున్నాయి. మకర సంక్రాంతి తర్వాత, బడ్జెట్ సమావేశాలకు ముందే ఈ కీలక నియామకాలపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.పార్టీ సంస్థాగత మార్పులతో పాటు కేంద్ర మంత్రివర్గంలో కూడా భారీ మార్పులు జరిగే సూచనలు కనిపిస్తున్నాయి. 2024 జూన్‌లో మూడవసారి మోదీ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత ఇప్పటివరకు క్యాబినెట్‌లో మార్పులు జరగలేదు.

ఇప్పుడు పార్టీ బాధ్యతల నుంచి తప్పుకునే కొందరు సీనియర్లను మంత్రివర్గంలోకి తీసుకోవడం లేదా మంత్రులను పార్టీ బాధ్యతల్లోకి పంపడం వంటివి జరగవచ్చు.

ముఖ్యంగా యువ నాయకత్వానికి, రెండో శ్రేణి నాయకులకు ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు జాట్ వంటి సామాజిక వర్గాలకు సరైన ప్రాతినిధ్యం కల్పించే దిశగా హైకమాండ్ ఆలోచిస్తోంది.ముందున్న అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, కేరళ, అస్సాం వంటి రాష్ట్రాల నుంచి కీలక నేతలకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించనుంది. కేంద్ర ప్రభుత్వం, బిజెపి పాలిత రాష్ట్ర ప్రభుత్వాల మధ్య మరింత సమన్వయం సాధించడం నితిన్ నబిన్ ముందున్న ప్రధాన లక్ష్యం. ఫిబ్రవరిలో ప్రారంభమయ్యే బడ్జెట్ సమావేశాలకు ముందే ఈ మొత్తం ప్రక్రియను పూర్తి చేయాలని పార్టీ భావిస్తోంది. ఈ మార్పుల ద్వారా 2029 సార్వత్రిక ఎన్నికలకు బలమైన పునాది వేయాలని బిజెపి వ్యూహరచన చేస్తోంది.

# సీవీ ఆనంత్ హాఫ్ సెంచరీ

హైదరాబాద్ జనవరి 14(భారత శక్తి):

సీనియర్ ఐపీఎస్ అధికారి సీవీ ఆనంద్ 57 ఏళ్ల వయసులోనూ తన ఫిట్‌నెస్‌తో అందరినీ ఆశ్చర్యపరిచారు. హైదరాబాద్ (క్రికెట్ అసోసియేషన్ ) వన్డే లీగ్ ఛాంపియన్‌షిప్ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో ఆయన ఓపెనర్‌గా బరిలోకి దిగి హాఫ్ సెంచరీ (50 పరుగులు) సాధించి యువతకు ఆదర్శంగా నిలిచారు.ఇద్దరు యువ ఫిట్‌నెస్ ట్రైనర్లు కార్తీక్, మహాదేవ్.. తన ఫిట్‌నెస్ దినచర్య గురించి తెలుసుకోవడానికి అపాయింట్‌మెంట్ అడగగా, సీవీ ఆనంద్ వారిని నేరుగా సికింద్రాబాద్‌లోని జింఖానా గ్రౌండ్స్‌కు ఆహ్వానించారు. అక్కడ విక్టరీ జట్టుతో జరుగుతున్న మ్యాచ్‌లో తన ఫిట్ నెస్ లెవల్స్ ను ప్రత్యక్షంగా చూపించారు. మ్యాచ్‌కు ముందు ఆయన వార్మప్ చేయడం, బ్యాటింగ్ ప్రాక్టీస్, ఆ తర్వాత ఓపెనర్‌గా బరిలోకి దిగి అర్ధ శతకం పూర్తి చేయడం వరకు వారు వీడియో తీశారు. ఈ వీడియోను కోచ్ కార్తీక్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేయడంతో అది వైరల్‌గా మారింది.1991 బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ అధికారి అయిన ఆనంద్, గతంలో హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా సుదీర్ఘకాలం పనిచేశారు. వృత్తిపరమైన ఒత్తిడిని అధిగమించడానికి ఆయన మొదటి నుంచి క్రీడలను తన జీవితంలో భాగంగా చేసుకున్నారు. క్రికెట్, టెన్నిస్, గోల్ఫ్‌లతో పాటు యోగా, ప్రాణాయామం వంటివి తనను శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంచుతాయని గతంలో ఓ ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.తాజాగా వైరల్ అయిన వీడియోలో, మ్యాచ్‌కు ముందు ఆయన జాగింగ్, స్ట్రెచింగ్, ఆర్మ్ రొటేషన్స్ వంటి వ్యాయామాలు చేయడం కనిపించింది. "ఏ ఆట ఆడే ముందైనా తప్పనిసరిగా వార్మప్ చేయాలి. లేకపోతే గాయాల బారిన పడతాం" అని ఆయన స్పష్టం చేశారు. ఆట తర్వాత కూడా కండరాల రికవరీ కోసం స్ట్రెచింగ్ అవసరమని తెలిపారు.ఈ పోస్ట్‌పై సోషల్ మీడియాలో ప్రశంసల వర్షం కురుస్తోంది. "ఈ వయసులో మీ ఫిట్‌నెస్ అద్భుతం.

# కేసీఆర్ హయంలోనే మిగులు విద్యుత్

హైదరాబాద్ జనవరి 14 (భారత శక్తి):



యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ నుంచి విద్యుత్ ఉత్పత్తి కావడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే చీకట్లో మునిగిపోతుందని ఆనాడు కొందరు అసత్యాలు ప్రచారం చేశారని... ఆ మాటలను తెలంగాణ పటాపంచలు చేసిందని అన్నారు. ఆనాడు అసత్యాలు ప్రచారం చేసిన వారే ఇప్పుడు చీకట్లో మిగిలిపోయారని, తెలంగాణ మాత్రం వెలుగుల్లో మెరిసిపోతోందని చెప్పారు. కేసీఆర్ హయాంలోనే తెలంగాణ విద్యుత్ మిగులు రాష్ట్రంగా మారిందని కేటీఆర్ అన్నాను. దేశంలోనే అతిపెద్ద రాష్ట్ర ప్రభుత్వ అధీనంలోని పవర్ ప్రాజెక్టుల్లో ఒకటైన యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ నాలుగో యూనిట్ లో 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కానుందని చెప్పారు. ఇది తెలంగాణ విద్యుత్ రంగంలో పెద్ద మైలురాయి అని అన్నారు. కేసీఆర్ స్వప్నాన్ని సాకారం చేసిన విద్యుత్ శాఖ ఇంజినీర్లు, సిబ్బంది, భాగస్వాములందరికీ అభినందనలు తెలిపారు.

మేమే సెకండ్

తెలంగాణలో బీజేపీ ఎప్పటికీ కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయం కాబోదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో అసలైన రాజకీయ పోరు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్యే ఉంటుందని ఉద్ఘాటించారు. ఆదివారం నాడు ఆదిలాబాద్, మెదక్ జిల్లాల ముఖ్య నేతలతో పురపాలక ఎన్నికల సన్నాహక సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ సాధించిన గెలుపు కేవలం గాలివాటం మాత్రమేనని కొట్టిపారేశారు. ఆ సమయంలో దేశవ్యాప్తంగా ఉన్న ప్రత్యేక పరిస్థితుల వల్లే అది సాధ్యమైందని, క్షేత్రస్థాయిలో బీజేపీకి ఎలాంటి బలం లేదని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీ సీనియర్ నేతలు ఘోరంగా ఓడిపోయిన విషయాన్ని గుర్తుచేశారు. గడిచిన 24 నెలల కాంగ్రెస్ పాలన పూర్తిగా వైఫల్యాలతో నిండిపోయిందని కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి, అన్ని వర్గాలను మోసం చేసిందని ఆరోపించారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో అధికార దుర్వినియోగానికి పాల్పడిందని దుయ్యబట్టారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ వైఫల్యాలను, హామీల వంచనను ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. కృష్ణా నది జలాల వాటా, ఇతర అంతర్రాష్ట్ర సమస్యల విషయంలో తెలంగాణ ప్రయోజనాలను కాంగ్రెస్ ప్రభుత్వం దెబ్బతీస్తోందని కేటీఆర్ ఆరోపించారు. ఈ విషయంలో బీజేపీ కూడా మౌనంగా ఉంటూ రాష్ట్రానికి అన్యాయం జరుగుతున్నా పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రజలు కాంగ్రెస్ 24 నెలల అసమర్థ పాలనను, బీఆర్ఎస్ పదేళ్ల అభివృద్ధిని బేరీజు వేసుకుంటున్నారని తెలిపారు. ఇటీవలి ఉప ఎన్నికలు, పంచాయతీ పోల్స్‌లో ప్రజలు బీఆర్ఎస్ వైపే మొగ్గు చూపుతున్నారని, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లోనూ ఇదే పునరావృతం అవుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సీనియర్ నేత, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు కూడా పాల్గొన్నారు.

# ప్రాణాంతకంగా మారిన చైనా మాంజా

హైదరాబాద్, జనవరి 14 (భారత శక్తి):

చైనా మాంజా మరోసారి ప్రాణాంతకంగా మారుతోంది. నిషేధిత చైనా మాంజా కారణంగా రోజురోజుకూ ప్రమాదాలు పెరుగుతుండటంతో పాటు మూగజీవాలు, పక్షులు భారీగా బలవుతున్నాయి. ఇటీవల పాతబస్తీ ప్రాంతాల్లో చైనా మాంజాకు చిక్కి పదుల సంఖ్యలో పావురాలు మృత్యువాత పడటం కలచివేసే అంశంగా మారింది. గాలిలో కనిపించని విధంగా ఉండే ఈ పదునైన మాంజా పక్షుల రెక్కలు, మెడలను కోసేస్తుండటంతో అవి తీవ్రంగా గాయపడి ప్రాణాలు కోల్పోతున్నాయి. ఇదే మాంజా వాహనదారులకు కూడా ముప్పుగా మారుతోంది. ద్విచక్ర వాహనదారులు, ముఖ్యంగా మెడ భాగంలో చైనా మాంజా తగిలి తీవ్ర గాయాలపాలవుతున్న ఘటనలు గతంలోనూ నమోదయ్యాయి. ఈ పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని హైదరాబాద్ చార్మినార్ జోన్ పోలీసులు అప్రమత్తమయ్యారు. డీసీపీ కారే కిరణ్ ప్రభాకర్ ఆధ్వర్యంలో వాహనదారుల భద్రతకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ద్విచక్ర వాహనదారులకు ఉచితంగా సేఫ్టీ రాడ్లను పంపిణీ చేస్తూ, చైనా మాంజా వల్ల జరిగే ప్రమాదాలపై అవగాహన కల్పించారు. మెడను రక్షించే విధంగా అమర్చుకునే ఈ సేఫ్టీ రాడ్లు ప్రమాదాల తీవ్రతను తగ్గించడంలో ఎంతో ఉపయోగపడతాయని పోలీసులు తెలిపారు. పాతబస్తీతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో వాహనదారులు వీటిని తప్పనిసరిగా ఉపయోగించాలని సూచించారు. అదేవిధంగా ఫలక్‌నుమా పోలీసులు చిన్నారులపై ప్రత్యేక దృష్టి పెట్టారు. గాలిపటాల పండుగ సమయంలో పిల్లలు చైనా మాంజా వినియోగించకుండా ఉండేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నారులకు గాలి పటాలను పంపిణీ చేస్తూ, చైనా మాంజా వల్ల కలిగే ప్రమాదాలను వివరించారు. చైనా మాంజా వాడటం చట్టరీత్యా నేరమని, దీని వల్ల మనుషులకే కాకుండా పక్షులు, జంతువులు కూడా తీవ్రంగా




నష్టపోతున్నాయని పోలీసులు స్పష్టం చేశారు. సురక్షితమైన నూలు, పర్యావరణానికి హానికరం కాని మాంజానే ఉపయోగించాలని సూచించారు.

చైనా మాంజా వాడకం పూర్తిగా ఆపివేయాలంటే ప్రజల సహకారం అత్యంత అవసరమని పోలీసులు తెలిపారు. నిషేధిత మాంజాను విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పండుగల ఆనందం ఇతరుల ప్రాణాలకు ముప్పుగా మారకూడదని, ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని పోలీసులు కోరుతున్నారు. ఈ అవగాహన కార్యక్రమాలు చైనా మాంజా వల్ల జరుగుతున్న ప్రమాదాలను తగ్గించడంలో కీలకంగా మారతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# మేడారం జాతరకు ఆర్టీసీ సిద్ధం

వరంగల్ జనవరి 14 : మేడారం మహాజాతర నిర్వహణలో ఆర్టీసీ కీలకం. మరో రెండు వారాల్లో ప్రారంభం కానున్న జాతర ఏర్పాట్ల కోసం ప్రభుత్వం ఆర్టీసీకి నిధులు కేటాయించింది. ఇప్పటికే హనుమకొండ, వరంగల్ బస్టాండ్ల నుంచి సర్వీసులు ప్రారంభమయ్యాయి. గత జాతరలో 20 లక్షల మంది భక్తులు ఆర్టీసీలో ప్రయాణించగా.. ఈసారి 30 లక్షల మంది అంచనాతో ప్రణాళికలు రూపొందించుకొని ముందుకెళ్తోంది.

రూ.4.35 కోట్లతో పనులు

మేడారం జాతర నిర్వహణ కోసం ప్రభుత్వం ఆర్టీసీకి రూ.4.35 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో 15 రకాల పనులు చేపడుతోంది. తాత్కాలిక బస్టాండు, బస, అలైటింగ్, బోర్డింగ్ చదును, క్యూలైన్లు, టికెట్ల కౌంటర్, పార్కింగ్ స్థలాలు, క్యాంటీన్, అధికారులు, సిబ్బందికి కావాల్సిన వసతి, తాగునీరు, తాత్కాలిక మరుగుదొడ్లు, విశ్రాంతి గదులు, కమాండ్ కంట్రోల్ రూం, తదితర ఏర్పాట్లు చేస్తున్నారు. బస్టాండును వారంరోజుల్లో సిద్ధం చేసి ఈనెల 23న మంత్రుల చేతుల మీదుగా ప్రారంభించేందుకు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.

14 వేల మంది సిబ్బంది

గత జాతరలో 3,500 బస్సులను వినియోగించేవారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించింది. దీంతో మరో 500 బస్సులను పెంచారు. 4 వేల బస్సులను సిద్ధంగా చేయగా.. ఖమ్మం, ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, వరంగల్ రీజియన్లలోని 51 పాయింట్ల నుంచి నడిపించనున్నారు. ఈనెల 25 నుంచి ఆయాప్రాంతాల నుంచి సర్వీసులు ప్రారంభమవుతాయి. మొత్తం 14 వేల మంది సిబ్బంది సేవలు అందించనున్నారు. హైదరాబాద్ నుంచి ఏసీ బస్సులు ఏర్పాటు చేయగా.. ఆన్‌లైన్‌లో రిజర్వేషన్ సదుపాయం కల్పించలేదు. రద్దీకనుగుణంగా ఏసీ బస్సులుండనున్నాయి.

జాతరలో ఆర్టీసీ 50 ఎకరాల స్థలంలో ఏర్పాట్లు చేస్తోంది. 20 ఎకరాల్లో బస్టాండు, 20 ఎకరాల్లో పార్కింగ్ స్థలం కోసం కేటాయించారు. తాడ్వాయి వద్ద టిక్కెట్లు జారీ చేయనుండటంతో.. ఇక్కడ మరో ఆరెకరాలు తీసుకున్నారు. ట్రాఫిక్ ఎక్కువగా ఉండి స్థలం సరిపోకపోతే కామారం ప్రాంతంలో మరో 15 ఎకరాలు సిద్ధం చేశారు. మేడారం ప్రయాణ ప్రాంగణంలో 52 క్యూరైలింగ్ పాయింట్లు ఏర్పాటవుతున్నాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 25 ప్రయాణ ప్రాంగణాలను తాత్కాలికంగా ఏర్పాటు చేస్తున్నారు.

మరమ్మతులకు ప్రత్యేక ఏర్పాట్లు



బస్సులు మధ్యలో మొరాయిస్తే, వాటి మరమ్మతుకు మూడు చోట్ల 4 క్యాంపులు ఏర్పాటు చేశారు. మేడారం, తాడ్వాయి, పస్రా, గట్టమ్మ వద్ద స్టేషనరి క్యాంపులు అందుబాటులో ఉంచారు. అక్కడే మెకానిక్‌లు ఉండి తమ సేవలు అందిస్తారు. వీటితో పాటు 15 మొబైల్ బృందాలు ఏర్పాటయ్యాయి. ఒక్కోబృందంలో మెకానిక్, ఎలక్ట్రీషియన్‌తో పాటు ఇద్దరు సిబ్బంది ఉంటారు. తాడ్వాయి నుంచి మేడారం వరకు ఇద్దరు మెకానిక్‌లు నిత్యం ద్విచక్రవాహనాలపై తిరుగుతూ బస్సు కండిషన్‌ను పరిశీలిస్తారు. బస్సులు మధ్యలో ఆగిపోతే వాటిని తీసేందుకు రెండు క్రేన్లు, 5 ట్రాక్టర్లను అందుబాటులో ఉంచారు.

# గుడుంబా జోరు

మహబూబాబాద్ జనవరి 14 (భారత శక్తి): సమ్మక్క సారలమ్మ జాతర సమీపిస్తుండటంతో జిల్లాలో సందడి నెలకొంది.



ఎత్తుబంగారం మొక్కులు చెల్లించడానికి భక్తులు సిద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో మహబూబాబాద్ పట్టణంలో వ్యాపారులు బెల్లం నిల్వలను సిద్ధం చేశారు. అనుమతులు లేకుండానే బెల్లం అధిక విక్రయాలు నిర్వహిస్తున్నారనే ఆరోపణలున్నాయి. జిల్లా కేంద్రంసహా పలుచోట్ల టన్నుల కొద్దీ బెల్లం తరలిస్తూ నిల్వలు చేస్తున్నారు. ఇదే అదునుగా చేసుకొని కొందరు గుడుంబా తయారీదారులకు విక్రయిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.

గ్రామాలు, తండాల్లో గుట్టుచప్పుడు కాకుండా గుడుంబా కాస్తున్నారు. వ్యాపారులు నేరుగా వారి వద్దకే బెల్లాన్ని సరఫరా చేస్తున్నారు. గుడుంబాకు బానిసలై పలువురు జబ్బున పడి మృత్యువాత పడిన ఘటనలున్నాయి. ఎక్సైజ్, టాస్క్‌ఫోర్స్ దాడులు నిర్వహిస్తున్నప్పటికీ గుడుంబా తయారీ కొనసాగుతూనే ఉంది. జిల్లాలో మూడు రకాల బెల్లం విక్రయిస్తున్నారు.

ఎక్సైజ్ శాఖ నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా జిల్లా కేంద్రంలో ట్రేడ్ లైసెన్స్ కలిగి బెల్లం విక్రయించే ఎనిమిది మంది వ్యాపారులను ఎక్సైజ్ శాఖ రూ. 2 లక్షలకు బైండోవర్ చేశారు.

జిల్లా కేంద్రంలో టన్నుల కొద్ది బెల్లం నిల్వలు చేసినట్లు సమాచారం. మహారాష్ట్ర. పుణే నాగ్‌పూర్, నాందెడ్, అనకాపల్లి ప్రాంతాల నుంచి దిగుమతి చేస్తున్నారు.

వాణిజ్య, ఎక్సైజ్ శాఖల మధ్య సమన్వయం కొరవడడంతోనే వ్యాపారులకు కలిసోస్తుంది. ఇదే అదునుగా ఎక్కువ ధరలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.

బెల్లం విక్రయించిన సందర్భాల్లో వినియోగదారుడి ఆధార్ కార్డు తీసుకోవాల్సి ఉంటుంది. బెల్లం విక్రయాలకు సంబంధించిన రసీదులు ఇవ్వాలి. ఈ నిబంధన పాటించడం లేదనే ఆరోపణలున్నాయి.

మేడారం జాతరకు బెల్లం విక్రయించే వ్యాపారులు భక్తుల ఆధార్ కార్డు ప్రకారం విక్రయించాలి. బెల్లం వ్యాపారులను రూ.2 లక్షలకు బైండోవర్ చేశాం. గుడుంబా తయారీ, విక్రయాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం.

గమనిక: ఈనాడు.నెట్‌లో కనిపించే వ్యాపార ప్రకటనలు వివిధ దేశాల్లోని వ్యాపారస్తులు, సంస్థల నుంచి వస్తాయి. కొన్ని ప్రకటనలు పాఠకుల అభిరుచిననుసరించి కృత్రిమ మేధస్సుతో పంపబడతాయి. పాఠకులు తగిన జాగ్రత్త వహించి, ఉత్పత్తులు లేదా సేవల గురించి సముచిత విచారణ చేసి కొనుగోలు చేయాలి. ఆయా ఉత్పత్తులు / సేవల నాణ్యత లేదా లోపాలకు ఈనాడు యాజమాన్యం బాధ్యత వహించదు. ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలకి తావు లేదు.

# ఆంక్షలు తొలగేదెప్పుడు..?

కాళేశ్వరం, జనవరి 14 (భారత శక్తి): కాళేశ్వరం ప్రాజెక్టులోని కీలకమైన లక్ష్మీ(కన్నెపల్లి) పంపుహౌస్‌లోకి ప్రవేశం కల్పించాలని సందర్శకులు విన్నవిస్తున్నారు. 2022లో కన్నెపల్లి పంపుహౌస్ గోదావరి భారీ వరదల కారణంగా ముంపునకు గురైంది. దీంతో అప్పటి భారాస ప్రభుత్వం ఆ ప్రాంతంలో నిషేధాజ్ఞలు విధించింది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణాలైన మేడిగడ్డ, అన్నారం, కన్నెపల్లి పంపుహౌస్‌కు 2018 నుంచి 2022 వరకు సందర్శకుల తాకిడి విపరీతంగా ఉండేది. నిత్యం వేలాదిగా మేధావులు, రైతులు, విద్యార్థుల సందర్శనలుండేవి. కాళేశ్వరం వచ్చిన వారు స్వామి వారి దర్శనం అనంతరం నేరుగా ఆయా ప్రాంతాలకు వెళ్లి నిర్మాణాలను చూసే వారు. ప్రధానంగా నిర్మాణాలు జరుగుతున్న సమయంలోనే వేలాది మందిని తరలించి అద్భుత నిర్మాణాలను చూసే విధంగా అప్పట్లో ఏర్పాట్లు చేసింది. కాళేశ్వరం ఆలయ ప్రాంగణం, రహదారులు, గోదావరి తీర ప్రాంతం, కన్నెపల్లి లక్ష్మీ పంపుహౌస్ సందర్శకుల తాకిడితో కిటకిటలాడింది. ఒక్కసారిగా కాళేశ్వరంలో జనసందడి పెరగడంతో భారీగా హెూటళ్లు, లాడ్జింగ్ నిర్మాణాలు సైతం జరిగాయి.

యథస్థితి వచ్చినా..

పంపుహౌస్ మునిగి తిరిగి మరమ్మతులు చేపట్టి యథస్థితికి తీసుకొచ్చినా.. ప్రభుత్వం మారినా.. ఇంకా ఆంక్షలు అమల్లో ఉన్నాయి. నిత్యం భక్తులు, చిన్నారి విద్యార్థుల పర్యటన పేరిట కాళేశ్వరం వచ్చి దైవ దర్శనం చేసుకొని పంపుహౌస్ వైపు వెళుతుండగా.. ప్రవేశం లేకపోవడంతో అసంతృప్తికి లోనవుతున్నారు.



సంక్రాంతి సెలవుల్లో ఎంతో మంది విద్యార్థుల బృందం తరలిరాగా, సందర్శించే అవకాశాలు లేకపోవడంతో నిరాశతో వెనుదిరిగి పోవాల్సిన పరిస్థితి నెలకొంది. కాళేశ్వరం వచ్చే భక్తులకు కాళేశ్వరాలయం ఒక్కటే కాగా, కన్నెపల్లి పంపుహౌస్ ఆరవణలోకి ప్రవేశం కల్పిస్తే పర్యాటక పరంగా ఈ ప్రాంతం అభివృద్ధి చెందనుంది.

# సినిమా



## 'అడొాల్‌సెన్స్' పార్ట్ 2.. ఆ ప్రయత్నంలోనే ఉన్నాం..

**: అధికారిక వెల్లడి**

నెట్‌ఫ్లిక్స్‌లో రికార్డులు సృష్టించిన సిరీస్‌లలో 'అడాల్‌సెన్స్' ఒకటి. అత్యధిక వ్యూస్ సాధించిన సిరీస్‌ల జాబితాలో టాప్‌లో నిలిచిన ఈ సిరీస్‌కు రెండో పార్ట్ ఎప్పుడు వస్తుందా అని సినీప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజాగా దీనిపై నటుడు స్టీఫెన్ గ్రాహం స్పందిస్తూ ఆ ప్రయత్నంలోనే ఉన్నట్లు తెలిపారు. ''ఈ ప్రశ్నకు నేను ఇప్పుడే సమాధానం చెప్పలేను. ఎందుకంటే ఆ ఆలోచన మాకు ఎప్పటినుంచో ఉంది. దీని పార్ట్ 2 తీయాలని నాతో పాటు జాక్ థోర్న్ (ఈ సిరీస్ కో క్రియేటర్) కూడా ఎన్నో రోజుల నుంచి అనుకుంటున్నారు. కానీ, దీన్ని తెరకెక్కించడానికి మాకు మరో నాలుగేళ్ల సమయం పడుతుంది'' అని నటుడు స్టీఫెన్ గ్రాహం తెలిపారు. ఈ సిరీస్‌లో స్టీఫెన్.. ఓవెన్ కూపర్‌కు తండ్రి పాత్రలో నటించారు. ఆయన అద్భుతమైన నటనకు గాను ఉత్తమ నటుడిగా 'గోల్డెన్ గ్లోబ్ 2026' అవార్డును కూడా అందుకున్నారు. ఆ వేదిక పైనే దీని పార్ట్ 2 గురించి మాట్లాడి అందరిలో ఆసక్తి కలిగించారు. ఈ 'అడాల్‌సెన్స్' కథేంటంటే.. కేటీ (ఎమీలియా) అనే బాలిక స్కూల్ పరిసరాల్లో దారుణ హత్యకు గురవుతుంది. శరీరంపై ఏడు కత్తిపోట్లు ఉంటాయి. ఈ హత్యా నేరం కింద 13 ఏళ్ల జామీని (ఓవెన్ కూపర్) పోలీసులు అరెస్టు చేస్తారు. అనంతరం అతడిని విచారించడం మొదలుపెడతారు. మరి జామీ నిజంగా హత్య చేశాడా? అందుకు ఏదైనా బలమైన కారణం ఉందా? హత్యానేరం నిరూపణ అయిందా? అన్నది ఇతివృత్తం.

## 'బాహుబలి2' రికార్డును బద్దలు కొట్టిన 'ధురంధర్'.. ఓటీటీలో వచ్చేది అప్పుడేనా?




రికార్డులు ఉన్నవే బద్దలు కొట్టడానికి అన్నట్లు 'ధురంధర్' కలెక్షన్లు రాబడుతోంది. ప్రపంచవ్యాప్తంగా ఈ మూవీ ఇప్పటి వరకూ రూ.1300 కోట్లకు పైగా వసూలు చేసినట్లు ట్రేడ్ వర్గాలు అంచనా వేశాయి. ఈ క్రమంలో మరో రికార్డును సైతం ఈ మూవీ తన ఖాతాలో వేసుకుంది. నార్త్ అమెరికాలో అత్యధిక వసూళ్లు సాధించిన భారతీయ సినిమాగా రికార్డు సృష్టించింది. ఇప్పటివరకూ ఈ రికార్డు ఎస్.ఎస్. రాజమౌళి దర్శకత్వంలో ప్రభాస్, రానా నటించిన 'బాహుబలి2' పేరిట ఉండేది. ఈ మూవీ 20.7 మిలియన్ డాలర్లు వసూలు చేసింది. గత 9ఏళ్లుగా ఈ రికార్డును ఏ చిత్రమూ బ్రేక్ చేయలేక పోయింది. ఇప్పుడు 'ధురంధర్' 21 మిలియన్ డాలర్లతో 'బాహుబలి2' రికార్డును బద్దలు కొట్టింది. భారత్‌లో అత్యధిక వసూళ్లు రాబట్టిన హిందీ చిత్రంగానూ 'ధురంధర్' రికార్డు సృష్టించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు యూఎస్‌లోనూ 21 మిలియన్ డాలర్లతో టాప్‌లోకి వచ్చింది. ఈ మూవీ తర్వాత 'బాహుబలి2' (20.7 మిలియన్ డాలర్లు), కల్కి: 2898ఏడీ (18.5 మిలియన్ డాలర్లు), పఠాన్ (17.5 మిలియన్ డాలర్లు), జవాన్ (15.6 మిలియన్ డాలర్లు) చిత్రాలు ఉన్నాయి. ఇక ఆస్ట్రేలియాలోనూ అత్యధిక వసూళ్లు రాబట్టిన భారతీయ చిత్రాల్లో ఒకటిగా నిలిచింది.

**ఓటీటీలో ఎప్పుడు?**

ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో వరుసగా సంక్రాంతి సినిమాలు సందడి చేస్తుండటంతో 'ధురంధర్' హవా తగ్గింది. కానీ, ఉత్తరాదిలో ఇంకా ఈ సినిమా మంచి కలెక్షన్లు రాబడుతోంది. శుక్రవారం రూ.3.60 కోట్లు రాబట్టగా, శనివారం రూ.6.10 కోట్లు, ఆదివారం రూ.6.85కోట్లు, సోమవారం రూ.2.70కోట్లు, మంగళవారం రూ.2.90 కోట్లు వసూలు చేసింది. మొత్తంగా ఇండియన్ బాక్సాఫీస్ వద్ద రూ.863 కోట్లు (నెట్) రాబట్టినట్లు సినీ విశ్లేషకుడు తరుణ్ ఆదర్శ్ పేర్కొన్నారు. వచ్చే వారం 'బోర్డర్2' మూవీ విడుదల కానుంది. అప్పటివరకూ 'ధురంధర్' హవా కొనసాగే అవకాశం ఉంది. ఇక ఈ మూవీ ఓటీటీలో ఎప్పుడు వస్తుందా? అని సినీ ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. జనవరి 30న నెట్‌ఫ్లిక్స్ వేదికగా 'ధురంధర్' స్ట్రీమింగ్‌కు వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. దీనిపై అటు చిత్ర బృందం.. ఇటు ఓటీటీ సంస్థ అధికారికంగా ప్రకటించాల్సి ఉంది.

## 2 రోజుల్లో 120 కోట్లు




మెగాస్టార్ చిరంజీవి నటించిన సినిమా 'మన శంకరవరప్రసాద్ గారు'. అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం మొదటి రోజు రూ. 84కోట్ల గ్రాస్ రాబట్టినట్లు మేకర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. రెండు రోజుల కలెక్షన్స్‌ను అధికారికంగా తెలిపారు. సంక్రాంతి కానుకగా జనవరి 12న విడుదలైన ఈ మూవీ పాజిటీవ్ టాక్ తెచ్చుకుంది. ఇందులో చిరంజీవితో పాటు వెంకటేశ్, నయనతార, కేథరిన్ థ్రెసా, సచిన్ ఖేడ్కేర్ తదితరులు నటించారు. 'మన శంకరవరప్రసాద్ గారు' రెండురోజుల్లో ప్రపంచవ్యాప్తంగా రూ. 120 కోట్ల గ్రాస్ రాబట్టినట్లు చిత్ర యూనిట్ పేర్కొంది. ఈ మేరకు ఒక పోస్టర్‌ను పంచుకున్నారు. మెగాస్టార్ కెరీర్‌లో సైరా నరసింహారెడ్డి రూ. 244 కోట్లు, వాల్తేరు వీరయ్య రూ. 235 కోట్లు రాబట్టిన చిత్రాలుగా నిలిచాయి. 'మన శంకరవరప్రసాద్ గారు' ఈజీగా రూ. 350 కోట్ల మార్క్‌ను దాటుతుందనేది విశ్లేషకుల టాక్.

## సారీ చెప్పను



ఐటమ్ సాంగ్స్‌తోనే ప్రత్యేక క్రేజ్ తెచ్చుకున్న బాలీవుడ్ గ్లామర్ క్వీన్ మలైకా అరోరా. 'ఛల్ ఛయ్య ఛయ్య ఛయ్య'.. 'మున్నీ బద్నామ్ హుయీ'.. నుంచి 'అనార్కలీ డిస్కో చాలి' వంటి ఎన్నో ఐకానిక్ పాటలతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందింది. ఇటీవల కూడా హనీ సింగ్‌తో 'చిల్‌గమ్', ఆదిత్య సర్పోదర్ దర్శకత్వంలో వచ్చిన 'థామా'లో రష్మికతో కలిసి 'పాయిజన్ బేబీ'తో కిర్రాక్ డ్యాన్స్‌తో ప్రేక్షకులను అలరించింది. వయసు కేవలం ఒక సంఖ్య మాత్రమేనని నిరూపిస్తూ, విమర్శలను ఏమాత్రం పట్టించుకోకుండా తన కెరీర్‌లో ముందుకు సాగుతోంది. అయితే తన ఐటెం సాంగ్స్‌పై వస్తున్న విమర్శలు, ట్రోలింగ్‌పై మలైకా తాజాగా ఘాటుగా స్పందించింది.'నేను డ్యాన్స్ చేయడం ఎందుకు తగ్గించుకోవాలి. దాని కోసం సారీ ఎందుకు చెప్పాలి. ట్రోల్స్ ఎప్పుడూ వస్తూనే ఉంటాయి. డ్యాన్స్ చేయడం గొప్ప విషయం. అదో కళ. నిజమైన గౌరవంతో దాన్ని ఆస్వాదించాలి. 52 ఏండ్ల వయసులో నేను ఇలాంటి పాటల్లో హుషారుగా డ్యాన్స్ చేయగలుగుతున్నానంటే అది నా అదృష్టం. నేను సరైన మార్గంలోనే ఉన్నానని భావిస్తున్న. ఐటెం సాంగ్స్‌లో నటించడం నాకు చాలా శక్తినిస్తుంది. అద్భుతంగా ఫీల్ అయ్యేలా చేస్తుంది. నా పని చూసి ఇతర మహిళలు స్ఫూర్తి పొందితే, దానిని మించిన సంతృప్తి ఉండదు' అంటూ చెప్పుకొచ్చింది.



## ప్రగ్యా.. మూడు కేకులు

నటి ప్రగ్యా జైస్వాల్ తన బర్త్‌డే వేడుకల నుంచి ఓ మధురమైన ఫోటోను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశారు. మూడు కేకుల ముందు నిలబడి, కాంతుల్ని ఊదుతూ ప్రశాంతమైన చిరునవ్వుతో కనిపించిన ప్రగ్యా ఫొటో నెటిజన్లను ఆకట్టుకుంటోంది. ఈ సందర్భంగా తనకు శుభాకాంక్షలు తెలిపిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రేమతో నిండిన ఈ రోజు తనను ఎంతో ప్రత్యేకంగా భావింపజేసిందని, స్నేహితులు, కుటుంబ సభ్యులతో కలిసి అద్భుతమైన పుట్టినరోజు గడిపినట్టు భావోద్వేగంగా రాసుకొచ్చారు. అఖండ సినిమాలో సరన్య బచ్చుపల్లి పాత్రతో ప్రగ్యా గుర్తింపు తెచ్చుకుంది. నందమూరి బాలకృష్ణతో ఆమె కెమిస్ట్రీ సినిమా ప్రధాన ఆకర్షణల్లో ఒకటిగా నిలిచింది. దీంతో అఖండ 2లో ఆమె ఉంటుందన్న అంచనాలు ఏర్పడ్డాయి. అయితే సీక్వెల్‌లో ప్రగ్యా లేరని తేలడంతో అభిమానులు నిరాశ వ్యక్తం చేశారు. ఈ విషయంపై స్పందించిన బాలకృష్ణ, ఆమె ప్రతిభపై పూర్తి గౌరవం ఉందని, కానీ రెండో భాగంలో ఆమెకు తగిన బలమైన పాత్ర దొరకలేదని స్పష్టం చేశారు. అఖండ 2లో కనిపించకపోయినా, ప్రగ్యా చేతిలో పలు ఆసక్తికర ప్రాజెక్టులు ఉన్నాయి. బెల్లంకొండ సాయి శ్రీనివాస్, నేహా శెట్టి కలిసి నటిస్తున్న టైసన్ నాయుడు సినిమా షూటింగ్ పూర్తి చేసింద. సాగర్ కె చంద్ర దర్శకత్వంలో, 14 రీల్స్ ప్లస్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై ఈ చిత్రం రూపొందుతోంది.



## జూమ్‌కాల్‌లో అనసూయ కన్నీటి పర్యంతం.. ఇలా ఎప్పుడూ లేనంటూ పోస్ట్!



మనమంతా మనుషులమేనని, ఒక మనిషిగా భావోద్వేగానికి లోనవ్వడంలో తనకెలాంటి సిగ్గూ లేదని సినీ నటి, యాంకర్ అనసూయ అన్నారు. తాజాగా జరిగిన జూమ్ ప్రెస్‌మీట్‌లో ఆమె భావోద్వేగానికి గురయ్యారు. దీనిపై ఇన్‌స్టా వేదికగా ఆమె వివరణ ఇచ్చారు. ''నిన్న జూమ్ కాల్ ద్వారా ప్రెస్‌మీట్‌లో మాట్లాడాను. ఆ సమయంలో నాకు లభించిన మద్దతు నన్నెంతో భావోద్వేగానికి గురి చేసింది. అదే సమయంలో కొంతకాలంగా నేను అనారోగ్యంతో ఉండటంతో, ఆ బలహీన క్షణంలో కన్నీళ్లు ఆగలేదు. నేను పూర్తిగా బాగున్నా. మన స్వయం నిర్ణయాధికారానికి మద్దతుగా మాట్లాడినందుకు ఇలాంటి భయంకరమైన పరిస్థితులను ఎదుర్కోవడం నిజంగా బాధాకరం. అయితే, నా వెనుక నిలబడ్డ అద్భుతమైన, బలమైన మహిళల వల్ల నాకు అపారమైన ధైర్యం లభిస్తోంది'' ''నేను ఎలాంటి పరిస్థితుల్లోనైనా బూడిద నుంచి మళ్లీ లేచి, అన్ని అడ్డంకులకు ఎదురొడ్డి నిలబడతాను. బలహీన క్షణాలను ఆసరాగా చేసుకుని లాభపడాలని చూస్తారో, అది వారి స్వభావాన్ని మాత్రమే చూపిస్తుంది. ఎలక్ట్రానిక్ మీడియాలోని కొన్ని వర్గాలపై నా నమ్మకం క్రమంగా తగ్గుతున్నా, మన న్యాయ వ్యవస్థపై మాత్రం నమ్మకం ఉంది. అంత వరకూ క్లిక్ బైట్ కథనాలకు, ఊహాగానాలకు దూరంగా ఉండాలని అందరినీ కోరుతున్నా. నిన్న జరిగిన ప్రెస్ మీట్‌లో, నేను అక్కడ లేకపోయినా, ధైర్యం, ఐక్యతతో మాట్లాడిన ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు. నేను ఏదైనా చెప్పాలనుకుంటే, అది నా అధికారిక సోషల్ మీడియా వేదికల ద్వారానే ఉంటుంది. అంతవరకు నేను మౌనంగా ఉంటాను'' అని అనసూయ అన్నారు. తాజాగా జూమ్ కాల్‌లో అనసూయ మాట్లాడుతూ కన్నీటి పర్యంతమయ్యారు. ''నేను కూడా ప్రెస్‌మీట్‌లో నేరుగా పాల్గొనాలనుకున్నా. కానీ, అక్కడ జరిగే చర్చ పక్కదారి పడుతుందని ఇలా జూమ్‌కాల్‌లో రావాల్సి వచ్చింది. నా మాటలను కొందరు వక్రీకరించారు. నా వ్యక్తిగత విషయాలే లక్ష్యంగా విమర్శలు చేస్తున్నారు. నేను చీర కట్టుకుని పద్ధతిగా వచ్చిన రోజున కూడా 'నీ నుదుటన సింధూరం ఏది' అని ట్రోల్ చేసిన సందర్భాలు ఉన్నాయి. (కన్నీటి పర్యంతమవుతూ..) ఇక్కడ సమస్య దుస్తులు కాదు. నా జీవితంలో ఇంతలా అనారోగ్యానికి ఎప్పుడూ గురికాలేదు. ఎంత బలంగా ఉన్నా, నేను ఒక మనిషినే కదా! మీరు చేసిన డ్యామేజ్‌ను తిరిగి పూడ్చలేరు.



# అందాల అగ్గిపుల్ల చామంతి!

**చలికాలం వచ్చిందంటే చాలు... ఎక్కడ చూసినా చామంతి పూలే కనిపిస్తాయి. వాటిల్లో ఎన్నెన్ని రకాలు! అవన్నీ మనసుకి ఎంత ఆహ్లాదాన్నిస్తాయో కదా! అయితే, వీటిల్లో కాస్త ప్రత్యేకంగా ఉండేది మ్యాచ్‌స్టిక్ క్రిసాన్తిమమే. చూడగానే ఆకట్టుకునే దీన్ని ఎలా పెంచుకోవాలో తెలుసా?**

అగ్గిపుల్ల చామంతి... పేరుకు తగ్గట్లే ఈ పువ్వు రేకలు మ్యాచ్ స్టిక్‌ని తలపిస్తాయి. ఇది హైబ్రిడ్ రకం. పూల రేకలు సన్నని గొట్టాల్లా మెలి తిరిగి బంగారు పసుపు రంగు చివర ఎర్రటి వర్ణంతో కనువిందు చేస్తాయి. చలి పెరిగే కొద్దీ ఎరుపు వర్ణం ఎక్కువవుతుంది. ఈ రకం మొక్కల్ని విత్తనాల ద్వారా కాకుండా కొమ్మ కత్తిరింపులతో పెంచుతారు. దాదాపు రెండు అంగుళాల పొడవు వరకే కాదు... గుబురుగా, దృఢంగా పెరుగుతుంది. ఆకులు ఆకుపచ్చ రంగులో సువాసనతో ఉంటాయి. దీన్ని నేలలోనే కాదు కుండీల్లోనూ సులువుగా పెంచుకోవచ్చు.


**ఎలా పెంచాలంటే...**

అగ్గిపుల్ల చామంతిని పెంచడానికి కనీసం 68 గంటల ఎండ అవసరం. నీరు నిలవని సారవంతమైన నేలలో నాటుకోండి. మట్టి పైపొర ఎండిపోయినప్పుడు మాత్రం లోతుగా నీళ్లు పోయండి. ఆకులపై నీళ్లు చల్లొద్దు. ఫాస్ఫరస్ ఎక్కువగా ఉన్న ఎరువుని అందిస్తే బాగా ఎదుగుతుంది. దీనికి గాలి ధారాళంగా ప్రసరిస్తే ఆరోగ్యంగా ఉంటుంది. చీడపీడల్ని తగ్గించుకోవాలంటే సర్ఫ్‌నీళ్లను స్ప్రే చేయండి చాలు. ఇలా సరైన సంరక్షణ చేపడితే ప్రతి సంవత్సరం తిరిగి పూస్తుంది.











# 'ఓట్స్'తో మెరిసే చర్మం!

**ఓట్స్.. పోషకాహారంగా దీనికి పేరుంది. అయితే దీన్ని సౌందర్య పోషణలోనూ భాగం చేసుకోవడం వల్ల అందం ఇనుమడిస్తుందంటున్నారు నిపుణులు. అదెలాగో తెలుసుకుందాం రండి..**



**ముఖ కాంతికి..**

ఓట్‌మీల్ మంచి ఫేస్‌వాష్‌గానూ పనిచేస్తుంది. గోరువెచ్చటి నీటిలో కొన్ని ఓట్స్ వేసి పేస్ట్‌లా చేసుకోవాలి. దీనికి టీస్పూన్ తేనె కలిపి.. ఈ మిశ్రమంతో ముఖంపై మునివేళ్లతో గుండ్రంగా రుద్దాలి. తద్వారా చర్మ రంధ్రాల్లో పేరుకున్న దుమ్ము, ధూళి తొలగిపోయి ముఖం శుభ్రపడుతుంది. అలాగే తేనెలోని యాంటీ బ్యాక్టీరియల్ గుణాల వల్ల చర్మం కాంతివంతమవుతుంది అంటున్నారు నిపుణులు.


**తేమ నిలిచి ఉండేలా..**

మనం రోజూ ఎన్నో పనులతో అలసిపోతుంటాం.. ఇలాంటి సమయంలో గోరువెచ్చటి నీళ్లతో స్నానం చేస్తే ఎంతో హాయిగా ఉంటుంది. అయితే ఇందులో ఒక కప్పు ఓట్స్, కొన్ని చుక్కల లావెండర్ నూనె వేయాలి. ఈ మిశ్రమంతో స్నానం చేస్తే మరింత మంచి ఫలితం ఉంటుంది. ఇందులో ఉపయోగించిన ఓట్స్ చర్మాన్ని శుభ్రం చేయడంతో పాటు తేమ నిలిచి ఉండేలా చేస్తుంది. అలాగే లావెండర్ చర్మాన్ని సువాసనభరితం చేస్తుందని చెబుతున్నారు నిపుణులు. దురద, అలర్జీ.. వంటివి క్రమంగా తగ్గుముఖం పడతాయని కూడా సూచిస్తున్నారు.



# గులాబీ మొక్క ఏపుగా పెరగాలంటే..!

**పెరట్లో మనకు ఇష్టమైన మొక్క ఏదంటే గులాబీ అనే చెప్తాం. అందుకే రంగురంగుల గులాబీ పూల మొక్కల్ని పెంచుకుంటుంటారు చాలామంది. అయితే ఈ మొక్క ఏపుగా పెరగాలని, నిండుగా విరబూయాలని బయటి నుంచి తెచ్చిన ఎరువులు వేస్తుంటారు కొందరు. కానీ ఇంట్లో మనం వృథాగా పడేసే కొన్ని పదార్థాల్లో గులాబీ మొక్క ఎదుగుదలకు కావాల్సిన సకల పోషకాలు లభిస్తాయంటున్నారు నిపుణులు. మరి, అవేంటో తెలుసుకుందాం రండి..**





* అరటి పండ్లను తిని తొక్కల్ని పడేస్తుంటాం. కానీ ఈ తొక్కల్లో పొటాషియం సమృద్ధిగా లభిస్తుంది. ఇది గులాబీ మొక్క ఎదుగుదలకు కావాల్సిన పోషణను అందించి పూల ఉత్పత్తిని పెంచుతుంది. కాబట్టి అరటి తొక్కల్ని చిన్న చిన్న ముక్కలుగా కట్ చేసి గులాబీ మొక్క మొదట్లో వేయండి. అవి భూమిలో కలిసిపోయి మొక్కకు కావాల్సిన పోషణను అందిస్తాయి.
* ఆవు పేడలో నైట్రోజన్, ఫాస్ఫరస్, పొటాషియం.. వంటి అత్యవసర పోషకాలుంటాయి. ఇవి మట్టి నాణ్యతను పెంచడంలో దోహదం చేస్తాయి. అలాగే మొక్కకు పోసిన నీటిని పీల్చుకొని ఎక్కువ సమయం తేమగా ఉండేలా చేస్తాయి. కాబట్టి గులాబీ మొక్క నాటేటప్పుడు ఉపయోగించే మట్టిలో కాస్త పేడ కలుపుకోవడం లేదంటే మొక్క మొదట్లో కొద్దిగా ఆవు పేడను చల్లడం.. వంటివి చేస్తే ఫలితం ఉంటుంది. ప్రస్తుతం ఈ పేడ పొడి రూపంలో కూడా దొరుకుతోంది.
* మార్కెట్లో లభించే బోన్ మీల్ పౌడర్‌ని గులాబీ మొక్కకు ఎరువుగా వేయచ్చంటున్నారు నిపుణులు. ఇందులో అధిక మొత్తంలో ఉండే ఫాస్ఫరస్ మొక్క ఆరోగ్యంగా ఎదగడానికి, పూల ఉత్పత్తిని పెంచడానికి ఉపయోగపడుతుంది.
* కాఫీ, టీ పొడి పిప్పిని పడేస్తుంటారు చాలామంది. కానీ వాటిని మొక్క మొదట్లో వేస్తే దానికి ఎరువుగా పనికొస్తుందంటున్నారు నిపుణులు. ఇందులో ఉండే నైట్రోజన్, ట్యానిన్లు గులాబీ పువ్వులు విరగబూసేలా చేస్తాయని చెబుతున్నారు.
* వృథా అంటూ గుడ్డు పెంకుల్ని పడేస్తుంటాం.. కానీ వీటితో బహుళ ప్రయోజనాలున్నాయి. క్యాల్షియం అధికంగా ఉండే ఈ పెంకులు మొక్క చీడపీడల బారిన పడకుండా కాపాడి ఆరోగ్యంగా ఎదిగేలా చేస్తుంది. కాబట్టి గుడ్డు పెంకుల్ని క్రష్ చేసి ఈ పొడిని మొక్క మొదట్లో వేస్తే.. అది ఆ మట్టిలో కలిసిపోయి మొక్కకు పోషణను అందిస్తుంది.
* వీటితో పాటు కాయగూరల వ్యర్థాలతో ఇంట్లో తయారుచేసే కంపోస్ట్ ఎరువును కూడా గులాబీ మొక్కలకు వాడచ్చు.

# చేపల పెంపకంతో గ్రామీణ ఆర్థిక బలోపేతం: మంత్రి పొన్నం ప్రభాకర్



కోహెడ, జనవరి 14 (భారత శక్తి): మత్స్య సంపద ప్రకృతిలో సహజంగా పెరిగే వనరని, శరీర ఆరోగ్యానికి చేపలు ఎంతో మేలు చేస్తాయని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బుధవారం కోహెడ మండలంలోని శనిగరం గ్రామంలో ఉన్న శనిగరం ప్రాజెక్టులో రొయ్య, చేప పిల్లలను మంత్రి విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మత్స్య అభివృద్ధి, స్టేట్ సెక్టార్ పథకం ద్వారా 100 శాతం రాయితీపై శనిగరం చెరువులో రొయ్య పిల్లలను విడుదల చేస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలో మొత్తం 47 మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలు ఉండగా, వాటిలో 4,144 మంది సభ్యులు ఉన్నారని చెప్పారు. నియోజకవర్గంలోని 166 చెరువులకు గాను 38 లక్షల 92 వేల చేప పిల్లలు విడుదల చేయాలని ప్రణాళికలు రూపొందించామని, ఇప్పటివరకు 26 చెరువుల్లో 26 లక్షల 69 వేల 860 చేప పిల్లలను విడుదల చేశామని తెలిపారు. ఇందుకు రూ.46.08 లక్షల వ్యయం అయ్యిందన్నారు. అలాగే రెండు చెరువుల్లో 5 లక్షల రొయ్య పిల్లలను విడుదల చేయడానికి ప్రణాళిక సిద్ధం చేయగా, ఇందుకు రూ.13.58 లక్షలు ఖర్చు చేసినట్లు వివరించారు.

*** మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు**

శనిగరం రిజర్వాయర్‌లో మొత్తం 9.87 లక్షల చేప పిల్లల విడుదలకు ప్రభుత్వం రూ.17.04 లక్షలు ఖర్చు చేసిందని తెలిపారు. ఈ ఏడాదికి గాను శనిగరం రిజర్వాయర్‌లో 4 లక్షల రొయ్య పిల్లలను విడుదల చేయడానికి ప్రణాళికలు రూపొందించి, ఇందుకోసం ప్రభుత్వం రూ.84 లక్షలు వెచ్చించిందన్నారు. చెరువుల్లో చేప పిల్లలు, రొయ్యలను ప్రభుత్వమే విడుదల చేస్తుందని స్పష్టం చేశారు. కరీంనగర్, హుస్నాబాద్ చెరువుల్లో మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి చేప పిల్లలను విడుదల చేశారని తెలిపారు. మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. రాజీవ్ రహదారి ప్రధాన రహదారి వద్ద ఫిష్ మార్కెట్ ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిపారు. కరీంనగర్, గోదావరిఖని తదితర జిల్లాల ప్రజలు హైదరాబాద్ వెళ్లి వస్తూ ఇక్కడ కొనుగోళ్లు చేసేలా ఫిష్ మార్కెట్‌ను అభివృద్ధి చేస్తామని, స్థల సేకరణ పూర్తయ్యాక త్వరలోనే మార్కెట్ ఏర్పాటు చేస్తామని అన్నారు.

*** ఉపాధి కల్పనకు ప్రభుత్వం కృషి**


శనిగరం చెరువు చేపల పెంపకానికి అనువైనదని, మత్స్య సంపద ద్వారా ఉపాధి కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. ఉత్తర తెలంగాణలోని కరీంనగర్ జిల్లాలో ప్రతి చెరువులో చేప పిల్లలు వేయాలన్న లక్ష్యంతో పని చేస్తున్నామని తెలిపారు. వరదలకు ముందు చేప పిల్లలు వేయడం వల్ల అవి కొట్టుకుపోతున్నాయని, ఇకపై ప్రతి సంవత్సరం వరదలు తగ్గిన తరువాతే చెరువుల్లో చేప పిల్లలు విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాజకీయాలకు అతీతంగా మరింత శ్రమించి ప్రాంత అభివృద్ధికి కలిసి పనిచేద్దామని పిలుపునిచ్చారు. గ్రామాల్లో శానిటేషన్, గ్రీనరీ, ప్లాంటేషన్ పనులు స్థానికంగా చేపట్టాలని కోరారు. బద్దిపడగ మీదుగా గుండారెడ్డి పల్లెకు వెళ్లే రహదారిపై బ్రిడ్జి నిర్మాణం కూడా అతి త్వరలో చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిద్ధిపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, కోహెడ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ నిర్మలా జయరాజ్, శనిగరం సర్పంచ్ లింగంపల్లి లక్ష్మయ్య, మండల అధ్యక్షులు మంద ధర్మయ్య, సర్పంచ్ పిల్లి బాబు, తిప్పారపు సంపత్, రవీందర్ రెడ్డి, కర్ర రవీందర్, కర్ర బిక్షపతి, మాజీ సర్పంచ్ సుతారి కనకయ్య, మత్స్య సొసైటీ నాయకులు, అధికారులు, ముదిరాజ్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పై కేసు నమోదు



హైదరాబాద్, జనవరి 14 (భారత శక్తి): మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పై కేసు నమోదైంది. సీఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశాడనే కారణంతో కాంగ్రెస్ నేత రవి కిరణ్ ఎస్ఆర్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో తలసానిపై కేసు నమోదవ్వగా ఇప్పటికే బేగంపేట మహంకాళి పోలీస్ స్టేషన్ లోనూ కేసు నమోదు చేశారు. కాంగ్రెస్ పార్టీ సనత్ నగర్ ఇంచార్జ్ డాక్టర్ కోట నీలిమ ఆదేశాల మేరకు ఆ పార్టీ నాయకులు మహంకాళి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదైంది. ఇదిలా ఉంటే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఇటీవల రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. జీహెచ్ఎంసీ డీలిమిటేషన్ తప్పుల తడకగా మారిందన్నారు. డీలిమిటేషన్ పేరుతో సికింద్రాబాద్ ను ముక్కలు చేస్తే రేవంత్ రెడ్డిని ముక్కలు చేస్తామంటూ మండిపడ్డారు. సికింద్రాబాద్ ను డీలిమిటేషన్ చేస్తే రైల్ రోకో, నిరసనలు చేస్తామని ప్రజారవాణాను అడ్డుకుంటామని హెచ్చరించారు. తలసాని వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతలు తీవ్రస్థాయిలో మండిపడగా తరవాత తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నాని చెప్పారు. ఆవేశంలో ఉన్నప్పుడు కొన్ని మాటలు దొర్లుతాయని అన్నారు. సికింద్రాబాద్ ప్రాంతం తమ ఎమోషన్ అని ఇక్కడి ప్రాంతాలన్నీ మల్కాజ్ గిరిలో కలుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## ప్రముఖ రచయిత్రి ఇందిరాదేవి కన్నుమూత



హైదరాబాద్, జనవరి 14 (భారత శక్తి): దివంగత మహాకవి గుంటూరు శేషేంద్ర శర్మ భార్య, ప్రముఖ కవయిత్రి, చిత్రకారిణి, రచయిత్రి. రాజకుమారి ఇందిరాదేవి ధన్ రాజ్ గిర్ (96) హైదరాబాద్ లోని గోషామహల్ ప్రాంతంలో ఉన్న జ్ఞాన్ బాగ్ ప్యాలెస్ లో తుదిశ్వాస విడిచారు. బహుముఖ ప్రజ్ఞతో సాహిత్య, కళా రంగాల్లో ఆమె తనదైన ముద్ర వేశారు. అల్లా ఇక్బాల్, గాలిబ్, అరబిందో రచనల నుంచి ఇన్స్పైర్ అయిన ఇందిరా దేవి చిన్నప్పటి నుంచే రచనలపై ప్రేరణ పొందారు. 1964లో తొలి కవితా సంపుటి "ది అపోసల్" అనే పుస్తకాన్ని విడుదల చేశారు. 1965, 1966 సంవత్సరాల్లో వరుసగా మరిన్ని పుస్తకాలను రచించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో హిందీ అకాడమీకి తొలి అధ్యక్షురాలిగా, ఉర్దూ అకాడమీ చైర్ పర్సన్ గా బాధ్యతలు నిర్వర్తించారు. సాహిత్యంలో నోబెల్ బహుమతికి నామినేట్ అయిన తొలి భారతీయ మహిళగా రాజకుమారి చరిత్రలో నిలిచారు. 1973లో ప్రపంచ పోయెట్రీ సొసైటీ ఇంటర్ కాంటినెంటల్ అధ్యక్షుడు కృష్ణ శ్రీనివాస్ ఆమె పేరును నామినేట్ చేశారు.

## జర్నలిస్టుల అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం: కేంద్ర మంత్రి



హైదరాబాద్, జనవరి 14 (భారత శక్తి): మహిళా ఐఏఎస్, మంత్రిపై అసత్యాలను ప్రచారం చేశారని, ఎలాంటి ఆధారాలు లేకుండా కథనాలు ప్రసారం చేసిన కేసులో ఎన్ టీవీ రిపోర్టర్లను ఈ రోజు సిట్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఈ వ్యవహారం రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. దీంతో ప్రతిపక్షాలు, జర్నలిస్టు సంఘాలు పోలీసుల, తెలంగాణ ప్రభుత్వ తీరుపై తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. ఈ క్రమంలోనే కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందిస్తూ.. తెలంగాణలో జర్నలిస్టుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు అత్యంత అనైతికం, అప్రజాస్వామికమని తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో జర్నలిజం నాలుగో స్తంభం వంటిదని, అలాంటి వ్యవస్థ పై దాడులు చేయడం సరికాదని ఆయన పేర్కొన్నారు. సిట్ (SIT) విచారణ కొనసాగుతున్న తరుణంలో, కనీసం నోటీసులు కూడా ఇవ్వకుండా జర్నలిస్టుల ఇళ్లపై దాడులు చేయడం, తలుపులు పగలగొట్టి మరీ అరెస్టులు చేయడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. విచారణ పూర్తయిన తర్వాత అన్ని అంశాలను పరిశీలించి చర్యలు తీసుకోవాలి తప్ప, ఇలా ముందస్తు అరెస్టులు చేసి భయభ్రాంతులకు గురిచేయడం తగదని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అసలు తాము ఏర్పాటు చేసిన సిట్ విచారణపై నమ్మకం లేదా అని ఈ సందర్భంగా కిషన్ రెడ్డి ప్రశ్నించారు. చట్టం తన పని తాను చేసుకుపోవాలి కానీ, రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం సరికాదని హితవు పలికారు. జర్నలిస్టులను ఉగ్రవాదుల మాదిరిగా అర్ధరాత్రి పూట అరెస్టు చేయడం ద్వారా ప్రభుత్వం ఏం సంకేతాలు ఇవ్వాలనుకుంటోందని ఆయన నిలదీశారు. తక్షణమే అక్రమ అరెస్టులను నిలిపివేసి, మీడియా స్వేచ్ఛను గౌరవించాలని ఈ సందర్భంగా కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన డిప్యూటీ సీఎం



హైదరాబాద్, జనవరి 14 (భారత శక్తి): మధిర పట్టణం మున్సిపాలిటీ సమగ్ర అభివృద్దే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుంది. 15 కోట్ల రూపాయల వ్యయంతో మధిర పట్టణంలో అభివృద్ధి పనులకు ప్రజా ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. డిప్యూటీ సి.ఎం.బుధవారం మధిర మున్సిపాలిటీ పరిధిలోని ఎనిమిదోవ వార్డ్ సాయి నగర్‌లో 15 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టిన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి, భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. భోగి పండుగ నాడు మధిర పట్టణ అభివృద్ధి కోసం 15 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలు శంకుస్థాపన చేసుకోవడం సంతోషంగా ఉందని, వీటిని నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మధిర పట్టణ ప్రజలకు మౌలిక వసతుల కల్పన లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సీపీఓ ఏ. శ్రీనివాస్, పీఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, పబ్లిక్ హెల్త్ ఎస్ఇ రంజిత్, ఖమ్మం ఆర్డీఓ జి నరసింహా రావు, మధిర మునిసిపల్ కమీషనర్ ఆరిగేలా సంపత్ కుమార్, పంచాయతీ రాజ్ ఇఇ మహేష్ బాబు, మధిర మండల తహసీల్దార్ రాళ్లబండి రాంబాబు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, టీడీపీ నాయకులు వాసిరెడ్డి రామనాదం, సీపీఐ నాయకులు బెజవాడ రవిబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మిరియాల వెంకటరమణ గుప్తా సూరంశెట్టి కిషోర్ యన్నం కోటేశ్వరావు, యన్నం రజని మల్లాది, వాసు పాటిబండ్ల సత్యంబాబు తలుపుల వెంకటేశ్వర్లు, దేవి శెట్టి రంగా మైలవరపు చక్రి, మునుగోటి వెంకటేశ్వర్లు, దోర్నాల వెంకట రవి తదితరులు పాల్గొన్నారు.



## సుక్మా జిల్లాలో 29 మంది మావోయిస్టులు లొంగుబాటు


చర్ల:, హైదరాబాద్, జనవరి 14 (భారత శక్తి): ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో ఎస్పీ కిరణ్ చవాన్ ఎదుట బుధవారం 29 మంది కీలక మావోయిస్టులు లొంగిపోయారు. గోగుండాలో ఎఫ్ఓబీ (ఫార్వర్డ్ ఆపరేటింగ్ బేస్) ఏర్పాటు తర్వాత మావోయిస్టు కార్యకలాపాలు చాలా వరకు అదుపులోకి వచ్చాయని ఎస్పీ తెలిపారు. లొంగిపోయిన వారంతా దర్భ, కేరళ పాల్ ఏరియా కమిటీలో చురుగ్గా వ్యవహరించిన వారేనన్నారు. తాజా పరిస్థితులు గమనించి మావోయిస్టులు హింసా మార్గాన్ని వీడి లొంగిపోతే మంచిదన్నారు.

## ప్రతి ఇల్లూ సౌభాగ్యంతో విలసిల్లాలి: పవన్ కల్యాణ్



హైదరాబాద్, జనవరి 14 (భారత శక్తి): : తెలుగు రాష్ట్రాల్లోని పల్లెలు సంక్రాంతి శోభతో కళకళలాడుతున్నాయని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఈ పండుగ అనగానే మన మదిలో మెదిలేది భోగిమంటలు, గంగిరెద్దులు, రంగవల్లులు, హరిదాసు కీర్తనలు, సంప్రదాయ పందేలు, కొత్తదుస్తులు, పిండి వంటలేనని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం రాకతో ఏపీ అంతటా ప్రశాంతత వెల్లివిరుస్తోందన్న సంగతిని వేరే ప్రస్తావించవలసిన అవసరం లేనేలేదన్నారు. ''శాంతి, సామరస్యం ఉన్నచోట రోజూ పండుగే. ఇలాంటి తరుణంలో జరుగుతున్న ఈ సంక్రాంతితో ప్రతి ఇల్లూ సౌభాగ్యంతో విలసిల్లాలని కోరుకుంటున్నాను. సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశించి ఉత్తరాయణ పుణ్యాన్ని ప్రసాదించే ఈ పండుగ తెలుగువారందరికీ సర్వైశ్వర్యం ప్రసాదించాలని దేవుడిని కోరుకుంటున్నాను'' అని పవన్ పేర్కొన్నారు.

## చిట్టిమల్లు vs సివంగి డేగ.. ఎవరు గెలిచారు?



, జనవరి 14 (భారత శక్తి): సంక్రాంతి వచ్చిందంటే కోళ్ల పందేలు ఎక్కువగా జరుగుతుంటాయి. అయితే పలు యుద్ధాలకు ఈ కోళ్ల పందేలు కారణమన్న సంగతి అనేకమందికి తెలియదు. ప్రత్యేకించి తెలుగునాట చరిత్రగతిని మార్చిన పల్నాటియుద్ధానికి కోడిపందెం ఒక కారణం.

**అప్పుడేం జరిగింది?**

మాచర్లకు బ్రహ్మానాయుడు, గురజాలకు నాగమ్మల మార్గదర్శకత్వంలో ఈ పందేలను నిర్వహించారు. ఓడిన వారు కొన్ని సంవత్సరాలు వనవాసం చేయాలని నిర్ణయించారు. అయితే బ్రహ్మానాయుడు, నాయకురాలు నాగమ్మలు ఆయా రాజ్యాలకు మంత్రులే అయినా రాజ్యవ్యవహారాల్లో వారిదే ప్రధానపాత్ర కావడం గమనార్హం.

**కోడిపందెం**

గురజాల, మాచర్ల మధ్య ప్రాంతంలో కోడిపందేలను నిర్వహించినట్టు తెలుస్తోంది. అప్పట్లో పందెపు కోళ్లకు పేర్లు కూడా ఉన్నాయని చారిత్రక గ్రంథాలు తెలుపుతున్నాయి. బ్రహ్మానాయుడి కోడి పుంజు 'చిట్టిమల్లుడు' నాగమ్మ తరపున బరిలో దిగిన కోడి పేరు 'సివంగిడేగ'. ఈ పోరులో సివంగి గెలుస్తుంది. దీంతో బ్రహ్మానాయుడి వర్గం వనవాసానికి వెళుతుంది. వనవాసం అనంతరం తమ రాజ్యాన్ని తిరిగి ఇవ్వమని అడగడంతో గురజాల నిరాకరించడంతో యుద్ధం జరిగింది.

# కూకట్‌పల్లి నల్లచెరువులో గాలిపటం ఎగరేసిన హైడ్రా కమిషనర్ రంగనాథ్

హైదరాబాద్, జనవరి 14 (భారత శక్తి): కూకట్‌పల్లిలోని నల్లచెరువు వద్ద బుధవారం పండుగ వాతావరణం నెలకొంది. ఒకప్పుడు మురికి, దుర్గంధంతో నిండిన ఈ ప్రాంతం ఇప్పుడు పతంగుల పండుగతో సందడిగా మారింది. స్థానికుల ఆహ్వానం మేరకు ఈ కైట్ ఫెస్టివల్‌కు ముఖ్య అతిథిగా హాజరైన హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్, స్వయంగా పతంగి ఎగురవేసి వేడుకలను ప్రారంభించారు. పిల్లలు, యువకులతో కలిసిపోయి ఉత్సాహంగా పతంగిని గాలిలోకి వదిలిన ఆయన, తన బాల్య, యవ్వన స్మృతులను గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా ఏవీ రంగనాథ్ మాట్లాడుతూ, "2024 సెప్టెంబరులో చెరువు విస్తరణ పనులు ప్రారంభించినప్పుడు ఇక్కడ తీవ్ర నిరసనలు ఎదుర్కొన్నాం. కానీ ఈ రోజు ఇక్కడి ప్రజల ముఖాల్లో ఆనందం, పండుగ వాతావరణం చూడటం ఎంతో సంతోషంగా ఉంది" అని అన్నారు. కబ్జాల కారణంగా 16 ఎకరాలకు కుంచించుకుపోయిన నల్లచెరువును, పూడికతీత పనులు చేపట్టి ఏకంగా 30 ఎకరాలకు విస్తరించామని తెలిపారు. దాదాపు 10 అడుగుల లోతు పేరుకుపోయిన పూడికను తొలగించి, చెరువు లోతు పెంచడం ద్వారా చుట్టుపక్కల ప్రాంతాల్లో వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతున్నామని వివరించారు. "కేవలం పైపై మెరుగులు దిద్దడం కాదు, చెరువుల అభివృద్ధి అంటే ఎలా ఉండాలో చేసి చూపించాం. ఇప్పుడు ఈ చెరువును చూస్తుంటే ఎంతో ఆహ్లాదంగా ఉంది. 5 కిలోమీటర్ల దూరం నుంచి కూడా ప్రజలు ఇక్కడికి వాకింగ్ కోసం వస్తున్నారని తెలిసి చాలా ఆనందించాను" అని అన్నారు. త్వరలోనే ఈ చెరువు వద్ద షటిల్ కోర్టు, కమ్యూనిటీ హాల్, యోగా కేంద్రం, సైకిల్ ట్రాక్, పికిల్ బాల్ వంటి క్రీడా సౌకర్యాలను అందుబాటులోకి తీసుకువస్తామని, వీటన్నింటినీ ప్రజలు ఉచితంగా వినియోగించుకోవచ్చని రంగనాథ్ హామీ ఇచ్చారు. హైడ్రా ఆధ్వర్యంలో మొదటి విడతలో 6 చెరువుల అభివృద్ధి చేపట్టగా, ఇప్పటికే బతుకమ్మకుంటను ప్రారంభించామని, మరో 3 చెరువులను ఫిబ్రవరిలోగా ప్రారంభిస్తామని చెప్పారు. వీటికి అదనంగా మరో 14 చెరువులను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం ఆదేశించిందని, త్వరలోనే ఆ పనులు కూడా మొదలుపెడతామని ప్రకటించారు. నగరంలో వంద చెరువులను అభివృద్ధి చేస్తే వరదలను నియంత్రించవచ్చని, భూగర్భ జలాలు పెరిగి మంచి నీరు అందుబాటులోకి వస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. చెరువు అభివృద్ధి పట్ల స్థానిక నివాసితులు హర్షం వ్యక్తం చేశారు. "చెరువును ఈ స్థాయిలో అభివృద్ధి చేస్తారని మేము కలలో కూడా ఊహించలేదు. దుర్గంధభరిత వాతావరణాన్ని తొలగించి ఆహ్లాదాన్ని నింపిన ప్రభుత్వానికి, హైడ్రాకు మా కృతజ్ఞతలు" అని వారు తెలిపారు. చిన్నారులందరూ కమిషనర్‌కు ప్రత్యేకంగా ధన్యవాదాలు చెప్పగా, ఆయన వారికి స్వీట్స్ పంచిపెట్టి ఆనందాన్ని పంచుకున్నారు.

## డెన్మార్క్‌లోనే ఉంటామన్న గ్రీన్‌లాండ్ ప్రధాని..

డెన్మార్క్, జనవరి 14: తాము డెన్మార్క్‌లోనే ఉంటామని గ్రీన్‌లాండ్ ప్రధాని జెన్స్ ఫ్రెడరిక్ నీల్సన్ చేసిన ప్రకటనపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా స్పందించారు. అమెరికాలో తాము చేరబోమని జెన్స్ ఫ్రెడరిక్ తేల్చి చెప్పిన నేపథ్యంలో ట్రంప్ గ్రీన్‌లాండ్‌కు మరోమారు హెచ్చరికలు జారీ చేశారు. డెన్మార్క్‌లో కొనసాగడం గ్రీన్‌లాండ్‌కు పెను సమస్యగా పరిణమిస్తుందని ట్రంప్ హెచ్చరించారు. డెన్మార్క్‌లో కొనసాగాలనేది జెన్స్ ఫ్రెడరిక్ వ్యక్తిగత సమస్య అని అభివర్ణించిన ట్రంప్, ఆయన అభిప్రాయంతో తాను ఏకీభవించబోనని అన్నారు. ఆయన గురించి తనకు పెద్దగా తెలియదని, డెన్మార్క్‌లో కొనసాగితే గ్రీన్‌లాండ్‌కే నష్టమని స్పష్టం చేశారు. గ్రీన్‌లాండ్ తప్పనిసరిగా అమెరికా భూభాగంలో చేరాలని ట్రంప్ అల్టిమేటం విధించారు. లేని పక్షంలో ఆ ప్రాంతాన్ని రష్యా, చైనా వంటి దేశాలు ఆక్రమిస్తాయని హెచ్చరించారు. ఆ దేశాలకు చెందిన రక్షణ బలగాలు ఇప్పటికే అక్కడ పాగా వేశాయని వ్యాఖ్యానించారు. తాను తలుచుకుంటే వారి కంటే అధిక సంఖ్యలో సైన్యాన్ని మోహరించగలనని పేర్కొన్నారు. గ్రీన్‌లాండ్‌లో అమెరికా జెండా ఎగరాలని ట్రంప్ ఆకాంక్షించారు. ఇటీవల గ్రీన్‌లాండ్ ప్రజలకు ట్రంప్ నగదు ఆఫర్ చేసినట్లు వార్తలు రావడం తెలిసిందే. దీనిపై ఆయనను మీడియా ప్రశ్నించగా, అలాంటిదేమీ లేదని బదులిచ్చారు.

## శబరిమలలో కనులపండువగా మకరజ్యోతి దర్శనం...

శబరి, జనవరి 14 (భారత శక్తి): కేరళలోని ప్రఖ్యాత పుణ్యక్షేత్రం శబరిమలలో మకరజ్యోతి దర్శనం అశేష భక్తజన సందోహం మధ్య కనులపండువగా జరిగింది. మకర సంక్రాంతి పుణ్యదినమైన బుధవారం సాయంత్రం 6:30 గంటల తర్వాత పొన్నాంబలమేడు కొండపై మకరజ్యోతి మూడుసార్లు భక్తులకు దర్శనమిచ్చింది. ఈ అపురూప దృశ్యాన్ని తిలకించిన లక్షలాది మంది భక్తులు "స్వామియే శరణం అయ్యప్ప" అంటూ చేసిన శరణుఘోషతో శబరిగిరులు మార్మోగిపోయాయి. అంతకుముందు, పందళం రాజప్రాసాదం నుంచి తీసుకొచ్చిన పవిత్రమైన తిరువాభరణాలను అయ్యప్ప స్వామికి అలంకరించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక దీపారాధన నిర్వహించారు. ఆ వెంటనే పొన్నాంబలమేడు కొండపై దివ్యజ్యోతి కనిపించడంతో భక్తులు భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. మకరజ్యోతిని సాక్షాత్తు అయ్యప్ప స్వామి జ్యోతిర్మయ రూపంగా భక్తులు విశ్వసిస్తారు. ఈ జ్యోతిని దర్శించుకుంటే సకల పాపాలు తొలగిపోయి, కోరిన కోరికలు నెరవేరతాయని ప్రగాఢంగా నమ్ముతారు. మకరజ్యోతి దర్శనం సందర్భంగా భక్తులు భారీ సంఖ్యలో తరలిరావడంతో ట్రావెన్‌కోర్ దేవస్వం బోర్డు అధికారులు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేశారు. రద్దీని నియంత్రించేందుకు కొండపైకి పరిమిత సంఖ్యలోనే భక్తులను అనుమతించారు. క్షేత్రానికి రాలేని భక్తుల కోసం పలు టీవీ ఛానెళ్లు, యూట్యూబ్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం అందించాయి. ఏటా మకర సంక్రాంతి నాడు జరిగే ఈ వేడుక కోసం దేశ నలుమూలల నుంచి భక్తులు 41 రోజుల కఠిన దీక్షతో శబరిమలకు చేరుకుంటారు.

## మహిళా ఐఏఎస్‌పై మీడియాలో కథనం.. తీవ్రంగా స్పందించిన సజ్జనార్

హైదరాబాద్, జనవరి 14 (భారత శక్తి): మహిళల, రాజకీయ నాయకుల ప్రతిష్ఠను దెబ్బతీసేలా వ్యవహరించడం సరికాదని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ అన్నారు. ఇటీవల ఓ మహిళా ఐఏఎస్ అధికారి, ఒక మంత్రిపై మీడియాలో వచ్చిన కథనాలు వివాదాస్పదమైన విషయం తెలిసిందే. ఈ అంశంపై ఆయన స్పందిస్తూ, మీడియా ద్వారా మహిళల ప్రతిష్ఠను దిగజార్చే ప్రయత్నాలను ఖండించాలని కోరారు. మహిళా అధికారులపై ఉద్దేశపూర్వకంగా దాడులు చేయడం ఆందోళన కలిగిస్తోందని ఆయన అన్నారు. ప్రజా జీవితంలో మహిళలను అవమానించడం క్రూరత్వమని, మహిళా ఉద్యోగులపై వ్యక్తిగత దూషణలు ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదని స్పష్టం చేశారు. ఒక వ్యక్తి వ్యక్తిత్వంపై దాడి చేయడం అంటే వారి పురోగతిని అడ్డుకోవడమేనని పేర్కొన్నారు. మహిళలను గౌరవించని సమాజం భవిష్యత్తు ప్రశ్నార్థకమవుతుందని హెచ్చరించారు. భవిష్యత్తు అంతా మహిళలదేనని గుర్తెరగాలని ఆయన సూచించారు.

## ములుగు జిల్లాను తొలగిస్తున్నారని ప్రచారం... స్పందించిన మంత్రి సీతక్క

ములుగు, జనవరి 14 (భారత శక్తి): ములుగు జిల్లాను తొలగిస్తున్నారంటూ జరుగుతోన్న ప్రచారంపై మంత్రి సీతక్క స్పందించారు. తెలంగాణలో ఇటీవల జిల్లాల పునర్వ్యవస్థీకరణ అంశం చర్చకు దారి తీసింది. వివిధ జిల్లాలు రద్దవుతున్నాయంటూ ఆయా జిల్లాల పేర్లు ప్రచారంలోకి వచ్చాయి. అయితే, ఈ ప్రచారాన్ని ఆయా జిల్లాలకు సంబంధించిన అధికార పార్టీ నాయకులు ఎప్పటికప్పుడు ఖండిస్తున్నారు. జనగామ జిల్లా రద్దవుతోందంటూ రెండు రోజుల క్రితం ప్రచారం జరగగా, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఖండించారు. తాజాగా ములుగు జిల్లాపై అలాంటి ప్రచారం సాగుతోంది. ములుగు జిల్లాను తొలగిస్తున్నారని జరుగుతోన్న ప్రచారాన్ని విశ్వసించవద్దని మంత్రి సీతక్క అన్నారు. పలు యూట్యూబ్ ఛానళ్ల ద్వారా జిల్లాపై తప్పుడు ప్రచారాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వంపై, కాంగ్రెస్ పార్టీపై బురద జల్లేందుకే ఈ విధంగా ప్రచారాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో జిల్లాల పునర్విభజన శాస్త్రీయంగా జరగలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారని గుర్తు చేశారు. అందుకే మరోసారి జిల్లాల పునర్విభజన గురించి ముఖ్యమంత్రి మాట్లాడారని తెలిపారు. ములుగు జిల్లా అభివృద్ధిపై ఎలాంటి అనుమానాలు అవసరం లేదని ఆమె తెలిపారు. ఎందరో పోరాటాలు, త్యాగాల వల్ల ములుగు జిల్లా ఏర్పడిందని అన్నారు.

## హైదరాబాద్‌లోని కార్ల షోరూంలో భారీ అగ్నిప్రమాదం


హైదరాబాద్, జనవరి 14 (భారత శక్తి): సికింద్రాబాద్‌లో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. అల్వాల్‌లోని ట్రూ వ్యాల్యూ కార్ల షోరూంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో వెంటనే స్పందించిన కార్ల షోరూం సిబ్బంది, స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. తక్షణమే అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. రెండు ఫైరింజన్ల సహాయంతో అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. అగ్ని ప్రమాదం కారణంగా ఆ ప్రాంతమంతా నల్లటి పొగతో కమ్ముకుపోయింది. ఈ దుర్ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగనప్పటికీ, ఆస్తి నష్టం వివరాలు తెలియాల్సి ఉంది.

## భోగి వేళ... నారావారిపల్లెలో మంత్రి లోకేశ్ 81వ రోజు ప్రజాదర్బార్

అమరావతి, జనవరి 14 (భారత శక్తి): రాష్ట్ర ఐటీ, విద్య, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కార్యక్రమం 81వ రోజుకు చేరుకుంది. తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం నారావారిపల్లెలోని తన నివాసంలో భోగి పండుగ రోజున (బుధవారం) ఆయన ప్రజాదర్బార్ నిర్వహించారు. పండుగ పూట ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్‌ను కలిసేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించిన లోకేశ్, వారికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రజల నుంచి వినతులు స్వీకరించి వారి సమస్యలను సావధానంగా విన్నారు. ప్రజాదర్బార్‌లో ప్రధానంగా భూ వివాదాలు, ఉద్యోగ సమస్యలు, స్థానిక అవసరాలపై వినతులు వెల్లువెత్తాయి. అన్నమయ్య జిల్లా మదనపల్లి మండలం బసినికొండ గ్రామానికి చెందిన పత్తి శివకుమార్, తమకు వారసత్వంగా సంక్రమించిన 1.83 ఎకరాల భూమిని కొందరు అక్రమంగా కబ్జా చేశారని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై విచారణ జరిపి న్యాయం చేయాలని కోరారు. అలాగే, రామసముద్రం మండలం బలిజపల్లికి చెందిన కె. పార్వతి, తమ రెండెకరాల భూమిని ఆన్‌లైన్‌లో నమోదు చేసి హక్కులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. మరోవైపు, తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)కు సంబంధించిన పలు అంశాలపై కూడా మంత్రికి విజ్ఞప్తులు అందాయి. తిరుమలలో అంగప్రదక్షిణ కోసం ప్రస్తుతం ఉన్న ఆన్‌లైన్ విధానాన్ని రద్దు చేసి, భక్తుల సౌలభ్యం కోసం గతంలో మాదిరిగా ఆఫ్‌లైన్ టోకెన్లు జారీ చేయాలని 'తిరుమలలో అంగప్రదక్షిణ భక్తబృందం' ప్రతినిధులు కోరారు. అదేవిధంగా, టీటీడీలో సొసైటీ విధానంలో పనిచేస్తున్న డేటా ఎంట్రీ ఆపరేటర్లకు ఇతర ఉద్యోగులతో సమానంగా వైద్య సదుపాయం, శ్రీవారి దర్శనం కల్పించాలని సిబ్బంది విన్నవించుకున్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఉద్యోగాలు కోల్పోయిన వారు సైతం తమ గోడును మంత్రి లోకేశ్ ముందు వెళ్లబోసుకున్నారు. డైరెక్టరేట్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ విభాగంలో తొలగించిన 160 మంది కాంట్రాక్ట్, పార్ట్‌టైమ్ సూపర్‌వైజర్లకు తిరిగి ఉద్యోగావకాశం కల్పించాలని ఏపీ ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ కాంట్రాక్ట్ సూపర్‌వైజర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. తిరుపతి పరిసర ప్రాంతాల్లో చిరు వ్యాపారాలు చేసుకుంటున్న 150 ఎస్టీ ఎరుకల కుటుంబాలకు ఒకేచోట ఇళ్ల స్థలాలు కేటాయించాలని శ్రీ వేంకటేశ్వర ఎస్టీ ఎరుకల సంఘం విజ్ఞప్తి చేసింది. చిత్తూరు జిల్లా నింద్ర మండలం కచ్చరావేడు గ్రామంలో దళితులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయడంతో పాటు, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని స్థానికులు కోరారు. అందిన ప్రతి వినతిని ఓపికగా పరిశీలించిన మంత్రి లోకేశ్, సంబంధిత అధికారులతో మాట్లాడి ఆయా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని వారికి భరోసా ఇచ్చారు. అనంతరం ప్రజలు, కార్యకర్తలతో కలిసి ఫోటోలు దిగారు.

## కేంద్రమంత్రి నివాసంలో అగ్నిప్రమాదం

ఢిల్లీ, జనవరి 14 (భారత శక్తి): కేంద్ర మంత్రి రవిశంకర్ ప్రసాద్ అధికారిక నివాసంలో అగ్నిప్రమాదం జరిగింది. ఢిల్లీలోని మదర్ థెరిస్సా క్రీసెంట్ రోడ్డులోని ఆయన నివాసంలో ఈ రోజు ఉదయం 8 గంటలకు మంటలు ఎగిసిపడ్డాయి. దీంతో సెక్యూరిటీ సిబ్బంది అగ్నిమాపక శాఖకు సమచారం అందించారు. వెంటనే అక్కడికి చేరుకున్న సిబ్బంది.. ఫైరింజన్ల సాయంతో మంటలు ఆర్పివేశారు. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి హాని జరగలేదని సమచారం. అగ్నిప్రమాదం జరిగిన సమయంలో మంత్రి రవిశంకర్ ప్రసాద్ ఇంట్లోనే ఉన్నారా లేదా అనేది తెలియరాలేదు. మంత్రి నివాసంలోని ఒక గదిలో మంటలు ఎగిసిపడ్డాయని ఫోన్ రావడంతో మూడు ఫైరింజన్లతో వెళ్లి మంటలు ఆర్పామని అగ్నిమాపక శాఖ సిబ్బంది తెలిపారు. ఈ అగ్ని ప్రమాదానికి కారణాలు ఇంకా తెలియాల్సి ఉందని వారు పేర్కొన్నారు.



## మస్కట్ చేరిన 'INSV కౌండిన్య'.. నౌకాయానంలో భారత్ ఘనత

హైదరాబాద్, జనవరి 14 (భారత శక్తి): నౌకాయాన రంగంలో భారత్ అరుదైన ఘనత సాధించింది. ఇటీవల గుజరాత్‌లోని పోరుబందర్ నుంచి బయల్దేరిన 'ఐఎన్ఎస్‌వీ కౌండిన్య' బుధవారం ఒమన్‌లోని మస్కట్‌కు విజయవంతంగా చేరుకుంది. ఎటువంటి ఇంజిన్ లేకుండా పూర్తిగా తెరచాపల సాయంతో పయనించి తన గమ్యాన్ని చేరుకుంది. దాదాపు 1400 కిలోమీటర్ల ప్రయాణాన్ని.. 17 రోజుల్లో పూర్తి చేసింది. మస్కట్‌కు చేరుకున్న అనంతరం ఓడలోని సిబ్బంది సంబరాలు చేసుకున్నారు. అజంతా గుహల్లోని 5వ శతాబ్దం నాటి పెయింటింగ్‌లోని ఒక నౌక నుంచి ప్రేరణ పొందిన ఆధునిక భారత నిపుణులు.. 'ఐఎన్ఎస్‌వీ కౌండిన్య' రూపంలో దాన్ని పునఃసృష్టించారు. దీని తయారీలో పురాతన విధానాలనే అవలంబించారు. లోహాలు, మేకులను ఉపయోగించలేదు. చెక్కలను వాడారు. వీటిని కొబ్బరి పీచుతో తయారుచేసిన తాళ్లతో గుదిగుచ్చారు. అందువల్ల ఈ నౌకను 'స్టిచ్డ్ షిప్'గా పిలుస్తున్నారు. సముద్ర ఉప్పునీటి నుంచి రక్షణ కోసం దీనికి సహజసిద్ధ జిగురుపూతను వేశారు.

## సైబర్ అభద్రత.. ఆదాయ అసమానతలు.. భారత్‌కు ముప్పులివే..!



హైదరాబాద్, జనవరి 14 (భారత శక్తి): ఒకవైపు వివిధ దేశాలపై అమెరికా ఎడాపెడా సుంకాలు విధిస్తోంది. మరోవైపు సైబర్ నేరాలు, తప్పుడు సమాచార వ్యాప్తి ప్రజలకు సవాల్‌గా మారాయి. ఈ పరిణామాల నడుమ.. 2026కు సంబంధించి 'భౌగోళిక ఆర్థిక ఘర్షణల'ను ప్రపంచానికి అతిపెద్ద ముప్పుగా ప్రపంచ ఆర్థిక వేదిక పేర్కొంది. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో డబ్ల్యూఈఎఫ్ సమావేశాల సందర్భంగా తన వార్షిక 'అంతర్జాతీయ నష్ట ప్రమాద నివేదిక'ను విడుదల చేసింది. 1,300 మంది ప్రముఖులు, ఆయా రంగాల నిపుణులను సర్వే చేసి దీన్ని రూపొందించింది. భారత్ విషయంలో వచ్చే రెండేళ్లలో 'సైబర్ అభద్రత'ను అతిపెద్ద ముప్పుగా తెలిపింది. 2026కు సంబంధించి అంతర్జాతీయంగా భౌగోళిక ఆర్థిక ఘర్షణలు, సాయుధ ఘర్షణలు, విపత్కర వాతావరణ పరిస్థితులు, సామాజిక విభజన, తప్పుడు సమాచార వ్యాప్తిలను మొదటి ఐదు తీవ్ర ముప్పులుగా పేర్కొంది. వచ్చే రెండేళ్లలో భౌగోళిక ఆర్థిక ఘర్షణలను అతిపెద్ద ముప్పుగా తేల్చింది. దీంతోపాటు తప్పుడు సమాచార వ్యాప్తి, సామాజిక విభజన, విపత్కర వాతావరణ పరిస్థితులు, సాయుధ ఘర్షణలను స్వల్పకాలిక ముప్పులుగా వర్గీకరించింది. వచ్చే పదేళ్లలో వాతావరణ వైపరీత్యాలను తీవ్ర ముప్పుగా పరిగణించింది. జీవవైవిధ్య నష్టంపర్యావరణ వ్యవస్థ పతనం, భూమి ఆవరణ వ్యవస్థల్లో మార్పులు, తప్పుడు సమాచార వ్యాప్తి, ఏఐ సాంకేతికతల ప్రతికూల ఫలితాలను దీర్ఘకాలిక ముప్పులుగా పేర్కొంది. భారత్ విషయానికొస్తే.. సైబర్ అభద్రత, ఆదాయ అసమానతలు, సామాజిక భద్రత ప్రజాసేవలు సరిపడా అందుబాటులో లేకపోవడం, ఆర్థిక క్షీణత వంటివి తీవ్ర ముప్పులుగా వెల్లడించింది. ప్రపంచవ్యాప్తంగా బ్యాంకింగ్ రంగాన్ని మరింత ఆకర్షణీయంగా మార్చేందుకు ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని సూచిస్తూ.. భారత్‌కు చెందిన 'యూపీఐ'ను మంచి ఉదాహరణగా పేర్కొంది.

# జిల్లెల్లగూడ చందన చెరువు కట్ట వద్ద అగ్ని ప్రమాదం



* **ట్రాఫిక్ సిబ్బంది అప్రమత్తతతో తప్పిన పెను ప్రమాదం**

ఎల్బీనగర్, జనవరి 14 (భారత శక్తి): మల్కాజ్ గిరి కమిషనరేట్, మీర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చందన చెరువు కట్ట ప్రధాన రహదారి మీద శంషాబాద్ జోన్ బడంగ్పేట్ సర్కిల్ జిల్లెల్లగూడలో మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రమాదకర పరిస్థితి ఏర్పడింది. చెరువు కట్ట చుట్టూ భారీగా పేరుకుపోయిన ప్లాస్టిక్ వస్తువులు,చెత్తాచెదారం, కొట్టేసిన చెట్లు, వాడి పారేసిన వాహనాల టైర్లు, అలాగే కట్టకు ఇరువైపులా ఏర్పాటు చేసిన వ్యాపారులు చెత్తను నిర్లక్ష్యంగా పారవేయడంతో ఒక్కసారిగా చెత్తలో భారీగా మంటలు చెలరేగాయి. మంటల సమీపంలోనే ఒక మెకానిక్ షెడ్తో పాటు పెద్ద మొత్తంలో పాత టైర్ల గోదాం ఉండటంతో,కొద్దిసేపు ఆలస్యం జరిగి ఉంటే భారీ అగ్ని ప్రమాదం సంభవించే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సంఘటనను గమనించిన అక్కడ విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ సిబ్బంది నర్సింగ్ రావు, కృష్ణ, గణేష్, అశ్వక్ వెంటనే స్పందించి మంటలను ఆర్పే ప్రయత్నం చేయడంతో పాటు ఫైర్ స్టేషన్కు సమాచారం అందించారు. ట్రాఫిక్ సిబ్బంది సకాలంలో స్పందించడంతో పెను ప్రమాదం తప్పింది. ఇకనైనా మున్సిపల్ అధికారులు స్పందించి చెరువు కట్ట పరిసరాల్లో చెత్త వేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, శాశ్వత పరిష్కారాలు అమలు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



## భోగి పండుగ సంబరాల్లో
# ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

ఎల్బీనగర్, జనవరి 14 (భారత శక్తి): సంక్రాంతి పండుగలో భాగంగా భోగి పండుగ సందర్భంగా బుధవారం గడ్డిఅన్నారం డివిజన్ మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో వివేకానంద బస్ స్టాప్ వద్ద నిర్వహించిన భోగి మంటల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, భోగి మంటలు మీ జీవితంలోని అశాంతిని దగ్ధం చేసి, భోగభాగ్యాలతో నింపాలని, సంక్రాంతి సరికొత్త వెలుగులను ఇవ్వాలని,కనుమ కమనీయమైన ఆనందాలను కలుగ చేయాలని, చిన్నారులకు భోగి పండ్లు పోసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రమేష్ముదిరాజ్, శ్రీశైలం యాదవ్,రవి చారి,గజం గోవర్ధన్, యదాశంకర్,ప్రదీప్,నర్సింహారావువిజయలక్ష్మి,వీక్కీ,సుధీర్, నాగిరెడ్డి చుట్టుపక్కల పలు కాలనీ అసోసియేషన్ అధ్యక్ష,కార్యవర్గ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# చైనా మాంజా ప్రమాదాలపై బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి హెచ్చరిక



ఎల్బీనగర్, జనవరి 14 (భారత శక్తి): సంక్రాంతి పండుగను పురస్కరించుకుని పతంగులకు చైనా మాంజా ఉపయోగించడం వల్ల వాహనదారులు, ప్రజల ప్రాణాలకు తీవ్ర ప్రమాదం ఏర్పడుతున్న నేపథ్యంలో, బుధవారం ఉదయం గడ్డిఅన్నారం డివిజన్ కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని వివిధ చౌరస్తాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా వాహనదారులకు, స్థానిక ప్రజలకు ఫేస్ మాస్క్లు పంపిణీ చేయడం జరిగింది. అలాగే చైనా మాంజా విక్రయించే దుకాణదారులకు కఠిన హెచ్చరికలు జారీ చేస్తూ, చైనా మాంజా అమ్మకాలు జరిపితే చట్టపరమైన చర్యలు తీసుకుని జరిమానా విధించడం జరుగుతుందని స్పష్టం చేశారు. చైనా మాంజా కారణంగా ఇప్పటికే అనేక మంది ప్రాణాలు కోల్పోయిన ఘటనలను దృష్టిలో ఉంచుకుని, గడ్డిఅన్నారం డివిజన్ ప్రజలు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ఉండాలనే ఉద్దేశంతో కార్పొరేటర్ తన సొంత నిధులతో ఫేస్ మాస్క్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. గడ్డిఅన్నారం డివిజన్ ప్రజలు రహదారులపై ప్రయాణించే సమయంలో తప్పనిసరిగా ఫేస్ మాస్క్, హెల్మెట్ ధరించాలని, అలాగే చైనా మాంజా వాడకాన్ని పూర్తిగా నివారించి భద్రతా నియమాలు పాటించాలని కోరారు. ప్రజల సహకారంతోనే ప్రమాదరహిత సంక్రాంతి పండుగను జరుపుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ డివిజన్ అధ్యక్షులు దాసరి జయప్రకాష్, చిలుకూరి మధుసూదన్, రత్నం, సతీష్, ధనరాజ్, దినేష్, సిద్ధు, రఘునందన్ జోషి, టింకు, గిరీష్ మరియు వివిధ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



భోగి, మకర, కనుమ సంక్రాంతి పండుగల సందర్భంగా సరూర్ నగర్ లో ఎక్కడ చూసినా, పిల్లలు, యువతీయువకుల హంగామా కనిపించింది.పెద్ద భవనాలపై పతంగులను ఎగురవేస్తూ, పాటలకు డాన్సులు వేస్తూ పండుగకు శోభ తెచ్చారు.
ఎల్బీనగర్, జనవరి 14 (భారత శక్తి):

# అక్రమ గోవుల రవాణా, వధ, మాంస విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలి



* **బాలాపూర్ పోలీస్ స్టేషన్లో బీజేపీ నాయకులు ఫిర్యాదు**

బడంగ్ పేట్, జనవరి 14 (భారత శక్తి): హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని బాలాపూర్ పోలీస్ స్టేషన్, జిహెచ్ఎంసీ బడంగ్పేట్ సర్కిల్ మల్లాపూర్ గ్రామ పరిధిలో కొనసాగుతున్న అక్రమ గోవుల రవాణా, వధ, మాంస విక్రయాలపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బీజేపీ నాయకుడు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి బాలాపూర్ పోలీస్ స్టేషన్లో అధికారికంగా ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొందరు వ్యక్తులు రాత్రి వేళల్లో ట్రక్కుల ద్వారా గోవులను అక్రమంగా తరలించి, బాలాపూర్ స్లాటర్ హౌస్లో రాత్రి సమయాల్లోనే వధ ప్రక్రియను నిర్వహిస్తూ, భారీ స్థాయిలో మాంసాన్ని నగర ప్రాంతాలకు తరలించి బహిరంగంగా విక్రయిస్తున్నారని ఆరోపించారు. వధ ప్రక్రియ సమయంలో వెలువడుతున్న తీవ్రమైన దుర్వాసన వల్ల సుల్తాన్పూర్ పరిసర ప్రాంతాలకు చెందిన స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ అక్రమ, అమానుష కార్యకలాపాలను ప్రశ్నించిన స్థానికులను చంపేస్తారనే, ప్రాణహానీ బెదిరింపులతో భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ పరిస్థితుల్లో వ్యక్తిగతంగా ఫిర్యాదు చేయడానికి ప్రజలు భయపడుతున్న కారణంగా, సమిష్టిగా ఫిర్యాదు చేయాల్సి వచ్చిందని తెలిపారు.బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో కొనసాగుతున్న అక్రమ గోవుల రవాణా, వధ, మాంస విక్రయాలపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, సంబంధిత అధికారులు తక్షణమే స్పందించకపోతే భారీ ఎత్తున ధర్నా నిర్వహిస్తామని ఈ సందర్భంగా బీజేపీ నాయకుడు రామకృష్ణారెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కొంతం ప్రకాష్ రెడ్డి, రామ చారి, మంగపతి నాయక్, ఏ యాదిరెడ్డి, క్యారాగారి అరవింద్, కిరణ్, రాజ్ కుమార్, సుధాకర్, వినోద్, చైతన్య తదితరులు పాల్గొన్నారు

# సోషల్ మీడియా పేరుతో వ్యక్తిత్వ హననం చేస్తే చర్యలు తప్పవు: డీజీపీ



హైదరాబాద్, జనవరి 14 (భారత శక్తి): హైదరాబాద్: చట్టానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని తెలంగాణ డీజీపీ శివధర్రెడ్డి హెచ్చరించారు. మహిళా ఐఏఎస్ అధికారి గౌరవానికి భంగం కలిగించేలా ఓ టీవీ ఛానల్, యూట్యూబ్ ఛానళ్లలో కథనాలు ప్రసారమైన నేపథ్యంలో డీజీపీ స్పందించారు. ‘‘సోషల్ మీడియా అత్యుత్సాహంపై గతంలోనే హెచ్చరించాం. సోషల్ మీడియా పేరుతో వ్యక్తిత్వ హననం చేస్తే చర్యలు తప్పవు. వ్యక్తులు, కుటుంబాల గురించి తప్పుడు వార్తలు వేయవద్దు. వ్యక్తిగత అంశాలపై ఫేక్ న్యూస్ ప్రచారం చేయకూడదు’’ అని పేర్కొన్నారు.

# మీడియాపై దాడులు రేవంత్ పాలనకు నిదర్శనం



* **జర్నలిస్టుల అరెస్టుపై కేటీఆర్ ఫైర్**

హైదరాబాద్, జనవరి 14 (భారత శక్తి): రాష్ట్రంలో జర్నలిస్టుల అరెస్టుల్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రి కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో ఎమర్జెన్సీ పాలన నడుస్తోందని విమర్శించారు. నోటీసులు ఇవ్వకుండా జర్నలిస్టులను ఎలా అరెస్ట్ చేస్తారని ప్రశ్నించారు. అర్ధరాత్రివేళ అరెస్టులు చేయడం సరికాదని,సీఎం రేవంత్ రెడ్డి పాలనలో మీడియాపై దమనకాండ కొనసాగుతోందని ధ్వజమెత్తారు. ఈ క్రమంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని సైతం ఉద్దేశించి ఘాటు వ్యాఖ్యలు చేశారు.రాహుల్ గాంధీ గారు.. మీరు నడుపుతోన్న మొహబ్బత్ కీ దుకాన్ తెలంగాణశాఖ పౌరుల రాజ్యాంగ హక్కుల్ని ఎలా కాలరాస్తుందో చూస్తున్నారని ఆశిస్తున్నాని ఎక్స్ వేదికగా విమర్శలు చేశారు.

* **అర్ధరాత్రి అరెస్టులు చేయాల్సిన అవసరమేంటి?**

“పండుగ సమయంలో ముగ్గురు జర్నలిస్టులను అరెస్ట్ చేయడాన్ని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. తెలంగాణలో కాంగ్రెస్ పాలన ప్రతిసారి ఎమర్జెన్సీ రోజులను గుర్తు చేస్తోంది. జర్నలిస్టులను నేరస్తుల్లా వ్యవహరించేందుకు తెలంగాణ డీజీపీ ఎంతగా పట్టుబడుతున్నారో చూడటం దురదృష్టకరం. వారికి నోటీసులు ఇచ్చి, విచారణకు పిలవవచ్చు కదా. అలా చేయకుండా, అర్ధరాత్రి జర్నలిస్టుల ఇళ్లలోకి వెళ్లి అరెస్టులు చేయడం అత్యుత్సాహం, హద్దులు దాటిన చర్య. అరెస్టు చేసిన జర్నలిస్టులను తక్షణమే విడుదల చేయాలని నేను డిమాండ్ చేస్తున్నాను. ఈ కేసుల్లో నమోదు చేసిన సెక్షన్లలో ఏదీ నాన్‌బెయిలబుల్ కాదు. అలాంటప్పుడు తెలంగాణ పోలీసులు ఎందుకు అర్ధరాత్రి అరెస్టులు చేసి జర్నలిస్టులను, వారి కుటుంబాలను భయభ్రాంతులకు గురిచేశారు? బీఎన్ఎస్ సెక్షన్ 35 ప్రకారం నోటీసులు ఇస్తే సరిపోయేదానికి ఇంత దౌర్జన్యం ఎందుకు? ఈ ఘటన ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనం. తెలంగాణ డీజీపీ చట్టబద్ధమైన విధానాన్ని పాటించాలని, కాంగ్రెస్ పార్టీ,దాని అప్రామాణిక నాయకత్వం చేస్తున్న చెడు రాజకీయాలకు పాల్పడకుండా ఉండాలని నేను కోరుతున్నాను.” అని కేటీఆర్ ఎక్స్ వేదికగా చేసిన పోస్టులో పేర్కొన్నారు. ఈ మొత్తం ఘటనలో అసలు లీక్ చేసిన వ్యక్తి ఎవరు? అని ప్రశ్నించారు. ఇటీవల తెలంగాణ రాజకీయాల్లో మహిళా ఐఏఎస్ ఆఫీసర్ , మంత్రి పై వచ్చిన కథనాలు తీవ్ర దుమారం రేపాయి. ఐఏఎస్ అధికారిణి ప్రతిష్టకు భంగం కలిగించేలా ఈ కథనాలు రావడంపై కొన్ని న్యూస్ ఛానళ్లు, సోషల్ మీడియా హ్యాండిల్స్ పై కేసులు నమోదయ్యాయి. దీంతో ఎన్టీవీ యాజమాన్యం బహిరంగంగా క్షమాపణలు తెలిపింది. ఆ తర్వాత ఇన్ పుట్ ఎడిటర్ దొంతు రమేష్, రిపోర్టర్లు పరిపూర్ణాచారి, సుధీర్ లను పోలీసులు శంషాబాద్ ఎయిర్ పోర్టులో అరెస్ట్ చేశారు. ఈ నేపథ్యంలో జర్నలిస్టుల అరెస్టులను బీఆర్ఎస్ నేతలు, జర్నలిస్టుల సంఘాలు ఖండించాయి.

Printed, Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed and Published from Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana. Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy.